జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 25 నవంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 260 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:21 AM , సూర్యాస్తమయం : 05:51 PM. దిన ఆనందాది యోగము : మానస యోగము, ఫలితము: కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## కోకాపేటలో తిరగరాసిన రికార్డులు

### ఎకరం ధర రూ.137.25 కోట్లు

**హైదరాబాద్,నవంబరు 24(ప్రజాజ్యోతి):** హైదరాబాద్ కోకాపేటలో ప్లాట్లు రికార్డు ధర పలికాయి. నియోపోలిస్ దగ్గర రికార్డు స్థాయిలో ప్లాట్లు అమ్ముడుపోయినట్లు తెలుస్తోంది.

మిగతా1 2లో..

## నేడు అయోధ్యలో ప్రధాని మోడీ పర్యటన

### రామాలయంపై పతాకాన్ని ఆవిష్కరించనున్న మోడీ

**అయోధ్య,నవంబరు 24(ప్రజాజ్యోతి):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంగళవారం అయోధ్యలో పర్యటించనున్నారు. ఇక్కడి రామ జన్మభూమి మందిర్‌ను దర్శించనున్నారు. రామాలయ నిర్మాణం పూర్తయినందుకు

మిగతా 2లో..

### ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్

# ప్రమాణం



ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

హాజరైన పలుదేశాల న్యాయమూర్తులు

**న్యూఢిల్లీ,నవంబరు 24(ప్రజాజ్యోతి):** భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో సోమవారంనాడు జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఆదివారంనాడు పదవీ విరమణ చేసిన సీజేఐ బిఆర్ గవాయ్ స్థానంలో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు స్వీకరించారు. 2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. సీజేఐగా బాధ్యతలు చేపట్టిన తొలి హరియాణా వాసిగా జస్టిస్

మిగతా 12లో..

### అన్ని రంగాల్లో పిల్లలు

# రాణించాలి

- చదువుతోనే ఉజ్వల భవిష్యత్
- కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్
- తెలంగాణ నోయిడాగా కొడంగల్ అభివృద్ధి
- అభివృద్ధికి ప్రజలంతా అండగా నిలవాలి
- గతంలో ఎవరు సీఎం ఉన్నా కొడంగల్‌ను పట్టించుకోలేదు
- అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌కు శ్రీకారం
- సొంత నియోజకవర్గం పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి



**కొడంగల్, నవంబరు 24(ప్రజాజ్యోతి):** మన పిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, అత్యున్నత స్థానంలో ఉండాలన్నదే తన ఆకాంక్ష అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ నోయిడాగా కొడంగల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతాం అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఉన్నా ఇటువైపు చూడలేదని, అందుకే మీరిచ్చిన ఈ అవకాశంతో కొడంగల్‌ను తీర్చిదిద్దబోతున్నానని అన్నారు. అభివృద్ధితో వెళతున్న తనకు మీ ఆశర్వాదంతో మద్దతు పలకాలన్నారు. రాబోయే కొన్ని నెలల్లో కొడంగల్ రైల్వే పనులు ప్రారంభమవుతాయి. నియోజకవర్గంలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయబోతున్నాం అని అన్నారు. కొడంగల్‌లో ఏ విద్యార్థీ ఆకలితో ఉండకూడదన్న లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 28 వేల మందికి ఉదయం అల్పాహారం అందిస్తున్నామన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో 5 వేల మంది విద్యార్థులు పెరిగారని చెప్పారు. సొంత నియోజకవర్గం కొడంగల్ పర్యటనకు వెళ్లిన రేవంత్ రెడ్డి.. అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌ను పరిశీలించారు. మిడ్‌డే మీల్స్ కిచెన్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. జీవితాల్లో మార్పు రావాలంటే పిల్లల్ని చదివించాలన్నారు. కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో తొలి సైనిక్ స్కూల్‌ను ఇక్కడే ఏర్పాటు చేయబోతున్నాం. 16 నెలల్లోగా కొడంగల్‌ను అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా తయారు చేస్తాం అని ప్రకటించారు. మహిళలు ఆత్మగౌరవంతో బతికేందుకు కృషి చేస్తున్నాం. రాష్ట్రంలోని

మిగతా 2లో..

## త్వరలోనే పంచాయితీ ఎన్నికలు

### రెండుమూడు రోజుల్లో నోటిఫికేషన్

### కొడంగల్ పర్యటనలో సీఎం రేవంత్ వెల్లడి

**కొడంగల్,నవంబర్24(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో త్వరలోనే సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రెండు మూడు రోజుల్లో నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అభివృద్ధిని అడ్డుకునేవాళ్లను ఈ ఎన్నికల్లో ఎన్నుకోవద్దని సూచించారు. అభివృద్ధి చేసే వారికే అండగా నిలవండి అని కోరారు. సర్పంచ్ ఎన్నికలు అత్యంత కీలకమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ రాజ్యాన్ని మహిళలు ఆశీర్వదించాలని కోరారు. సర్పంచ్ ఎన్నికల కోసం రాజకీయాలను పక్కనబెట్టాలని సూచించారు. అభివృద్ధి విషయంలో అంతా ఒక్కటే అని సంకేతమివ్వాలని సూచించారు. కొడంగల్‌లో పర్యటన సందర్భంగా అక్షయ పాత్ర కిచెన్‌కు సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ చేశారు. అలాగే రూ.103కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ప్లలె వెలుగు బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా

మిగతా 2లో..

## బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర మృతి

- కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స
- ధర్మేంద్ర మృతికి పలువురు సంతాపం
- సంతాపం తెలిపిన రాష్ట్రపతి, ప్రధానమంత్రి
- స్మశానవాటికలో నివాళి అర్పించిన సినీ దిగ్గజాలు



**ముంబై,నవంబర్24(ప్రజాజ్యోతి):** భారత సినిమా రంగానికి అపారమైన సేవలందించిన బాలీవుడ్ లెజెండరీ నటుడు ధర్మేంద్ర కన్నుమూశారు. సోమవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పలువురు సినీ ప్రముఖులు ధర్మేంద్ర నివాసానికి చేరుకుని నివాళి అర్పించారు. 89 ఏండ్ల ధర్మేంద్ర

మిగతా 12లో..

## కేంద్రం దెబ్బతో దిగివచ్చిన మావోలు

- ఆయుధాలు వీడుతామని ప్రకటన
- కూంబింగ్ చర్యలు ఆపాలని షరతులు
- మరో 15మంది మావోల లొంగుబాటు



**విజయవాడ,నవంబర్24(ప్రజాజ్యోతి):** వరుస ఎనకౌంటర్లు, లొంగుబాట్లు, ఆపరేషన్ కగార్‌ల నేపథ్యంలో మావోయిస్టులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నిజానికి 90శాతం దెబ్బతినట్లుగానే భావించాలి. ఈ క్రమంలోఆయుధాలను వీడటంపై మావోయిస్టులు కీలక ప్రకటన చేశారు. ఛత్తీసగఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే ఆయుధాలను వదిలే తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ఈ మేరకు ఆ మూడు రాష్ట్రాల సీఎంలకు విజ్ఞప్తి చేశారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ ఎంఎంసీ స్పెషల్ జోనల్ కమిటీ అధికార ప్రతినిధి అనంత్ పేరిట బహిరంగ లేఖ విడుదలైంది. దేశం, ప్రపంచంలో మారుతున్న పరిస్థితులను అంచనా వేస్తూ

మిగతా 12లో..

### నేడు రూ. 300.40కోట్ల వడ్డీలేని

# రుణాల పంపిణీ

3లక్షల 50 మహిళా స్వయం సహాయక సంఘాలకు లబ్ది

అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో నేరుగా పంపిణీ

ఇందిరమ్మ చీరల నాణ్యతపై సర్వత్రా హర్షం

జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో భట్టి



**హైదరాబాద్,నవంబర్24(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలోని 3 లక్షల 50 మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ. 300.40 కోట్ల వడ్డీలేని రుణాలను పంపిణీ చేయనున్నట్టు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలియచేసారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ చీరెల పంపిణీ పురోగతి, రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో వడ్డీలేని రుణాల పంపిణీ అంశంపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సి.ఎస్ రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ములుగు జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ,

మిగతా 12లో..

## సనత్‌నగర్ ఈఎస్ఐ ఆస్పత్రిలో ప్రమాదం

### సెంట్రింగ్ కూలి ముగ్గురు కార్మికుల దుర్మరణం

**హైదరాబాద్, నవంబరు 24(ప్రజాజ్యోతి):** సనత్‌నగర్ ఈఎస్ఐ ఆసుపత్రిలో సోమవారం ప్రమాదం జరిగింది. భవనం మరమ్మతులు చేస్తుండగా.. సెంట్రింగ్ కుప్పకూలింది. శ్లాబ్ పెచ్చులు మీద పడడంతో ముగ్గురు కార్మికులు

మిగతా 12లో..

## ముగిసిన ఐ బొమ్మ రవి కస్టడీ

### కీలక సమాచారం రాబట్టిన పోలీసులు

**హైదరాబాద్, నవంబరు 24(ప్రజాజ్యోతి):** ఐబొమ్మ రవి పోలీస్ కస్టడీ ముగిసింది. 5 రోజుల కస్టడీలో సైబర్ క్రైమ్ పోలీసులు కీలక సమాచారం రాబట్టారు. రవి వెబ్ సైట్, డొమైన్ నెట్ వర్క్, ఐపీ మాస్క్‌లతో పాటు అన్నింటిపై

మిగతా 12లో..

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ద్రోహం

- కాంగ్రెస్ పార్టీని ఎక్కడికక్కడ నిలదీస్తాం
- 42శాతం ఇవ్వకుండా దేశమంతా రాహుల్ ప్రచారం
- రాహుల్ బీసీ వ్యతిరేకతను ఢిల్లీలోనే ఎండగడతాం
- వచ్చే పార్లమెంటులో దీనిపై రాహుల్ చర్చించాలి
- బీఆర్ఎస్ నేతల సమావేశంలో కేటీఆర్ వెల్లడి
- జీహెచ్ఎంసీ ఎన్నికలకు సిద్దంగా ఉండాలి
- కౌన్సిల్ సమావేశంలో సమస్యలపై పోరాడాలి
- గ్రేటర్ కార్పోరేటర్లకు కేటీఆర్ దిశానిర్దేశం



**హైదరాబాద్,నవంబర్24(ప్రజాజ్యోతి):** బీసీ రిజర్వేషన్ల అంశంతో పాటు బీసీలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ద్రోహంపై ఆ పార్టీ తీరును ఎండగడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఎన్నికలకు ముందు బీసీ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీలన్నింటినీ తుంగలో తొక్కి, అడుగడుగునా బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఎక్కడికక్కడ నిలదీస్తామని అన్నారు. తెలంగాణ బీసీలకు కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ చేసిన అన్యాయాన్ని ఢిల్లీలో ఎండగడతామని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో బీసీ ప్రజా ప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నేతలతో జరిగిన సమావేశంలో కేటీఆర్‌తో కలిసి హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ..

మిగతా 12లో..

# సంపాదకీయం

## ఎస్సీల ఎదుగుదలకు అడ్డంకిగా క్రిమిలేయర్ !

ఎస్సీలలో క్రిమిలేయర్ విధానం అమలు చేయాలని ఇటీవల పదవీ విరమణ పొందేముందు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ చేసిన సూచన సమాజానికి ఓ హెచ్చరిక లాంటిది. రాజకీయ పార్టీలు దీనిపై చర్చించాలి. పార్లమెంట్ దీనిపై చర్చించాలి. ఎందుకంటే సామాజికంగా ఎస్సీలు అంతా అభ్యున్నతి చెందాలంటే ఇది అత్యావశ్యకం. అప్పుడే ఎస్సీలంతా ఉన్నతంగా ఎదుగుతారు. లేకుంటే రిజర్వేషన్లు ఎన్నేళ్లు పెట్టినా కొందరే తన్నుకుపోతారు. ఇది అమలు కాకపోవడం వల్ల కేవలం కొందరే రిజర్వేషన్ల లబ్దిని పొందుతున్నారు. దీంతో గత 75 ఏళ్లుగా కొందరే ఉద్యోగ, రాజకీయ లబ్ది పొందుతూ వస్తున్నారు. వారి కుటుంబాలే సమాజాంలో వెలుగొందుతున్నాయి. పదవీ విరమణ పొందిన జస్టిస్ గవాయ్ దీనిని గట్టిగా సూచించి ఉంటే బాగుండేది. కేంద్రం కూడా ఎందుకో ఈ విషయంలో పట్టించుకోవడం లేదు. నిజానికి రిజర్వేషన్లను కొంతకాలం వరకే అమలు చేయాలి. ఒక కుటుంబం రిజర్వేషన్ల పొందిన తరవాత వారు ఉన్నతస్థానం చేరుకున్నాక వారిని క్రిమిలేయర్‌గా గుర్తించి, వారిని దూరం పెట్టాలి. ఉద్యోగాల్లో అయినా రాజకీయాల్లో అయినా ఇది చేసితీరాలి. ఇది లేకపోవడం వల్ల ఒకే కుటుంబానికి చెందిన వారు వారసత్వం గా రిజర్వేషన్ ఫలాలు పొందుతున్నారు. వెనకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతులు, తెగల వారి మధ్యలో రాజ్యం ద్వారా ఈ రిజర్వేషన్ల విధానం సమానత్వం, ఏకరూప అభివృద్ధి సాధించ వలసి వుంది. ఇందుకు బదులుగా, రిజర్వేషన్లు పొందిన కొన్ని కులాలు, కుటుంబాలే మళ్లీ మళ్లీ పొందుతూ అసమానతలను, వెనకబడిన వారి మధ్య మరింత వెనకబడిన పరిస్థితులను సృష్టించాయి. రిజర్వేషన్ల అమలు విధానాల ప్రభావాలను సమీక్ష చెయ్యడంలో ఆయా ప్రభుత్వాలు అనుసరించిన అలక్ష్యం, అలసత్వాలు ఈ ఆంతరిక వ్యత్యాసాల పెరుగుదలకు ఉపకరించాయి. హోదాలు, జీతభత్యాలతో సహా, అన్ని రకాల సంపద అవకాశాలూ ప్రతి ఒక్కరికీ పంచాలని రాజ్యాంగం నిర్దేశిరచిన సంగతిని ఈ విద్యావంతులైన సంపన్నశ్రేణి మరువరాదు. సాంకేతిక అంశాలను, సమాజాన్ని గందరగోళంలోకి నెట్టే తప్పుడు వాదనలను, భయాలను, స్వార్థపూరిత దుష్ప్రచారాలను కొనసాగించవద్దు. ప్రతి కులానికీ, జాతికీ, తెగకూ రిజర్వేషన్లలో పంపిణీ న్యాయం జరగటానికి వీలుగా, ఉపవర్గీకరణ చేసి, హేతుబద్ధీకరించాలని నలభైఏళ్లపాటు దండోరా ఉద్యమం జరిగింది. వర్గీకరణ వ్యతిరేకవాదులు ఆటంకాలు కల్పించి, చివరకు ఓడిపోయారు. ఇలా జరక్కుండా, అత్యంత వెనకబడిన అణగారిన కుటుంబాలకు, సమూహాలకు ప్రాధాన్యతలతో కూడిన ప్రాతినిధ్య న్యాయం కల్పించడానికి ఇప్పుడు సంపన్న శ్రేణిలో చేరినవారు ప్రగతిశీల దృక్పథంతో క్రీమిలేయర్ అమలును స్వాగతించాలి. అగ్రకులాల వారిని విమర్శిస్తున్న వారు ఈ క్రిమిలేయర్ గురించి మాట్లాడడం లేదు. ముఖ్యంగా దళితుల్లో చైతన్యం రావాలి. వారే రిజర్వేషన్ని క్రమబద్ధీకరించే విషయంలో పోరాడాలి. అప్పుడే అస్సు రిజర్వేషన్లు పొందని వారికి న్యాయం జరగగలదు. ఉదాహరణకు ఓకుటుంబం తరాలుగా రిజర్వేషన్లను అనుభవిస్తోంది. వారు ఉన్నత స్థానానికి ఎదిగారు. పారిశ్రామిక వేత్తులుగా రాణిస్తున్నారు. ఇలా అనేకులు ముందు ఉన్నారు. కేవలం వీరిని ఉదాహరణగా చూపడం తప్ప వీరిగురించి వేరే ఉద్దేశ్యంతో కాదు. పన్న శ్రేణి అంటే క్రీమిలేయర్ విధానం ఎస్సీలలో ప్రవేశపెట్టడం అత్యంతావశ్యకం. జస్టిస్ గవాయ్ చేసిన సూచన ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ కావాలి. ఎస్సీల్లో ఉపకులాల రిజర్వేషన్ల కోసం ఉద్యమించినట్లుగానే క్రిమిలేయర్ కోసం కూడా దళితులే ఉద్యమించాలి. ఈ డిమాండ్ చాలాకాలంగా ఉంది. అయితే విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ల ద్వారా అత్యధికంగా లబ్దిపొందిన ఎస్సీలు దీనిని వ్యతిరేకిస్తున్నారు. ఇది సరికాదు. ఎస్సీ వర్గీకరణ అనుకూల ఎస్సీ మేధావులు దీనిపై చర్చించాలి. ఈ సంపన్నశ్రేణి విధానం దగ్గరికి వచ్చేసరికి, ప్రగతి నిరోధకంగా వ్యవహరిం చడం సరికాదు. ఆధిపత్య కులాల వారి సంపదలకు ఏ విధమైన పరిమితులూ విధించనప్పుడు, తమకు మాత్రం ఈ సంపన్న శ్రేణి విధానం వర్తింపజేయాలని కోర్టులు, ప్రభుత్వాలు ఆలోచించడం అన్యాయం అని కొందరు వాదిస్తున్నారు. అయితే ఇక్కడ ఎస్సీలది సమస్య ఆర్థిక సమస్య కాదు, సామాజిక సమస్య. రాజ్యాంగం ప్రసాదించిన రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందాల్సిన తరుణంలో కొందరే అనుభవించడం సరికాదు. ఎస్సీల్లో కొందరు మాత్రమే రిజర్వేషన్ల ఫలాలు పొంది ఆర్థికంగా బాగుపడినప్పటికీ, కులపరంగా మిగతా వారు వేదనకు గురవుతున్నారు. ఇదో రకంగా ఎస్సీల్లో దొరతనానికి పరాకష్టగా చూడాలి. ఎస్సీలో కొందరు పెద్ద దొరలు తయారవుతున్నారు. రిజర్వేషన్ల ఫలాలతో ఎదిగిన ఈ వర్గాల్లో చాలామంది అభివృద్ధి చెందిన ఇతర కులాలతో అంటకాగుతూ, తమ వర్గాలను విస్మరిస్తున్నారు. ఈ కారణంగా 90శాతం మిగతా ఎస్సీల్లో ఇప్పటికీ ఆధిపత్య కులాల సంపన్నులతో పోటీపడలేకపోతున్నారు. రిజర్వేషన్ల ద్వారా లబ్దిపొందిన వారే మళ్లీ మళ్లీ అవకాశాలు అందుకుంటూ తమ వారికి అడ్డుగా మారుతున్నారు. డబ్బు సంపాదనలో ముందున్న కొందరు తమ వర్గంలోని మిగతావారిని పైకి తీసుకుని రాలేకపోతున్నారు. సంపన్నశ్రేణిని గుర్తించి సరిచేయడం ద్వారానే ఈ సమస్యకు పరిష్కారం చూపగలం. అలాగే రిజర్వేషన్లు ఎల్లకాలం అనుభవించే హక్కునుంచి వీరిని దూరం చేయాల్సింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ ఓ కార్యక్రమంలో మాట్లాడుస్తూ రిజర్వేషన్ల దగ్గరికి వచ్చినపుడు ఒక ఐఏఎస్ అధికారి సంతతిని, ఒక పేద వ్యవసాయ కూలీ సంతతిని సమానంగా చూడరాదని అన్నారు. ఇది వాస్తవం. నిజానికి రిజర్వేషన్ల నిచ్చెనలు ఎక్కిన ఎందరో మిగతా ఎస్సీల అభ్యున్నతికి పాటుపడుతున్న దాఖలాలు లేవు. అందువల్ల క్రీమిలేయర్ విధానం అమలు జరగాలి. ఒక కుటుంబానికి ఒకటి రెండుసార్లే రిజర్వేషన్లు అమలు కావాలి. అప్పుడే ఎస్సీలు సామాజికంగా ఎదుగగలరు.



# అన్ని రంగాల్లో పిల్లలు రాణించాలి

మొదటిపేజీ తరువాయి..

ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. వెయ్యి ఆర్టీసీ బస్సులకు వారిని యజమానులుగా చేశాం. సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులకు కూడా యజమానులను చేశాం అని వెల్లడించారు. అదానీ, అంబానీలతో పోటీపడేలా వారిని ప్రోత్సహిస్తున్నాం. మహిళా సంఘాల ఉత్పత్తులు అమెజాన్‌లో అమ్ముకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం అని అన్నారు. మూడు నెలల్లో కొడంగల్‌లోని ప్రతి గ్రామానికి కృష్ణా నీళ్లు అందిస్తాం. లగచర్ల పారిశ్రామికవాడకు అంతర్జాతీయస్థాయి గుర్తింపు తీసుకొస్తాం. త్వరలో సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయి. 3, 4 రోజుల్లో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. అభివృద్ధికి మద్దతుగా ఉండేవారిని సర్పంచ్‌లుగా ఎన్నుకోవాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజలకు కోట్ల రూపాయలు ఇవ్వలేనని.. పిల్లలకు అంతకంటే విలువైన చదువు చెప్పించగలనని అన్నారు. చదువు జీవితాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని అన్నారు.

అందులో భాగంగా కొండంగల్ లో 5 వేల కోట్ల రూపాయలతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మించుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సిఎం పలు అభివృద్ధి కార్యక్రామలు చేపట్టడంతో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి పనులకు కొత్త ఊపు వచ్చింది. మొత్తం రూ.103 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, పట్టణాభివృద్ధి నుంచి విద్య, సంక్షేమం వరకు అనేక రంగాల్లో ఈ పనులు ప్రారంభమవడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా, నియోజకవర్గంలో మొత్తం 28 అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి రూ.5.83 కోట్లు, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో 23 అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.5.01 కోట్లు కేటాయించారు. గ్రామీణ పరిపాలనను బలోపేతం చేసేందుకు 10 గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి రూ.3 కోట్లు వెచ్చించనున్నారు. బంజారా భవన్‌లో అదనపు సౌకర్యాల కోసం కాంపౌండ్ వాల్, డైనింగ్ హాల్, నీటి సరఫరా, విద్యుదీకరణకు కలిపి రూ.3.65 కోట్లు మంజూరు చేశారు. కొడంగల్ పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, ప్రొహిబిషన్ / ఎక్సైజ్ స్టేషన్ నిర్మాణానికి రూ.1 కోటి, అగ్నిమాపక కేంద్రానికి రూ.1.30 కోట్లు, స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి రూ.1.40 కోట్లు కేటాయించారు. అలాగే కమ్యూనిటీ హాళ్లు, కిచెన్ షెడ్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి రూ.4.91 కోట్లు, సీసీ రోడ్లు , భూగర్భ డ్రైనేజ్ (జఉఆ) వ్యవస్థ అభివృద్ధికి రూ.4.45 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇప్పటికే నిర్మించిన అదనపు తరగతి గదులు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రంథాలయ భవనాల ప్రారంభోత్సవం కూడా ఈ సందర్భంగా జరిగింది, వీటి కోసం రూ.2.95 కోట్లు వెచ్చించారు. కొడంగల్ పట్టణ అభివృద్ధి దిశగా అత్యంత కీలకంగా పరిగణిస్తున్న రోడ్డు విస్తరణ పనులకు ఒక్కటే రూ.60 కోట్లు కేటాయించగా, కొత్త గెస్ట్ హౌస్ నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేశారు.

కోస్గి వ్యవసాయ మార్కెట్‌లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రూ.4.50 కోట్లు మంజూరు చేయడం రైతులకు ఉపయోగకరంగా ఉండనుంది. ఈ మొత్తం ప్రాజెక్టులు కొడంగల్ నియోజకవర్గపు సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ముఖ్య పాత్ర పోషిస్తాయని, ఈ ప్రాంత ప్రజల అవసరాలను తీర్చడంలో పెద్ద అడుగుగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు.




## కోకాపేటలో తిరగరాసిన రికార్డులు

మొదటిపేజీ తరువాయి..

ఎకరం ధర రూ.137.25 కోట్లు పలికి రికార్డు సృష్టించింది. గత రికార్డులను ఇది తిరగరాసింది. అధికారులు ప్లాట్ నెంబర్ 17, 18కి ఈ వేలం నిర్వహించారు. అధికారిక సమాచారం ప్రకారం.. ప్లాట్ నెం. 17లో 4.59 ఎకరాలు ఉండగా ఈ వేలంలో ఎకరానికి రూ. 136.50 కోట్లు పలికింది. ప్లాట్ నెం 18లో 5.31 ఎకరాలు ఉండగా ఎకరానికి రూ.137.25 కోట్లు పలికింది. వేలంలో 9.90 ఎకరాలకుగాను ఊఓఆంకి రూ.1,355.33 కోట్లు ఆదాయం వచ్చినట్లు తెలుస్తోంది. కోకాపేటలో మిగిలిన భూములను నవంబర్ 28వ తేదీన అధికారులు వేలం వేయనున్నారు.కాగా, నియోపొలీస్ లేఅవుట్‌లో అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు అందుబాటులో ఉండటంతో దిగ్గజ రియల్ ఎస్టేట్ సంస్థలు పెద్ద ఎత్తున పోటీపడుతున్నాయి. అంతేకాకుండా, ఇక్కడ ఎన్ని అంతస్తులు నిర్మించాలన్నదానిపై పరిమితి కూడా లేదని తెలుస్తోంది. ఫ్లోర్స్ విషయంలో లిమిట్ లేకపోవడంతో కమర్షియల్, రెసిడెన్షియల్ ప్రాజెక్టులు నిర్మించుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ అటు ఓఆర్ఆర్‌కు ఇటు రాయదుర్గం ఐటి కంపెనీలకు దగ్గరగా ఉండటంతో కోకాపేట భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి.

## నేడు అయోధ్యలో ప్రధాని మోడీ పర్యటన

మొదటిపేజీ తరువాయి..

సంకేతంగా శ్రీరామజన్మ భూమి మందిర శిఖరంపై పతాకాన్ని ఆయన ఆవిష్కరిస్తారు. ఈ ఘట్టం దేశ సామాజిక-సాంస్కృతిక-ఆధ్యాత్మిక ప్రయాణంలో మరో మైలురాయిగా పేర్కొంటున్నారు. ఇదేరోజు మార్గశిర మాసంలోని శుక్లపక్షంలో వచ్చే పంచమి కావడం, ఇదే అభిజిత్ ముహూర్తంలో సీతారాముల వివాహ పంచమి కూడా కావడం విశేషం. సిక్కుల తొమ్మదవ గురువు గురుతేజ్ బహదూర్ ఆత్మబలిదాన దినోత్సం కూడా ఇదే రోజు వస్తోంది. 17వ శతాబ్దంలో అయోధ్యలో గురుతేజ్ బహదూర్ 48 గంటల సేపు ధ్యాన్యం చేశారు. ప్రధానమంత్రి మంగళవారం ఉదయం 10 గంటలకు వశిష్ట, విశ్వామిత్ర, అగస్త్య, వాల్మీకి, దేవి అహల్య, నిషదరాజు గుహుడు, శబరి మాత మందిరాలతో కూడిన సప్తమందిర్‌ను దర్శిస్తారు. 11 గంటలకు శేషావతార్ మందిర్, మాతా అన్నపూర్ణ మందిరాలను దర్శించుకుంటారు. రామ దర్బార్ గర్భగృహం, రామలీలా గర్భగృహంలో పూజల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో శ్రీ రామజన్మ భూమి మందిర్ శిఖరంపై కాషాయం రంగు పతాకాన్ని ప్రధాని ఆవిష్కరిస్తారు. ఈ సందర్భంగా రామరాజ్యం ఆదర్శాలు, జాతీయ సమైక్యత, భారతదేశ సమున్నత వారసత్వంపై ప్రధాని ప్రసంగిస్తారు. రామమందిరానికి సహాయం చేసిన దాతలను ఈ వేడుకలకు అధికారికంగా ఆహ్వానించనున్నట్లు ట్రస్ట్ ఇప్పటికే ప్రకటించింది. దేశం నలుమూలల నుంచి సుమారు 8000 మంది ఆహ్వానితులు ఈ ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొంటారని అంచనా వేస్తున్నారు

## త్వరలోనే పంచాయితీ ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి..


సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..రూ.5వేల కోట్లతో కొడంగల్‌లో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మిస్తామని.. రాష్ట్రం నలుమూలల నుంచి చదువు కోసం కొడంగల్‌కు వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చారు. కొడంగల్‌ను అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఢిల్లీకి నోయిడా తరహాలో కొడంగల్ మారబోతోందని పేర్కొన్నారు.



# ప్రభుత్వాసుపత్రుల్లో సౌకర్యాలు మృగ్యం

### వసతుల కల్పనకు కేంద్రం చర్యలు
### సక్రమంగా వినియోగించుకోని రాష్ట్ర ప్రభుత్వం
### జమ్మికుంటలో ఆధునిక వైద్య పరికరాలు ప్రారంభించిన బండి

కరీంనగర్,నవంబరు 24(ప్రజాజ్యోతి): పేద ప్రజలు అత్యవసర చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రులను విశ్వసించి వస్తారని, ఆ నమ్మకాన్ని పెంపొందించే దిశలో కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని బండి సంజయ్ తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఈ అవకాశాలను సక్రమంగా వినియోగించుకోలేక పోతుందని ఆయన విమర్శించారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కోటి యాభై లక్షల రూపాయల సిఎస్సార్ నిధులతో కొనుగోలు చేసిన అత్యాధునిక వైద్య పరికరాలను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల బలోపేతంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన సౌకర్యాలు లేక పేదలకు నమ్మకం తగ్గిపోతున్నదని, ఈ పరిస్థితిని మార్చడానికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఇప్పటివరకు సిఎస్సార్ నిధుల ద్వారా ఐదు కోట్ల రూపాయలు అందజేసి ఆధునిక పరికరాలను తీసుకురావడంలో విజయవంతమయ్యామని చెప్పారు. ఆసుపత్రిలో పోస్టుమార్టం రూమ్, ఎక్స్?రే మిషన్‌తో పాటు అవసరమైన ఇతర పరికరాలను ఎంపీ నిధుల ద్వారా త్వరలోనే అందజేస్తామని హామీ ఇచ్చారు. పరికరాల లేమి పేరుతో పేద రోగులను కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేయొద్దని వైద్యులకు సూచించారు. సేవా దృక్పథంతో పనిచేస్తే ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రులపై మంచి విశ్వాసం ఏర్పడుతుందని అన్నారు.



రాష్ట్రంలోని చెక్‌డ్యాంల నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని బండి సంజయ్ ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్ల వద్ద నుంచి కమిషన్లు తీసుకుందని, ప్రణాళిక లేకుండా చెక్‌డ్యాంలను నిర్మించారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న కాంట్రాక్టర్లు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా కొనసాగుతున్నారని అన్నారు. చెక్‌డ్యాంలపై విచారణ జరిపించి అవినీతి నిర్ధారణ అయితే కాంట్రాక్టర్ల నుంచి నిధులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను పూర్తిగా ఆధునీకరించేందుకు త్వరలో ప్రపోజల్స్ పంపుతామని, జమ్మికుంటలో స్టేడియం నిర్మాణం కోసం నిధులు కేటాయిస్తామని బండి సంజయ్ ప్రకటించారు.

## రైతును విస్మరించిన కాంగ్రెస్ సర్కార్

వనపర్తి,నవంబరు 24(ప్రజాజ్యోతి): రైతుల విషయంలో రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. మరికొద్ది రోజుల్లో ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటై రెండు ఏళ్లు పూర్తి చేసుకోబోతోందని.. ఈ కాలంలో 720 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. సోమవారం వనపర్తిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ 10 శాతం పనులు పూర్తి చేస్తే అయిపోతుందని.. కానీ పాలమూరు బిడ్డ సీఎం రేవంత్ ఎందుకు స్పందించడం లేదని వ్యంగ్యంగా పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపకుండా తనపై దుర్భాషలాడడం ఎంత వరకు సమంజసమన్నారు. తాను ఒక్కసారి కూడా కవితపై పల్లెత్తు మాట అనలేదని తెలిపారు. డూప్లికేట్ కాంగ్రెస్ వాళ్లు తనపై సోషల్ మీడియాలో కావాలనే బ్లేమ్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కవిత ఎవరిని సంతోషపెట్టాలని తనపై ఎందుకు దూర్భాషాలాడుతుందో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను కక్ష పూరితంగా ఎవరి మీద కేసులు పెట్టించ లేదన్నారు. ఒక వేళ అలా ఏమైనా ఉంటే నిరూపించాలని అంతేకాని అసత్య ఆరోపణలు చేయవద్దని కవితకు సూచించారు. తాను ఎంతో మంది విద్యార్థులను స్వంత ఖర్చులతో చదివించానని గుర్తు చేశారు. కానీ వాటిని తాను ప్రచారం చేసుకోలేదన్నారు. తాను గతంలో న్యాయవాదిగా ఉన్నప్పుడు పెబ్బేరు సంత భూమి విషయంలో 2003, 2007లో పూజారులకే చెందుతుందని తీర్పు వచ్చిందని గుర్తు చేశారు. కానీ తాను కబ్జా చేశాననడం అసత్య ప్రచారమన్నారు. పూర్తి విషయ పరిజ్ఞానం లేకుండా తాను దేవుడి మాన్యాన్ని కబ్జా చేశానంటూ కవిత ఆరోపణలు చేయడం సిగ్గు చేటు అన్నారు. తమ పార్టీ ఇప్పుడు అధికారంలో లేదని.. తనపై వచ్చిన ఆరోపణలను రుజువు చేయాలంటూ ప్రత్యర్థులకు ఆయన సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు సైతం కేసీఆర్‌ను కానీ.. ఆయన పార్టీ జెండాను కానీ వదల లేదన్నారు. తండ్రి వయస్సు ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలను ఇంటికి పిలిపించుకుని మాట్లాడుతున్నావంటూ కవితపై నిరంజన్ రెడ్డి నిప్పులు చెరిగారు. తమలాంటి నలుగురు, ఐదుగురిపై విషం చిమ్ముతున్నావని కవితను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.



## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 24(ప్రజాజ్యోతి) :** మర్పల్లి మండలం రావులపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు వడ్ల బ్రాహ్మచారి అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గులాబీ కండువా కప్పి వారికి ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, నాయకులు గొల్ల రమేష్, శేఖర్ రెడ్డి, పోచారం వెంకట్ రెడ్డి, కోళ్ల రాజు, బి.రాచన్న తదితరులు పాల్గొన్నారు.



## అంతారంలో అంగరంగ వైభోవంగా బొడ్రాయి ప్రతిష్టాపన

- బోనాలతో భారీగా తరలివచ్చిన భక్తులు
- ఈ నెల 26న శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు
- ఈ నెల 30న ధ్వజస్తంభం ఆంజనేయ స్వామి ప్రతిష్టాపన





**తాండూరు నవంబర్ 24 ప్రజాజ్యోతి :** తాండూరు మండలం అంతారం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. సోమవారం రోజు పురోహితులచే వేదమంత్రో శ్చరణాల సాక్షిగా ప్రత్యేక పూజలు నిర్వహించి బొడ్రాయి దేవతను ప్రతిష్టించారు. ఈ జాతర ఉత్సవాలను పురస్కరించుకొని గ్రామానికి చెందిన ఆడపడుచులు పుట్టింటికి చేరుకొని ఇంటిల్లిపాది సందడి మధ్యన భక్తిశ్రద్ధలతో బొడ్రాయికి జలాభిషేకం చేసి పూజలు నిర్వహించారు. తదుపరి గ్రామానికి చెందిన ఆడపడుచులు, పలువురు మహిళా భక్తులు బోనాలతో భారీగా తరలివచ్చి గ్రామ దేవతలకు నైవేద్యాలు సమర్పించారు. బొడ్రాయి ప్రతిష్టాపనతో ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఈనెల చివరి వరకు కొనసాగుతాయని స్థానిక గ్రామ పెద్దలు వివరించారు. ఈనెల 26న ఉదయం 5 గంటలకు సుప్రభాతం గోపూజ ద్వజరోహణం కార్యక్రమం నిర్వహిస్తారు. తదుపరి గ్రామంలో విగ్రహాల ఊరేగింపు, గణపతి పూజ అఖండ దీపారాధన, రిత్విక్ వరుణము, కలశ స్థాపన నవగ్రహ వాస్తు యోగిని, క్షేత్రపాలక, సర్వతో భద్ర మండల, ప్రధాన కలశ స్థాపన, అగ్ని ప్రతిష్టాపన, ధాన్య దివాణము, మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ, వంటి కార్యక్రమాలు కొనసాగుతాయి. మరుసటి రోజు ఆవాహిత మండల దేవతాపూజ, గ్రామస్తులచే విగ్రహాలకు జలాభిషేకం, పలువురు దంపతులచే గణపతి హోమం, జలాధివాసం మంగళహారతి, తదుపరి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు. అలాగే 28న శుక్రవారం రోజు అవాహిత మండల పూజ, పలువురు దంపతులచే అశేష నవగ్రహ హోమం, మంగళ హారతి, భక్తులకు తీర్థ ప్రసాద వితరణ ఉంటుందన్నారు. 29న శనివారం రోజు అవాహిత మండల పూజ పలువురు దంపతులచే విశేషంగా తమలపాకులచే శ్రీ ఆంజనేయ స్వామికి హోమం, హనుమాన్ చాలీసా పారాయణం, పల పుష్ప సహిత, శయ్యా దివాసం, స్వామివారికి మంగళహారతి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ ఉంటుందని చెప్పారు. ఈనెల 30న శ్రీ విజయ గణపతి, శ్రీ సంతాన నాగ దేవత, నవగ్రహ దేవతా సహిత, శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ వెంకటాచారి శుక్రవార్ ఆధ్వర్యంలో గ్రామ దేవత బొడ్రాయి, శ్రీ విజయ గణపతి, శ్రీ సంతాన నాగదేవత విగ్రహ ధ్వజస్తంభ, శ్రీ ఆంజనేయ స్వామి ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలను సంపూర్ణంగా పూర్తి చేయడం కోసం గ్రామ ప్రజలు భక్తులందరూ కూడా సహకరించాలని కోరారు.

## మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- ద్వాక్రా మహిళలకు చీరలు పంపిణీ - వికారాబాద్ జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి





**బషీరాబాద్ నవంబర్ 24 ప్రజా జ్యోతి :** మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి అని వికారాబాద్ జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి ఉన్నారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మంతటి, రెడ్డి ఘనపూర్, గ్రామంలో జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి ద్వాక్రా మహిళ లకు చీరలు పంపించేశారు. జీవన్గి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏవో ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంలో జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని అన్నారు. మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తుందని పేర్కొన్నారు. ద్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు ద్వాక్రా గ్రూపులో ఉన్న వారికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం రుణ సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తుందని అన్నారు. జీవన్గి మాజీ సర్పంచ్ రాములు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బతుకమ్మ చీరలు పంపిణీ చేసినవి వాటిని వాడలేకపోయారు కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంపించేసినటువంటి చేనేత చీరలు మంచిగున్నాయని మహిళలు సంతోష వ్యక్తం చేస్తున్నారని అన్నారు. చీరలు అందుకున్న ద్వాక్రా మహిళలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సురేష్ మాజీ సర్పంచ్ రాములు, శ్రీనివాస్ రెడ్డి, సంగారెడ్డి, అనంతప్ప, సీసీ సేవ్య నాయక్,ఏవో నర్సింలు, లక్ష్మయ్య,అబ్దుల్ సత్తార్,జగయ్య,ద్వాక్రా మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర హోమ్ మంత్రి దక్షత 2025 అవార్డ్‌ను అందుకున్న ఇన్‌స్పెక్టర్ ఉపేందర్

- అభినందించిన సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి



**శేరిలింగంపల్లి,నవంబర్ 24 (ప్రజాజ్యోతి) :** సైబరాబాద్ ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ లో ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న జె.ఉపేందర్, ఈఓ డబ్ల్యూ డీసీపీ ముత్యంరెడ్డితో కలిసి సోమవారం సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతిని కలిశారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చి కేంద్ర హోమ్ మంత్రి దక్షత అవార్డును అందుకున్న ఇన్స్పెక్టర్ ఉపేందర్‌ను సీపీ అభినందించారు. సైబరాబాద్ ఈఓడబ్లు ఇన్‌స్పెక్టర్ జె.ఉపేందర్ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ,న్యూఢిల్లీ ప్రకటించిన ప్రతిష్ఠాత్మక కేంద్ర హోమ్ మంత్రి దక్షతా అవార్డు%--% 2025కు ఎంపికయ్యారు. భారత తొలి హోం మంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా (అక్టోబర్ 31)న ఈ పురస్కారం అందుకున్నారు. హత్య కేసుల దర్యాప్తులో ఉన్నత ప్రమాణాలు పాటిస్తూ తొమ్మిది మంది నేరస్తులకు శిక్షపడేలా చేసిన ఇన్స్పెక్టర్ ఉపేందర్, అసాధారణ దర్యాప్తు నైపుణ్యం, అంకితభావం, న్యాయ పరిరక్షణ పట్ల నిబద్ధతను కనబరిచినందుకు ఈ అవార్డును అందుకున్నారు.

## కేంద్ర ప్రభుత్వంపై పోరాడెందుకు ప్రజలు

- పేద ప్రజలు, విద్యార్థులకు న్యాయం చేయలేని కేంద్రం - పిడిఎస్ యు రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బి.ప్రదీప్, జార్జ్ రెడ్డి



**తాండూరు నవంబర్ 24 ప్రజాజ్యోతి :** పేద ప్రజలకు అన్యాయం చేస్తున్న కేంద్ర ప్రభుత్వంపై నిరంతరం పోరాడేందుకు ప్రజలు సిద్ధం కావలసిన అవసరం వచ్చిందని పిడిఎస్‌యు రాష్ట్ర మాజీ అధ్యక్షులు జార్జి రెడ్డి మిత్రులు, బి.ప్రదీప్‌లు పిలుపునిచ్చారు. సోమవారం రోజు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు వికారాబాద్ జిల్లా 4వ మహాసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తలుగా పిడిఎస్‌యు మాజీ అధ్యక్షుడు జార్జి రెడ్డి మిత్రులు, బి.ప్రదీప్‌లు మాట్లాడుతూ విద్యార్థుల హక్కుల కోసం పిడిఎస్ యు చెప్పిన నిరంతర పోరాటానికి ఎంత కృషి చేశామని చెప్పారు. ఈ ఉద్యమానికి జంపాల చంద్రశేఖర ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్,రంగవల్లి లాంటి విద్యార్థి రత్నాల త్యాగాలతో, గొప్ప ఆశయాలతో పిడిఎస్ యు ఏర్పాటయిందన్నారు. మతోన్మాద, ప్రతిఘాతక శక్తులు పిడిఎస్ యు ను ఆదిలోనే అంతం చేయాలన్న కుట్రలు విఫలమయ్యాయని చెప్పారు. అంతకంత రెట్టింపు అయ్యి నేడు విద్యార్థుల గొంతుకగా నిలుస్తుందని దీమా వ్యక్తం చేశారు. పేద విద్యార్థుల పక్షాన విద్యా ఉద్యోగ అవకాశాలు దక్కాలని అనేక పోరాటాలు నిర్వహించింద న్నారు. నేటికీ విద్య పేదవారికి అందకుండా పోతుందని ప్రభుత్వ విధానాల వల్ల విద్యా పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు దూరమవుతున్నారన్నారు. పాలకులు మారుతున్న వారి విధానాలు మారకపోవడం వల్ల పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం 2020 ను తీసుకొచ్చి పేద విద్యార్థులకు ఉన్నత విద్యలు దూరం చేస్తుందన్నారు. యూజీసీ నిబంధనలను మార్చి ప్రభుత్వ యూనివర్సిటీలను నాశనం చేస్తుందన్నారు. 12 ఏండ్లుగా అధికారాన్ని చలాయిస్తున్న బిజెపి ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన స్కాలర్షిప్స్ ఫెలోషిప్స్ ను పెంచకపోగా వాటిలో కోతలను విధిస్తుందన్నారు. దేశభక్తి, జాతీయత మాటున పచ్చి అవకాశవాద కార్పొరేట్ విధానాలను అవలంబిస్తున్నారు. బిజెపి విధానాలను ప్రశ్నిస్తున్న వారిని జైలలో నిర్బంధిస్తుందన్నారు. లేకుంటే భౌతికంగా హత మారుస్తుందన్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జాతీయ కన్వీనర్ ఝాన్సీ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వై.గీత, తెలంగాణ లెక్చరర్ ఫోరం నాయకుడు పర్యాద రామకృష్ణ, తెలంగాణ ఉద్యమకారుడు సోము శేఖర్, ప్రముఖ విద్యావేత్త రంగారావు, ఎఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి మల్లేష్, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు పట్నం శ్రీనివాస్, పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్, డివిజన్ అధ్యక్షుడు నవీన్, నాయకులు జైపాల్, అశోక్, బొజ్జి శ్రీకాంత్, అశోక్, శివ, వెంకట్, చిన్న, ధనరాజ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఫిర్యాదులు చేయడమే తప్ప సమస్యకు పరిష్కారం లేదు

- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మిద్దెల మల్లారెడ్డి



**శేరిలింగంపల్లి, నవంబర్ 24 (ప్రజాజ్యోతి) :** ప్రజావాణిలో హాఫీస్ పేట్ డివిజన్ పరిధిలోని గతంలో ఇచ్చిన పలు సమస్యల పైన మళ్లీ ఈరోజు ఫిర్యాదు చేయడం జరిగింది ముఖ్యంగా మంజీరా రోడ్డులో స్ప్రింగ్ వ్యాలీ స్కూల్ ముందు రోడ్డు వేయలేరు అది ప్రజలకు చాలా ప్రమాదకరంగా ఉంది అని గత రెండు వారాల క్రితం జిహెచ్ఎంసి కమిషనర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది కానీ ఇంతవరకు పరిశీలించలేరు ముఖ్యంగా హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి డిపార్ట్మెంట్కు సంబంధించిన డీజీఎం నారాయణ గారు పరిశీలించగలరని కోరుతూ జిహెచ్ఎంసి కమిషనర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది . ఇట్టి విషయం పైన కమిషనర్ గారు స్పందించి డీజీఎం నారాయణ గారికి ఫోన్ చేయడం జరిగింది త్వరలోనే ఇట్టి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు కానీ సమస్య చాలా తీవ్రతమైన దిగా ఉన్నది ఎందుకంటే రోడ్డు మొత్తం వేసి మధ్యలో కొంచెం వదిలిపెట్టారు పిల్లలు ఆటో వాళ్ళు బస్సు డ్రైవర్ తెలియక స్పీడ్ గా వచ్చి అందులో పడిపోయే అవకాశం చాలా ఉంది ప్రమాదం జరగక ముందే ప్రమాదాన్ని పసిగట్టి ప్రమాదాలు జరగకుండా ఉండడానికి తగిన చర్యలు తీసుకున్న నాడే ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందని నిరంతరం ప్రజల కోసం పోరాటం చేసే బి ఆర్ ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఉపాధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి కోరుచున్నారు. ప్రజావాణిలో వినతి పత్రాలు వేయడమే కానీ సమస్యలు పరిష్కారం చేయడం లేదని మిద్దెల మల్లారెడ్డి తెలిపారు.

## నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలనే లక్ష్యంతో వర్డ్ అండ్ డీడ్ కళాశాల ఏర్పాటు

- రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి - వర్డ్ అండ్ డిడ్ జూనియర్ కళాశాలలో ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు




**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 24 (ప్రజాజ్యోతి) :** హయత్ నగర్ వర్డ్ అండ్ డీడ్ జూనియర్ కళాశాల 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హయత్ నగర్ పరిసర ప్రాంతాల పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను అందించే ఉద్దేశంతో;;కట్టా థామస్ సార్ 25 సంవత్సరాల క్రితం వర్డ్ అండ్ డీడ్ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. లెప్రసీ వ్యాధి అంటేనే చీదరించుకునే రోజుల్లో వారిని అక్కున చేర్చుకొని వారికోసం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ కాలనీ, పసుమాములలో సొంత ఖర్చులతో ఇండ్లు కట్టించి వారి పిల్లలకు ఉచిత విద్యను అందించిన గొప్ప వ్యక్తి థామస్ అని కొనియాడారు. వర్డ్ అండ్ డీడ్ జూనియర్ కళాశాల అంటేనే క్రమశిక్షణకు మారుపేరు అని;ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలబెట్టిన యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ విద్యను అభ్యసించిన అనేక మంది విద్యార్థిని, విద్యార్థులు గవర్నమెంట్ ప్రైవేట్ ఉద్యోగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. అలాగే విద్యతోపాటు కూడా విద్యార్థులను ప్రోత్సహించాలని యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. తమ సహకారం ఈ కళాశాలకు ఎల్లప్పుడూ ఉంటుందని వారు తెలిపారు. సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా కళాశాల విద్యార్థులచే నిర్వహించబడిన సాంస్కృతిక;కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా హయత్ నగర్ సన్ రైజ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల సీఈఓ ఎబినేజర్ థామస్, బోర్డు నెంబర్ ఇజ్రైయల్,సి ఎఫ్ ఓ సిఎఫఓ స్వరూపకుమార్, ప్రిన్సిపల్ సునీత వినయ్, సీనియర్ లెక్చరర్ వెంకటరమణారెడ్డి,పెద్ద అంబర్పేట్ కాంగ్రెస్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి,గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరాచారి, పిసిసి కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్ , పెద్ద అంబర్పేట్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సిద్దెంకి కృష్ణారెడ్డి, కాంగ్రెసు పార్టీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నగోని రవీందర్ గౌడ్,శ్రీనివాస్ అడ్వకేట్,కాంగ్రెస్ నాయకులు గజ్జి శ్రీనివాస్ యాదవ్,యూత్ కాంగ్రెస్ నాయకులు పాలడుగు నాగార్జున, పూర్వ విద్యార్థిని, విద్యార్థులు, పలు పార్టీల రాజకీయ నాయకులు, యాజమాన్యం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి సిబ్బందికి ఉచిత రగ్గుల పంపిణీ



**శేరిలింగంపల్లి, నవంబర్ 24 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చందానగర్ డివిజన్ పరిధిలో చలికాలం ప్రారంభమై చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో జిహెచ్ఎంసి శానిటేషన్ డిపార్ట్మెంట్ సిబ్బందికి ఉచిత రగ్గులు పంపిణీ చేయబడిన కార్యక్రమం సోమ వారం మిర్యాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ట్రస్ట్ డైరెక్టర్ మిర్యాల ప్రీతమ్ ముందడుగుతో ఈ సేవా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చందానగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ ఆయన, మిర్యాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహి స్తున్న మిర్యాల రాఘవరావు,మిర్యాల ప్రీతమ్ కి ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్ర మాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మిర్యాల రాఘవ రావు మాట్లాడుతూ.. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు నిరంతరం కృషి చేస్తున్న శానిటేషన్ డిపార్ట్మెంట్ సిబ్బంది సేవలను ప్రశంసించారు. వారికి చిన్న సహాయంగా రగ్గులు అందజేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తిబాబు,త్రినాథ్, యాదయ్య,రామాంజనేయులు,పరదేశి నాయుడు, వెంకటేశ్వరరావు,ట్రస్ట్ సభ్యులు శ్రేయోభిలాషులు తద ఇతరులు పాల్గొన్నారు.




## మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- ఏఐటీయూసీ నాయకులు చందు యాదవ్







**శేరిలింగంపల్లి,నవంబర్ 24 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి చందానగర్ సర్కిల్ 21 ముందు మున్సిపల్ కార్మికులు ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ నాయకులు రామకృష్ణ చందు యాదవ్ మాట్లాడుతూ... మున్సిపల్ కార్మికుల శ్రమకు తగ్గిన ఫలితం లేదని సమాన పనికి సమాన వేతనం మున్సిపల్ కార్మికులకు 26,000 ఇవ్వాలని అదేవిధంగా గత ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను మోసం మోసం చేసిందని ప్రస్తుతం పరిపాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వమైన మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్లు ప్రతి మున్సిపల్ కార్మికులకు ఇవ్వాలని పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఏఐటీయూసీ జిల్లా నాయకులు చందు యాదవ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు చేస్తున్న శ్రమకు తగిన విధంగా వేతనాలు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సంవత్సరానికి 15 రోజుల క్యాజువల్ మున్సిపల్ కార్మికులకు అమలు చేయాలని జాతీయ పండుగలకు సెలవులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ కొమ్ము పరమేష్ అసిస్టెంట్ సెక్రటరీ జై శ్రీనివాస్ కొండలయ్య మహేందర్ అంజి బిక్షపతి మధు బాలకృష్ణ మొగులమ్మ ఏకలవ్య లావణ్య లతా జయమ్మ బుజ్జమ్మ మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని చందానగర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ శశిరేఖ మేడానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.



CBC10401/11/0032/2526

## వనపర్తిలో విద్యావికాసానికి భారీ ప్రాధాన్యత

**- ప్రజా ప్రభుత్వంలో 50 కోట్లతో నూతన పాఠశాల, కాలేజ్ భవన నిర్మాణం ప్రారంభం**

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 24 (ప్రజా జ్యోతి): సీఎం రేవంత్ రెడ్డి సారథ్యం లోని ప్రజా ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యమిస్తోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మరికుంట మెడికల్ కాలేజీ సమీపంలో 20 ఎకరాలలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన నిర్మాణ పనులకు కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని



ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానంలో నూతన ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చదువుకున్న పాఠశాల, కళాశాలను రాష్ట్రానికే తలమానికంగా తీర్చిదిద్దడం కోసం ప్రభుత్వం రూ. 50 కోట్లతో నూతన భవనాలను నిర్మించేందుకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రస్తుతం నిర్మించబోయే కొత్త ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణం వనపర్తి లో ఉన్న చారిత్రక రాజభవనం నిర్మాణ శైలిని పోలి ఉంటుందని అన్నారు. రాబోయే సంవత్సర కాలంలో ఈ పాఠశాల భవన నిర్మాణ పనులను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చే విధంగా పనులు ముమ్మరం చేయాలని కాంట్రాక్టర్కు సూచించారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, నాయకులు సాయి చరణ్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం ఇస్తున్న ప్రజా ప్రభుత్వం

**- ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 24 (ప్రజా జ్యోతి): ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న చీరలు వారి ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘా



రెడ్డి అన్నారు. సోమవారం గోపాలపేట, రేవల్లి మండలాలకు సంబంధించి గోపాలపేట మండల కేంద్రంలోని పద్మావతి ఫంక్షన్ హాల్ లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా స్వయం సహాయక బృందాల సభ్యులకు ఎమ్మెల్యే కలెక్టర్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కొలువుదీరిన ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన డిసెంబర్ 9న మొదటి సంతకం మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ఫైల్ మీద చేయడం జరిగిందన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు సారె పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న చీరలు వారి



ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని చెప్పారు. సిరిసిల్ల నేత కార్మికుల ద్వారా నేసిన చీరలను మహిళలకు పంపిణీ చేస్తుందని చెప్పారు. 18 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి మహిళా సంఘం సభ్యులకు ఉచితంగా ఒక చీర ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళకు ఇస్తున్న చీరలు చాలా నాణ్యమైనవని, రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు సొంత ఇల్లు ఉండాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని గుర్తు చేశారు. వనపర్తి నియోజకవర్గానికి తొలి విడత లో 3500 ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అదేవిధంగా గత పదివేలలో ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వలేదని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డులను అందజేసిందని చెప్పారు. అంతేకాకుండా రేషన్ కార్డుదారులందరికి సన్న బియ్యం అందిస్తుందని గుర్తు చేశారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులను చేయడానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ లు ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాల పనులు ఇవ్వడం జరిగింది. పెట్రోల్ పంపులు, వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సులకు యజమానులు, మహిళా శక్తి క్యాంటీన్ లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, పేదలకు తెల్ల రేషన్ కార్డులు , సన్న బియ్యం, వంటి అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా త్వరలోనే జిల్లా కేంద్రంలో నిర్మించ తలపెట్టిన మహిళా సమాఖ్య భవనం త్వరలో పూర్తి కానున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి లో భాగంగా మహిళలకు నాణ్యమైన చీరలను అందజేస్తుందని చెప్పారు. ఈ చీరలను ప్రతి జిల్లా నుంచి మహిళా సమాఖ్య అధ్యక్షులు హైదరాబాదుకు వెళ్లి ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. ఈ చీరలను రూపొందించడం కోసం 10,000 మంది నేతన్నలు శ్రమించారని కలెక్టర్ గుర్తు చేశారు. జిల్లాలో మహిళా సంఘం సభ్యులు ప్రతి ఒక్కరికి చీర ఇవ్వడం జరుగుతుందని, సంఘంలో లేని మహిళలను సైతం సంఘంలో చేర్చుకొని చీర ఇవ్వడం జరుగుతుందన్నారు. నారాయణపేట జిల్లాలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసిన విధంగానే పెబ్బేరులో సైతం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంకును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ ఉమాదేవి, అదనపు డి ఆర్ డి ఓ సుజాత, డిప్యూటీ కలెక్టర్ రంజిత్ రెడ్డి, మండల నాయకులు సత్య శిలా రెడ్డి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, మండలాధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు, చేనేత కార్మికుల సమస్యలపై ప్రభుత్వం మేల్కొనాలి

**మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి దురాగతాలు బయటపెడతాను**

**ఒక్క ఎకరాకు నీళ్లు లేవు కానీ నీళ్ల నిరంజన్ రెడ్డి అని పేరు పెట్టుకున్నారు**

**వనపర్తి ప్రజల సమస్యలపై జాగృతి తరఫున ఆందోళనకు సిద్ధం**

**మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరిక**

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 24 (ప్రజా జ్యోతి): జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లాలో పలు ప్రాంతాలలో పర్యటన అనంతరం మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం జిల్లా కేంద్రంలో ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, రైతుల సమస్యలు, ప్రాజెక్టుల ఆలస్యం, చేనేత కార్మికుల పరిస్థితి, మహిళల పథకాల అమలుపై ప్రభుత్వం స్పందించాలంటూ పలు డిమాండ్లు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వనపర్తిలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఘోరాతి, ఘోరంగా అరాచకాలకు పాల్పడుతున్నారనీ చిన్న పిల్లాడిని అడిగిన ఆయన చేసిన దారుణాలను చెబుతున్నారనీ ఆరోపించారు. ఇలాంటి వారి వల్ల జిల్లాలో బీఆర్ఎస్ బతికి బట్టకటట్టం కష్టమన్నారు. బీసీ యువకులపై కేసులు పెట్టించి వారిని రక్తాలు వచ్చేట్టు కొట్టించాడనీ అన్నారు. ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వకుండా నీళ్ల నిరంజన్ రెడ్డి అని పేరు పెట్టుకున్నాడనీ విమర్శించారు. కృష్ణా నది కబ్జా చేసి ఫామ్ హౌజ్ కట్టుకుంటే ప్రభుత్వం ఎందుకు చర్యలు



తీసుకోవటం లేదనీ వాక్యానించారు. హరీష్ రావు మనిషి అని సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవటం లేదా అని ప్రశ్నించారు. నిరంజన్ రెడ్డి అరాచకాలను కేసీఆర్ కు హరీష్ రావు తెలియనివ్వటం లేదనీ అందుకే మీడియా ద్వారా పెద్దసార్ కు ఆయన ఘోరాలను చెబుతున్నానని అన్నారు. తనపై పిచ్చి పిచ్చిగా మాట్లాడితే పుచ్చ లేసి పోతుందనీ, తండ్రి వయసు వారని ఇప్పటికీ గౌరవిస్తున్నానని ఎక్కువ మాట్లాడితే ఊరుకునేది లేదని ఘాటుగా సమాధానమిచ్చారు. జిల్లాలో 4.5 లక్షల టన్నుల ధాన్యం ఉత్పతి అంచనా ఉన్న కొనుగోలు కేంద్రాలు తగిన సంఖ్యలో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. వరి ధాన్యం తేమ 17% ఉన్నా కొనుగోలు చేయాలని సీఎం ప్రకటించినా, అధికారులు పాటించడం లేదని ఆరోపించారు. జులైలో 8,891 మంది చేనేత కార్మికులు సాయం కోసం దరఖాస్తు చేశారని ఇప్పటి వరకు పరిష్కారం లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న ₹10 కోట్ల బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు కాంగ్రెస్ వాగ్దానం చేసిన 1 లక్ష రుణ మాఫీ వెంటనే అమలు చేయాలని కోరారు. పాతపల్లి ప్రాంతంలో డబుల్ బెడ్ రూంలు పూర్తి చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా హాస్పిటల్‌లో శానిటేషన్, సెక్యూరిటీ, కేర్‌టేకర్ వంటి సిబ్బందికి మూడు నెలలుగా జీతాలు చెల్లించలేదని విమర్శించారు. రేడియాలజీ విభాగంలో స్థిర సిబ్బంది లేకపోవడంతో ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులపై ఆధారపడుతున్నారని తెలిపారు. మెషీన్లు ఎలుకలు కొరికే స్థాయిలో ఉన్నాయంటే అది ప్రజా ఆరోగ్యంపై ప్రమాదం అని అన్నారు. వనపర్తి పాలిటెక్నిక్ కాలేజీకి గత ప్రభుత్వంలో విడుదలైన 23 కోట్ల నిధులను రద్దు చేయడం అన్యాయమన్నారు. కాలేజీలో 850 మంది విద్యార్థులకు హాస్టల్ సౌకర్యాలు కూడా సరిగా లేవని చెప్పారు. ఫిబ్రవరి 13 లోపు కాలేజీ బాగు చేయకపోతే, జాగృతి తరఫున మేమే చర్య తీసుకుంటామని హెచ్చరించారు. శంకర సముద్రం ప్రాజెక్ట్ నిర్వాసితులు 20 ఏళ్లుగా పరిహారం కోసం ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. మల్లన్నసాగర్ తరహాలో డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టాలని డిమాండ్ చేశారు. స్వయం ఉపాధి కోసం మహిళలకు మరింత నిధులు, సబ్సిడీతో రుణాలు ఇవ్వాలని సూచించారు. జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, రైతులు, విద్యార్థులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం సీరియస్‌గా స్పందించాలని కోరారు.

## మహిళలకే మద్దతుగా ప్రజా ప్రభుత్వం

**- భూత్పూర్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ**

మహబూబ్ నగర్ నవంబర్ 24 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహిళల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం జరిగిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాల బలోపేతం, అమ్మ ఆదర్శ పాఠశాలలు, పెట్రోల్ బంకులు, గ్యాస్ సిలిండర్ రూ.500కి అందజేయడం, మహిళా క్యాంటీన్లు, వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ వంటి పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక భద్రత కల్పిస్తున్నదని పేర్కొన్నారు. ప్రజా పాలన రెండేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కోటి మహిళలకు కోటి చీరలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగి 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలను అందజేయనున్నట్లు చెప్పారు. మహిళా సంఘాల్లో ప్రస్తుతం 67 లక్షల మంది సభ్యులు ఉన్నారని, ఈ సంఖ్యను కోటి వరకు పెంచి, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. గత ఒక సంవత్సరంలో మహిళా సంఘాలకు రూ.20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మంజూరు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. గత పాలన అప్పుల పాలయితే, ప్రజా ప్రభుత్వం ఆ అప్పులకు రూ.6 వేల కోట్ల మిత్తి కడుతున్నదని, ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేస్తోందని అన్నారు. ఇప్పటికే ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ, రూ.500కి గ్యాస్ సిలిండర్, రుణమాఫీ, బోనస్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తున్నట్లు వివరించారు. దేవరకద్ర నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల, చిన్న చింతకుంటలో జూనియర్ కళాశాల, దమగ్నాపూర్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, పల్లమరిలో ఏటిసి కాలేజ్, వంద పడకల ఆసుపత్రి, కురుమూర్తి దేవస్థానంలో ఎలివేటెడ్ కారిడార్‌తో ఘాట్ రోడ్ వంటి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరిగినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ మహిళలను ఆత్మవిశ్వాసం, ఆర్థిక శక్తితో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం విస్తృత చర్యలు చేపడుతోందని అన్నారు. బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి, జీవనోపాధి కార్యక్రమాలతో పాటు, అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా విద్యా వసతుల పెంపుపై దృష్టి సారించినట్లు తెలిపారు. మహిళలకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు పెట్రోల్ బంకులు, సోలార్ యూనిట్లు, మినీ గోదాంల ఏర్పాటు వంటి కార్యక్రమాలు అమలు కానున్నాయని చెప్పారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు నాణ్యమైన చీరలు పంపిణీ చేస్తూ, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు చీరలు అందజేస్తున్నామని తెలిపారు. పొదుపు సంఘాలను బలోపేతం చేసి గ్రామం, మండలం, జిల్లాకు పేరు తెచ్చేలా మహిళలు ముందుకు రావాలని సూచించారు. తదనంతరం యాసంగి సబ్సిడీ విత్తనాల పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కోల్పోయినా . .దొరికాయి!

**- మొబైల్ కోల్పోయారా..? ఆశ ఉందని నిరూపించిన మహబూబ్ నగర్ పోలీసులు**

**- సీ.ఈ.ఐ.ఆర్ సాయంతో 110 మొబైళ్లు తిరిగి అందించిన జిల్లా పోలీసులు**

మహబూబ్ నగర్ నవంబర్ 24 ( ప్రజా జ్యోతి బ్యూరో ) టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న 110 మొబైల్ ఫోన్లను సీ.ఈ.ఐ.ఆర్ పోర్టల్ సహకారంతో ట్రేస్



చేసి బాధితులకు తిరిగి అందించినట్లు జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలియజేశారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం కవాతు మైదానంలో జరిగిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు ఫోన్లు అందజేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ కోల్పోతే వెంటనే ఐఎం ఈ ఐ నంబర్ ఆధారంగా దాన్ని సీ.ఈ.ఐ.ఆర్ ద్వారా బ్లాక్ చేయడం, ట్రేస్ చేయడం, తిరిగి యజమానికి చేరేటట్లు చేసే విధానం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. దేశవ్యాప్తంగా మొబైల్ ట్రాకింగ్‌ను మరింత వేగవంతం చేయడంలో సీ.ఈ.ఐ.ఆర్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. అదే విధంగా, సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి వ్యక్తి డిజిటల్ భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలియని లింకులు ఓపెన్ చేయకూడదని, ఓటిపి, యూపీఐ పిన్, బ్యాంక్ వివరాలు ఎప్పటికీ పంచుకోకూడదని హెచ్చరించారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లలో లోన్ పేరుతో వచ్చే లింకులను నమ్మకుండా నేరుగా బ్యాంకులను సంప్రదించాలని సూచించారు. తమ మొబైల్ తిరిగి దొరుకుతుందని ఊహించని బాధితులు ఫోన్లు అందుకున్న వెంటనే జిల్లా పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.



సీ.ఈ.ఐ.ఆర్ సేవలపై ప్రజల అభిప్రాయాలను కూడా సేకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఎస్పీ సీసీ రామ్ రెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్ ఉద్దీన్, ఆర్ఐ కృష్ణయ్య, ఐటీ సెల్ ఎస్ఐ రవి, టూ టౌన్ ఎస్ఐలు, ఐటీ సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణి ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్య నాయక్**

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 24 (ప్రజా జ్యోతి): ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్య నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి ప్రజావాణి హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్యతో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సి.యం ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ లో ఉంటున్నాయని వాటిని వారం రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజావాణి నుంచి వచ్చే ఫిర్యాదులు, ఇంచార్జి మంత్రి నుండి వచ్చే దరఖాస్తులపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.



ప్రజావాణికి మొత్తం 30 ఫిర్యాదులు వచ్చాయన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శక పాలన కోసమే ప్రజావాణి

**ప్రజావాణి కార్యక్రమంలో (31) ఫిర్యాదులు**

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

నాగర్ కర్నూల్ నవంబర్ 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్, అమరేందర్, తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, 31, అర్జీలు స్వీకరించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి



కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం ప్రజావాణిలో అందిన ఫిర్యాదులనుపరిష్కరించడంలో ఏ శాఖా నిర్లక్ష్యం చూపకూడదని, ఫీల్డ్ స్థాయిలో తనిఖీలు నిర్వహించి నివేదించాలని అధికారులును ఆదేశించారు. నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనేపరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ప్రజలతో నేరుగా మమేకమయ్యే అవకాశం లభిస్తుందని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరిండెంట్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

## నూతన డీసీసీ అధ్యక్షుడికి హసన్‌పర్తి కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు



**హసన్‌పర్తి, నవంబర్ 24 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన వరంగల్ జిల్లా కుడా మాజీ చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డిని హసన్‌పర్తి మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్యాక్స్ చైర్మన్ బిల్లా ఉదయరెడ్డి, మాజీ వైస్ఎంపిపి బండ రత్నాకర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మేడిపల్లి మదన్‌గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీరాములు, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జోరుక పూల, జిల్లా ఎస్సి సెల్ జనరల్ సెక్రటరీ గొర్రె కిరణ్, మండల మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు బత్తుల స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం



**నడికూడ, నవంబర్ 25, (ప్రజాజ్యోతి) :** నడికూడ మండలం వెంకటేశ్వర్ల పల్లె గ్రామంలో మాదారం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డితో కలిసి ప్రారంభించిన మాదారం పిఎసిఎస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి. ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి, రవీందర్, వీరేశలింగం విక్రమ్ రెడ్డి, సీఈఓ రాజేందర్, ఏఈఓ, ప్రజా ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ అవుతున్న దండకారణ్యం



- ఒకప్పుడు సర్కార్‌కు సమాంతర పాలన
- ఇప్పుడు రక్షణ లేదంటూ అర్బన్ బాట

**ఏటూర్ నాగారం నవంబర్ 24 ప్రజాజ్యోతి :** నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో విస్తృతంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్ అగ్రనేతలే ఎన్‌కౌంటర్ల బారిన పడుతుండటం, మరికొందరు లొంగిపోవడంతో తమ ఆయువుపట్టును వదిలి అర్బన్ బాట పడుతున్న మావోయిస్టులు దేశంలోని నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో ఆపరేషన్ కగార్ విస్తృతంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో మావోయిస్టుల కేంద్ర స్థానం దండకారణ్యం ఖాళీ అవుతుంది. జనతన సర్కార్ పేరిట అబూజ్ మడ్‌లో ఒకప్పుడు సమాంతర పాలన నడిపిన మావోయిస్టులు, ఇక ఇక్కడ సురక్షితంగా ఉండలేమంటూ దూరంగా వెళ్లిపోతున్నారు. అగ్ర నేతలే ఎన్కౌంటర్ల బారినపడి మరణిస్తున్నారు మరికొందరు లొంగుబాటులో పయనిస్తుండటంతో మిగిలిన క్యాడర్‌లో ఉన్నవారు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. తమ ఆయువుపట్టును వదిలి అర్బన్ బాట పడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడ, ఏలూరు, కాకినాడల్లో పోలీసులకు చిక్కిన 50 మంది మావోయిస్టులు ఆ కోవలోనే పట్టణాలకు తరలి ఉంటారనే వాదన వినిపిస్తుంది.

**ఆ ప్రాంతంలో జనతన సర్కార్ :** వాస్తవానికి భారతదేశ అంతర్గత శత్రువుగా ముద్రపడిన మావోయిస్టు పార్టీ మూడు దశాబ్దాలుగా అబూజ్ మడ్ ప్రాంతాన్ని తమ కంచుకోటగా మలుచుకుంది. ప్రభుత్వవర్గాలు అడుగు పెట్టని ఆ ప్రాంతంలో జనతన సర్కార్ ను నడిపింది. 1980 దశకంలోనే అప్పటి పీపుల్స్ వార్ గ్రూప్ (పీడబ్ల్యూజీ) కార్యదర్శి కొండపల్లి సీతారామయ్య (కేఎస్) పార్టీ కీలక నేతల్ని దండకారణ్యం బాట పట్టించారు.

అప్పట్లో రాష్ట్ర కార్యదర్శి బుర్ర మాధవ్ అలియాస్ చిన్నన్నను నల్లమలలోనే గ్రేహౌండ్స్ బలగాలు ఎన్కౌంటర్ లో హతమార్చడంతో మావోయిస్టు దళాలన్నీ దండకారణ్యానికే తరలిపోయాయి. 2021 నవంబర్‌లో గడ్చిరోలి అడవుల్లో జరిగిన ఎన్కౌంటర్ లో మహారాష్ట్ర – మధ్యప్రదేశ్ – ఛత్తీస్ ఘడ్ (ఎంఎంసీ) జోన్ ను పర్యవేక్షిస్తున్న కేంద్ర కమిటీ సభ్యుడు మిలింద్ సహా 26 మంది మావోయిస్టులు మృతి చెందటంతో దండకారణ్యమే ఆఖరి గమ్యస్థానంగా మారింది.

**మావోయిస్టుల గతిని మార్చిన ఆపరేషన్ కగార్ :** దండకారణ్యం ప్రాంతంలో మావోయిస్టులను ఏరివేసే లక్ష్యంతో 2010 దశకం తొలినాళ్లలోనే ఆపరేషన్ గ్రీన్ హంట్ ప్రారంభమయ్యింది.

అనంతరం ఆపరేషన్ ప్రహార్ సాగింది అయితే ఆ రెండు ఆపరేషన్లను మావో యిస్టు పార్టీ ఎదుర్కొని నిలిచింది. అలాగే మావోయిస్టు లను అం తమొందించే లక్ష్యంతో కాంగ్రెస్ నేత మహేం ద్రకర్మ నేతృ త్వంలో ఏర్పాటైన ప్రైవేట్ సైన్యం 'సల్వాజుడం' నూ సమర్ధ వంతంగా తిప్పి కొట్టింది. అయితే గత సంవత్సరం ప్రారంభమైన ఆపరేషన్ కగార్ (అంతం) మాత్రం మావోయిస్టు పార్టీ రూపురేఖ లనే మార్చేసింది. ఈ ఏడాదే మావోయిస్టు పార్టీని కోలుకోలేని దెబ్బ తీసింది.

> ఉమ్మడి రాష్ట్రంలో పట్టు కోల్పోయి అప్పట్లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో రాష్ట్ర కమిటీతో పాటు ఉత్తర తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ, ఆంధ్ర–ఒడిశా సరిహద్దు కమిటీలు ఉండేవి ఆయా ప్రాంతాల్లోని గడ్చిరోలితో పాటు ఛత్తీస్ ఘడ్ దండ కారణ్యమే తమకు సురక్షిత స్థాన మవుతుందని ఆనాడే కేఎస్ గ్రహిం చారు అందుకే తొలుత గడ్చిరోలిలోకి ఆపై దండకా రణ్యం లోకి దళాలను పంపించారు. కేఎస్ ఊహించిన ట్లుగానే శాంతి చర్చల అనంతరం 2007 ప్రాంతంలో నల్లమలను పోలీసులు జల్లెడ పట్టడంతో క్రమేపీ ఉమ్మడి రాష్ట్రంలో పట్టుకోల్పోయింది.

680 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేయగా, 1,225 మంది లొంగిపోయారు. ఏకంగా 270 మంది ఎన్కౌంటర్లలో హతమయ్యారు. కేంద్ర కమిటీ సభ్యులు చలపతి, బాలకృష్ణ, గణేశ్, వికల్ప్, కోసా సహా ఏకంగా పార్టీ ప్రధాన కార్యదర్శి బస్వరాజ్‌ను సైతం పార్టీ కోల్పోయింది.

**లొంగిపోయే ప్రయత్నంలో......** మరోవైపు సోను, రూపేశ్, చంద్రన్న లాంటి అగ్రనేతలు లొంగిపోయారు. తాజాగా దాడుల వ్యూహకర్త హిడ్మా ఎన్కౌంటర్ కావడం, మిగిలిన పలువురు అగ్రనేతలు లొంగిపోయే ప్రయత్నాల్లో ఉండటంతో దండకారణ్యం ప్రాంతంలో మిగిలిన క్యాడర్ తలో దిక్కులో తలదాచుకుంది. కొందరు ఏవోబీ వైపు, మరికొందరు కర్రెగుట్టల మీదుగా, ఇంకొందరు ఎంఎంసీ జోన్ లోని బాలాఘాట్ వైపు వెళ్లిపోతున్నట్లు తెలుస్తుంది.

## కుక్కల బెడదతో అడలెత్తిపోతున్న గ్రామ ప్రజలు

### అసలు ఈ కుక్కల బాధ తప్పేది ఎలా..? పట్టించుకునే నాధులే లేరా..?



**ఎల్కతుర్తి నవంబర్ 24 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జిలుగుల గ్రామంలో వీధి కుక్కల బెడద ప్రజలను అడలెత్తిస్తుంది గ్రామంలో సుమారు 200 నుండి 250 కుక్కలు సంచరిస్తుండగా నిత్య అవసరాలకు పొలం పనులకు వెళ్లాలంటే భయపడుతున్నారు ఇప్పటికే గ్రామస్తులను కుక్కలు కరిచిన సంఘటనలు ఉన్న అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పిల్లలు స్కూలు నుండి ఆడుకుంటూ ఇంటికి వచ్చేవారు,కానీ ఇప్పుడు తల్లిదండ్రులు చేతిలో కర్రలు పట్టుకొని పిల్లలను ఎత్తుకొని తీసుకురావలసిన పరిస్థితి ఏర్పడింది ఈ తీవ్రమైన సమస్యకు శాశ్వత పరిష్కారం ఉంటుందా లేదా అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే



**హసన్‌పర్తి, నవంబర్ 24 (ప్రజా జ్యోతి) :** హసన్‌పర్తి మండలం పెంబర్తి శివారులోని దత్తాత్రేయ కాలనీలో కాంగ్రెస్ నాయకులు వీసం సురేందర్‌రెడ్డి, విజేందర్‌రెడ్డి ఆహ్వానం మేరకు నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఎమ్మెల్యే స్థానిక భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వామి ఆశీర్వాదం పొందారు. దీపాలంకరణలు, భజనలు, స్వాముల మాలధారణతో ప్రాంతం భక్తివాతావరణంగా మారింది. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హసన్‌పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు జోరిక పూలక్క, బత్తుల స్వాతి, 66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనపర్తి కిరణ్ తో పాటు పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## యశోద హాస్పిటల్ సికింద్రాబాద్‌లో అరుదైన సర్జరీ విజయవంతం

– డాక్టర్ విశాల్ కంటే చే ఆర్ఎస్ఓవి రప్చర్ విత్ సివియర్ అయోటిక్ రిగాజిగేషన్ సర్జరీ



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 24, (ప్రజాజ్యోతి) :** ప్రముఖ యశోద హాస్పిటల్ సికింద్రాబాద్‌లో అరుదైన సర్జరీ విజయవంత మైందని హార్ట్ అండ్ లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ కార్డియోథొరాసిక్, మినిమల్లీ ఇన్వాసివ్ సర్జన్ డాక్టర్ విశాల్ కంటే తెలిపారు. హనుమకొండ లోని యశోద హాస్పిటల్ బ్రాంచ్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో డాక్టర్ విశాల్ కంటే మాట్లాడుతూ వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అమీన్ పేట గ్రామానికి చెందిన బద్రు తీవ్రమైన శ్వాస గుండె వైఫల్య లక్షణాలతో తమను సంప్రదించాడని పలు వైద్య పరీక్షలు నిర్వహించగా గుండె కండరాలలో వాళ్ళు చీలిపోయిందని తేలింది అన్నారు. వెంటనే యశోద లో ఉన్న నిష్ణాతులైన వైద్య బృందం ఆధ్వర్యంలో తాము ప్రపంచంలోనే చాలా అరుదైన శాస్త్ర చికిత్స ఆర్ఎస్ఓవి రప్చర్ విత్ సివియర్ అయోటిక్ రిగాజిగేషన్ సర్జరీ విజయవంతంగా పూర్తి చేశారు. రోగి అతి తక్కువ సమయంలోనే కోలుకొని వ్యవసాయ పనులు సైతం చేస్తున్నారని తెలిపారు. రోగి బద్రు మాట్లాడుతూ గుండె తీవ్ర సమస్యతో బాధపడుతూ వరంగల్, ఖమ్మం, హైదరాబాద్ జిల్లాలో పలు ఆసుపత్రిలో సంప్రదించిన లాభం లేకపోవడంతో తెలిసిన వారి ద్వారా యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ లో సంప్రదించగానే వారు వెంటనే స్పందించి మంచి వైద్యం అందించి ఓపెన్ హార్ట్ సర్జరీ నిర్వహించి పూర్తి ఆరోగ్య వంతుడిగా మార్చారాని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పూర్తిగా కోలుకొని నా వ్యవసాయ పనులు కూడా నేను చేసుకుంటున్నాను.

## నూతన ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు



### హసన్‌పర్తి టిటిఎస్ సెంటర్‌లో ఘనంగా ప్రారంభోత్సవం

**హసన్‌పర్తి, నవంబర్ 24 (ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండల కేంద్రంలోని టిటిఎస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన నూతన ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం స్టేషన్ సీఐ దుర్గాభవానిని కుర్చీలో కూర్చోబెట్టి శాలువాతో సత్కరిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి ఈ స్టేషన్ పరిధిలోని గ్రామాలు, బాధ్యతలను అధికారుల వద్ద వివరంగా తెలుసుకున్నారు. డ్రగ్స్, గంజాయి, గుడుంబా వంటి మత్తుపదార్థాలు పూర్తిగా నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు.

**ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..**హసన్‌పర్తిలో ఎక్సైజ్ స్టేషన్ ఏర్పాటు కోసం సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రాన్ని మత్తు రహిత తెలంగాణగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి అహర్ని శలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉండి క్రీడా మైదానాలపై దృష్టిపెట్టాలని సూచించారు. మత్తు పదార్థాల వల్ల అనేక అనర్థాలు జరుగుతాయని, వాటి కారణంగా అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని తెలిపారు. తాను అదనపు డీసీపీ, నిజామాబాద్ సీపీగా పనిచేసిన సమయంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి మత్తు పదార్థాల నిర్మూలన కోసం కృషి చేసినట్టు గుర్తుచేశారు. రాష్ట్రంలో మత్తు నివారణ కోసం ప్రభు త్వం ప్రత్యేకంగా ఈగల్ బృందాన్ని ఏర్పాటు చేసిందని, ఎక్సైజ్ అధి కారులు రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా కఠిన చర్యలు తీసుకో వాలని సూచించారు. హసన్‌పర్తి పరిసరాల్లో అనేక విద్యాసంస్థలు ఉన్నందున విద్యార్థుల్లో అవగాహన పెంచాలని, అధికారులు ప్రజ లకు అనునిత్యం అందుబాటులో ఉండి డ్రగ్స్ నిర్మూలనలో కఠి నంగా పనిచేయాలని అన్నారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరి రక్షణలో ఎక్సైజ్ శాఖ కీలక పాత్ర పోషిస్తోందని, అక్రమ మద్యం రవాణా, నకిలీ మద్యం తయారీ, స్మగ్లింగ్ వంటి చట్టవిరుద్ధ చర్య లను అరికట్టడంలో ఈ స్టేషన్ ప్రభావవంతంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రజల సహకారం, అధికారుల కృషితో మండలాన్ని



అక్రమాల రహిత ప్రాంతంగా మార్చడం సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, హసన్‌పర్తి–ఐనవోలు మండలాల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మహేష్ గౌడ్, పాక్స్ చైర్మన్ చల్లా గోపాల్ రెడ్డి, 66వ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, మండల మహిళా అధ్యక్షురాలు జోరిక పూలక్క, బత్తుల స్వాతి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఎక్సైజ్ డివిజన్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు, డిపిఓ వరంగల్ అర్బన్ చంద్రశేఖర్, స్థానిక సీఐ దుర్గాభవాని, ఎస్ఐ వెంకన్న, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## షటిల్ కోర్టును ప్రారంభించిన ఈగ మల్లేశం



**వర్ధన్నపేట నవంబర్ 24 ప్రజాజ్యోతి :** వర్ధన్నపేట మండల కేంద్రంలో పద్మశాలి యువజన సంఘం టౌన్ ప్రెసిడెంట్ పెద్దూరి రాజ్‌కుమార్, చెన్న శ్రీధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన షటిల్ కోర్టును కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈగ మల్లేశం మాట్లాడుతూ, యువత క్రీడా రంగంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మానసిక ఉల్లాసం, ప్రశాంతత, దేహదారుఢ్యం మరియు మేధాశక్తి పెరుగుతాయని తెలిపారు. మన ప్రాంతంలో ఎక్కడ ఇలాంటి క్రీడా కార్యక్రమాలు నిర్వహించిన తమ వంతుగా ఎల్లప్పుడూ ముందుండి సహకరిస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సిలివేరు కుమారస్వామి, పెద్దూరి సంజీవరావు, తుమ్మల యాకయ్య, గోశాల అనిల్, సంకినేని వెంకట్, దర్గయ్య, సారంగపాణి, జనార్ధన్, పాశికంటి రాంచందర్, గోక శ్రీనివాస్, సిలివేరు రాజ్‌కుమార్, చిప్ప వెంకటేశ్వర్లు, చిదిరాల కేదారి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సహకార సంఘంలో అవకతవకలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**హసన్ పర్తి,నవంబర్ 24(ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండలం పెగడపల్లి గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిపాలనలో జరుగుతోన్న అన్యాయాలు, లోపాలు, రైతులకు కలుగుతున్న నష్టాలను వివరిస్తూ సంఘం సభ్య రైతులు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి అందజేశారు.

**రైతుల వివరాల ప్రకారం :**

1. రుణాల విషయంలో భారీ అవకతవకలు

సంఘం ఆధ్వర్యంలో రైతులకు 12.50 కోట్ల రూపాయల రుణాలు లభించాలి. అయితే, అధికారుల నిర్లక్ష్యం, నిర్వహణ లోపాల వల్ల రైతులు రుణాలు పొందకుండా ఇబ్బందులు పడుతున్నారని వారు ఆరోపించారు. గ్రామ శాఖాధికారులకు సమాచారం అందించినప్పటికీ స్పందన లేకపోవడంతో రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

2. రైతు ఖాతాల్లో అస్పష్టత – లెక్కలు గందరగోళం

రైతుల రుణ మాఫీ, పంట రుణాల వివరాలు స్పష్టంగా నమోదు చేయకపోవడం వల్ల సుమారు 10.90 కోట్ల రూపాయల లెక్కలు స్పష్టత లేకుండా ఉన్నాయని రైతులు చెప్పారు. పైగా, రుణమాఫీకి సంబంధించిన 2.60 కోట్ల రూపాయలు ఎక్కడ జమయ్యాయో తెలియక రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

3. సొసైటీ ఎన్నికలు నిలిచిపోయి సంవత్సరాలు గడిచినా స్పందన లేకపోవడం



సంఘం ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల కొత్త కమిటీ ఏర్పడక, పాత కమిటీ చేతుల్లో పాలన నిలిచిపోయిందని రైతులు పేర్కొన్నారు. దీంతో పాలన పారదర్శకత కోల్పోయి, రైతుల సమస్యలు పెరిగాయని తెలిపారు.

4. ఎరువుల పంపిణీలో అక్రమాలు

ఎరువుల సరఫరాలో కూడా సంఘం అధికారులు అన్యాయం చేస్తున్నారని రైతులు ఆరోపించారు. గ్రామాలకు సరిపడా ఎరువులు అందకపోవడం వల్ల రైతులు ప్రత్యామ్నాయంగా అధిక ధరలకు ఎరువు కొనాల్సి వస్తోందని పేర్కొన్నారు.

5. రుణాలపై వసూలు అయ్యే వడ్డీ రేట్లు స్పష్టంగా



వెల్లడించకపోవడం పంట రుణాలపై వసూలు చేస్తున్న వడ్డీ, అదనపు రేట్ల వివరాలు రైతులకు తెలియజేయకపోవడంతో వారు నష్టపోతున్నారని తెలిపారు. నిర్ణీత 5.8% వడ్డీకి బదులు 7–32% వరకు వసూలు చేస్తున్నారని రైతులు ఆరోపించారు.

రైతులు జిల్లా కలెక్టర్‌ను వేడుకుంటూః

సంఘంలో జరుగుతున్న అవకతవకలు, లెక్కల లోపాలు, రైతులపై పడుతున్న ఆర్థిక భారం పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల రుణాలు, ఎరువుల పంపిణీ, లెక్కల వివరాలు పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం



**వర్ధన్నపేట, 24 నవంబర్ ప్రజాజ్యోతి :** మహిళా శక్తిని గౌరవిస్తూ, రాష్ట్రంలోని మహిళలకు నాణ్యమైన చీరలను అందించాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీ కార్యక్రమం వర్ధన్నపేట మండలంలో విస్తృతంగా నిర్వహించబడుతుంది.వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు, మండలంలోని వెంకట్రావు పెల్లి మరియు ల్యాబర్తి గ్రామాలలో మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్దు సత్యం, జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్న గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం మహిళల అభివృద్ధి, సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళా ఉన్నతే తెలంగాణ ప్రగతి అన్న నినాదంతో మహిళా స్వయంసహాయక సంఘాల సభ్యులకు చీరలు అందజేస్తున్నామని పేర్కొన్నారు.

## రిలయబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో దుప్పట్లు, స్వెటర్స్ పంపిణీ

- గ్రామీణ ప్రాంతాలలో సేవ చేయడం అభినదనీయం మంత్రి సీతక్క





**ఏటూర్ నాగారం నవంబర్ 24 ప్రజాజ్యోతి :** ఏటూరునాగారం మండలంలోని ఏజెన్సీ ప్రాంతంలో చింతలకుంట, గుండంగవాయి, గంటల కుంట పలు గ్రామాల ప్రజలకు హైద్రాబాద్‌కి చెందిన రిలయబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో దుప్పట్లు, స్వెటర్స్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క పాల్గొని దుప్పట్లు పంపిణీ చేశారు. ములుగు జిల్లాలో గతంలో వరదలు వచ్చినప్పుడు కూడా రిలయబుల్ ట్రస్ట్ వారు వరద ప్రభావిత ప్రాంతాల్లో సరుకులు, దుప్పట్లు పంపిణీ చేశారని ములుగు జిల్లాలో వారి సేవలు అభినందించాల్సిన విషయం అని రిలయబులు ట్రస్ట్ సంస్థ వారిని మంత్రి సీతక్క అభినందించారూ మన రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క చేసే సేవా కార్యక్రమాలు ఆదర్శంగా తీసుకునే మా రిలయబుల్ ట్రస్ట్ సంస్థ సేవా కార్యక్రమాలు చేస్తున్నామని మంత్రి సీతక్కకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీ ఎస్ , మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న,మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, జిల్లా నాయకులుఎర్రబెల్లి మనోజ్.గుడ్ల దేవేందర్.రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గద్దల నవీన్, మండల నాయకులు, వావిలాల నరసింహారావు. వావిలాల చిన్న ఎల్లయ్య. సులేమాన్. కిరణ్.గంపల శివకుమార్. పడిదల హనుమంతు. కుక్కల రాములు. అక్షిత్. గోపాల్.సాయి.పెద్ది రాజా బాబు.మధు.రాధిక.అరుణ.ఉదయ్. తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

గుండాల, నవంబర్ 24 (ప్రజా జ్యోతి):
గుండాల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో మహిళ సాధికారతకు సంకేతంగా ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ మహిళా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కార్యదర్శి మునోహర్ గ్రామ మాజీ





సర్పంచ్, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు అన్నెపర్తి యాదగిరి మాట్లాడుతూ%ౌ% ఎన్నికల హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అందించిన ప్రభుత్వం మరొక అడుగు ముందుకేసిందని, మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, దివంగత మాజీ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా కోటి మహిళలకు కోటి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని ఆయన తెలిపారు. అతను మరింతగా మాట్లాడుతూ%ౌ %ఇందిర మహిళా శక్తి చీరల ఉత్పత్తి పథకం ద్వారా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వస్త్ర పరిశ్రమ కార్మికులకు ఉపాధి లభిస్తోంది. ఈ కార్యక్రమం మహిళల ఆత్మగౌరవాన్ని మరింత పెంచుతోంది' అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘ సభ్యులు, గ్రామ మహిళలు పాల్గొని విజయవంతం చేశారు.

## పాఠశాలలకు తనిఖీ బృందాలు

తుంగతుర్తి, నవంబర్ 24, (ప్రజా జ్యోతి):
సర్కార్ పాఠశాలలపై పర్యవేక్షణ పగడ్బందీ గా ఉండాలనే సంకల్పంతో ఫ్యానెల్ బృందాలను నియమించింది. అందులో భాగంగా మండల పరిధిలోని వెలుగు పెల్లి ప్రాథమిక పాఠశాలను సోమవారం జిల్లా ఉ



పాధ్యాయ పర్యవేక్షణ బృందం తనిఖీ చేశారు. ఈ మేరకు వారు ఉదయమే పాఠశాల ప్రార్థన సమయానికి హాజరయ్యారు. అనంతరం పాఠశాలకు సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించారు. అన్ని తరగతుల మూల్యాంకన పరీక్ష పేపర్లను , విద్యార్థుల తెలుగు, ఇంగ్లీష్, గణితం నోటు పుస్తకాలను వర్క్ బుక్స్ ను పరిశీలించి విద్యార్థులకు తెలుగు ,ఇంగ్లీష్ కు సంబంధించిన పదాలు డిక్టేషన్ పెట్టారు. గణితముకు సంబంధించిన కొన్ని ప్రాబ్లమ్స్ విద్యార్థులచే చేయించారు. ఇయర్ ప్లాన్ , డైరీ, అలైన్మెంట్ మరియు లెసన్ ప్లాన్ ను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థుల బోధన అభ్యసన ప్రక్రియలను పరిశీలించారు. చివరగా మధ్యాహ్న భోజన వంటగది తో పాటు ఈరోజు మధ్యాహ్నం భోజనం మెనును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాయ పర్యవేక్షణ బృందం సభ్యులు నోడల్ అధికారి కే రమేష్, అశోక్ రెడ్డి, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## పిఎన్ఎమ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

### కరపత్రాల ఆవిష్కరణలో డబ్బికార్ మల్లేష్

మిర్యాలగూడ, నవంబర్ 24,( ప్రజాజ్యోతి ):
ప్రజానాట్యమండలి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ కోరారు. సోమవారం స్థానిక



పిఎన్ఎం కార్యాలయంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 6, 7 తేదీలలో మాడుగులపల్లిలో ప్రజానాట్యమండలి జిల్లా 8వ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజానాట్యమండలి ఎంతో కృషి చేస్తుంద న్నారు. గ్రామీణ జానపద కళలను తట్టి లేపేందుకు కళాకారులలోనిచైతన్యాన్ని పెంపొందించేందుకు పిఎన్ఎమ్ చేస్తున్న కృషి అభినందనీయంఅన్నారు. ఈ మహాసభలకు కళాకారులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, జిల్లా నాయకులు పుట్టల సైదులు, పల్ల ప్రసాదు, కుమ్మరి సైదులు, బసవ రాజు వెంకన్న,జడ వెంకటయ్య,మంద మోసు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి చీరలు మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక

### మహిళలకు చీరలు పంపిణీ చేసిన తహసిల్దార్ దయానందం

తుంగతుర్తి, నవంబర్ 24,(ప్రజా జ్యోతి):
మహిళల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసేల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి చీరలు రాష్ట్రం లోని మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని తుంగతుర్తి తహసిల్దార్ దయానందం తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని మండల మహిళ సమాఖ్య కార్యాలయంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మండల కేంద్రం చేసిన వివో 1, వివో 2, వివో 3



గ్రామ సంఘంలోని మహిళల సభ్యులకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ... రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి పథకాన్ని మహిళల పేరుతో అమలు చేస్తుండడం శుభ సూచకమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతు లు కల్పన, మరమ్మతుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండోరోజు నుంచే మహి ళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరిట ఇస్తున్నామని వివరించారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలులో మహిళల కు అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. వారి ఆర్థిక ప్రగతి తో రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే ఉద్దేశ్యంతో పథకాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూపకల్పన చేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం అశోక్ కుమార్, సీ సీ లు, వివో ఏలు, వివో బీ లు, మహిళా సంఘాల అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ

### కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
### జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెన్న మధుకర్ రెడ్డి

చివ్వేంల నవంబర్ 24(ప్రజా జ్యోతి):
చివ్వేంల మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కానుకగా ఇస్తున్న



ఇందిరమ్మ చీరలను మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటేశ్వరులుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి చీరలు మహిళాలకు పంపిణీ చేయడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆశీసులతో ఏఐసీసీ సభ్యులు,యువ నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి నాయకత్వంలో సూర్యాపేట నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా సాగుతున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి అండగా ఉండాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అండగా ఉంటుందని మహిళలు ప్రభుత్వనికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విక్రమ్,చివ్వేంల మండల కాంగ్రెస్ నాయకులు ఎల్కా నర్సిరెడ్డి,నంద్యాల సోమిరెడ్డి,కొణతం అప్పిరెడ్డి,సమ్మయ్య,వేముల చిన్న,చాంద్,బొప్పని దావీద్,కసువార్త,వి బి కె.విజయ,భవాని,పొదుపు సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అవార్డు గ్రహీతను సన్మానించిన ఎమ్మెల్యే,సబ్ కలెక్టర్

మిర్యాలగూడ, నవంబర్ 24,( ప్రజాజ్యోతి ):
మిర్యాలగూడ వాసి, ఫోటో జర్నలిస్ట్ కు జాతీయ స్థాయిలో అవార్డు రావడం అరుదైన గౌరవమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్ ), సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ లు అన్నారు. సోమవారంమిర్యాలగూడ లోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో జాతీయ స్థాయి ఉత్తమ జర్నలిస్టు అవార్డు పొందిన పుట్ల నాగేశ్వర్ రావును శాలువా, పూలదండ,



మెమోంటోలతో ఘనంగా సన్మానించిమాట్లాడారు. ఎంతో కాలంగా జర్నలిస్టు రంగంలో ఆయన చేసిన కృషికి తగిన గుర్తింపు అభించినట్లు అయింద న్నారు. అవార్డురావడంతో నాగేశ్వర్ రావుకు మరింత భాధ్యత పెరిందని, భవిష్యత్తులో ఇదే ఉత్సాహంతో పనిచేసి ఇంకనూ అవార్డులు పొందాలనికోరారు. కార్యక్రమంలో బిసి జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్,మండలవిద్యాధికారులు బాలాజీ నాయక్, వెంకన్న నాయక్,బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, బిసి సంఘం నాయకులు సిరిసాల శ్రీనివాస్, మొకుదెబ్బ సూర్యాపేట జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు రవీందర్ గౌడ్ తదతరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలను ప్రత్యేక అధికారులు ప్రతిష్టాత్మకంగా పర్యవేక్షించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**ప్రజావాణి కార్యక్రమంలో 70 ఫిర్యాదుల స్వీకరణ**

నల్గొండ నవంబర్ 24
(ప్రజా జ్యోతి ప్రతినిధి):
స్థానిక సంస్థల ఎన్నికలను మండల ప్రత్యేక అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో ( 70) మంది నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా ప్రజావాణి కార్యక్రమానికి నిర్దేశించిన సమయంలోగా తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. ఇకపై అన్ని ప్రభుత్వ కార్యాలయాలను తాను ర్యాండంగా తనిఖీ చేస్తానన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులకు మినహాయింపు ఉ ఒడదని, ఒకవేళ అత్యవసరమైతే ముందుగానే అనుమతి తీసుకోవాలని చెప్పారు. మండలాల ప్రత్యేక అధికారులు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను





ప్రత్యేకంగా తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షణ చేయాలని, అవసరమైతే ఎంపీడీవో కార్యాలయంలో కూర్చొని ఎన్నికలు సవ్యంగా జరిగేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్, ఆర్డీవోలు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. కాగా ఈ సోమవారం మొత్తం (70) ఫిర్యాదులు రాగా, జిల్లా అధికారులకు (39) రెవెన్యూ శాఖకి( 31 )వచ్చాయి. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, ఆర్డీవోలు వై.అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్మికుల బీమా పెంపు పై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు. జిల్లా కార్మిక శాఖ అధికారి, తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారులు

### వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారులకు గోల్డ్ మెడల్స్

కోదాడ టౌన్, నవంబర్ 24 (ప్రజా జ్యోతి):
రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో కోదాడకు చెందిన ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారులు ప్రథమ స్థానంలో నిలిచి సత్తా చాటారు. మూడు రోజులపాటు వరంగల్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో సూర్యాపేట జిల్లా



నుంచి ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారులు గర్ల్స్ యూత్, జూనియర్, సీనియర్ విభాగంలో 10 మంది పోటీల్లో పాల్గొనగా అందులో 63 కేజీల విభాగంలో పవిత్ర గోల్డ్ మెడల్, 69 కేజీల విభాగంలో వి. గౌరీ గోల్డ్ మెడల్ తో పాటు మిగతావారు ఓవరాల్ గా 18 మంది గోల్డ్, సిల్వర్,కాంస్య పథకాలను సాధించారు. పథకాలు సాధించిన క్రీడాకారులను స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు అసోసియేషన్ నాయకులు అభినందించి ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చిన కోచ్ పాలడుగు ఖ్యాతి, మనోజ్ కుమార్, ప్రపుల్ కుమార్ లను అభినందించారు.
ఈనెల 24 నుంచి 30 వరకు రాజస్థాన్ లోని బికానిర్ లో జరిగే ఖేలో ఇండియా యూనివర్సిటీ 2025 క్రీడలకు అదేవిధంగా డిసెంబర్ 1 నుంచి 5 వరకు కేరళ త్రిశూల్ లో జరిగే అశ్విత ఖేలో ఇండియా సౌత్ జోన్ పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుంచి టెక్నికల్ అఫీషియల్ గా కోచ్ పాలడుగు ఖ్యాతి నియామకం అయ్యారు.

## మహిళలకు రక్షణ కల్పించడం లో పాలకులు విఫలం

### యూ టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి

మిర్యాలగూడ, నవంబర్ 24,
( ప్రజాజ్యోతి ):
మహిళలకు విద్యార్థినిలకు రక్షణ కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి అన్నారు. ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక యుటిఎఫ్ భవనంలో ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్ ప్రసన్న ఆధ్వర్యంలో మహిళా సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో విద్యార్థినీలు, మహిళలపై హత్యలు అఘాయిత్యాలు, లైంగిక వేధింపులు రోజురోజుకు విపరీతంగాపెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని చట్టాలు చేసినా హింస ఆగటం లేదన్నారు. సమాజంలో విద్యార్థుల పాత్ర చాలా గొప్పదన్నారు. ఆడవారు వంటింటి కుందేలు కాదని సమాజంలో సగభాగంగా అన్ని రంగాల్లోనూ మగవారితో సమానంగా రాణిస్తున్నారన్నారు. అయినప్పటికీ నేటికీ




సమాజం ఆడవారిని బానిసల్లాగా చూడటం దుర్మార్గమన్నారు. ఈ సమాజంలో మహిళలపై జరిగే దాడులకు, విద్యార్థులపై జరిగే లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ నూతన గర్ల్స్ కమిటీ పని చేయాలని అన్నారు. విద్యార్థులు అధ్యయనం పోరాటంతో ముందుకు సాగాలని ఎంతోమంది విద్యార్థుల త్యాగాలు, పోరాటం ఫలితంగా నిర్భయ చట్టాలు వచ్చినా మహిళ లకు రక్షణ కల్పించడంలో పాలకులు ఘోరంగా విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత విద్యార్థులు మాదకద్రవ్యాలకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకుంటే ఉన్నత స్థానాలకు ఎదిగవచ్చని అన్నారు. అప్పుడే సమాజంలో విద్యార్థులపై మహిళలపై దాడులు దౌర్జన్యాలు తగ్గుతాయని అన్నారు. ముఖ్యంగా పోలీసు వారు షీ,టీమ్ లను అన్నీ జూనియర్ కళాశాలలో,పాఠశాలలో అవగాహన సదస్సు లాంటివి పెట్టి విద్యార్థుల్లో చైతన్యాన్ని నింపాలని కోరారు. ఈసమావేశంలో ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవి నాయక్, తాప్రా సంఘం జిల్లా అధ్యక్షుడు నూకల జగదీష్ చంద్ర, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మల్లు గౌతమ్ రెడ్డి, మూడవత్ జగన్ నాయక్ ధీరవత్ వీరన్న నాయక్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ సభ్యులు బన్నీ,వెంకటేష్, సుభాని,మమత,కీర్తన,ప్రసన్న, కావ్య,అంజలి, హసీనా పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల ఇంటర్వ్యూ వాయిదా

### - సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

మిర్యాలగూడ, నవంబర్ 24,( ప్రజాజ్యోతి ): రేషన్ డీలర్ల ఎంపిక కోసం మంగళవారం(నేడు) జరగనున్న ఇంటర్వ్యూలు వాయిదా వేస్తున్నట్లు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ సోమవారం తెలిపారు. అడవిదేవులపల్లి మండలంలోని బాల్నేపల్లి, మిర్యాలగూడ మండలంలోని చింతపల్లి రేషన్ దుకాణాల నిర్వహణ కోసం డీలర్ల ఎంపిక ప్రక్రియ చేపట్టారు. దీనిలో భాగంగా ఈనెల 22న రాత పరీక్ష నిర్వహించి, 25వ తారీఖున ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు ముందుగా తెలిపినప్పటికీ, ప్రభుత్వం అత్యవసరంగా స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియ ప్రారంభించాలంటూ ఆదేశించడం, పరిపాలన పరమైన అంశాల దృశ్య వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. తదుపరి తేదీని త్వరలో ప్రకటిస్తామన్నారు.

# ఇనాయతు నగర్‌లో చీరల పంపిణి



**కమ్మర్‌పల్లి నవంబర్ 24,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండల ఇనాయత్ నగర లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మహిళలకు చీరలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇందిరా మహిళా శక్తి పేరుతో నాణ్యమైన చీరలను అందిస్తుందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పంచిన చీరల నాణ్యతతో పోలిస్తే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న చీరలు నాణ్యతతో కూడినవని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చీరలు పంపిణీ చేస్తుంది అని చెప్పినప్పటి నుండి ప్రశాంత్ రెడ్డి ఎలక్షన్లు వస్తున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం చీరలు పంచుతుంది అని మాట్లాడుతున్నాడని, కానీ చీరలు పంచుదామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా గాంధీ గారి జయంతి నుండి ప్రారంభించిందని, ఎన్నికల షెడ్యూల్ మూలంగా కొంచెం ఆలస్యమైంది ఈ కార్యక్రమంలో కమ్మరపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుంకెట రవి ,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తిప్పిరెడ్డి శ్రీను రాములు నాయక్ సుతారి రమేష్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# చీఫ్ వార్డెన్‌గా ప్రొఫెసర్ రవీందర్ రెడ్డి నియమకం



**నిజామాబాద్ రూరల్: నవంబర్, 24 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ విశ్వవిద్యాలయంలో అర్థశాస్త్ర విభాగం ప్రొ. కె. రవీందర్ రెడ్డిని చీఫ్ వార్డెన్ గా వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ టి.యాదగిరిరావు ఆదేశాలమేరకు రిజిస్ట్రార్ ప్రో ఎం యాదగిరి నియామకపు ఉత్తర్వులు అందించారు. అర్థశాస్త్ర విభాగంలో 17 సంవత్సరాల బోధన మరియు పరిశోధన అనుభవం కలిగిన ఆచార్య కే రవీందర్ రెడ్డి తెలంగాణవిశ్వవిద్యాలయంలో గతం లో చీఫ్ వార్డన్ గా, ఎన్ ఎస్ ఎస్ కో-ఆర్డినేటర్ గా అనేక అడ్మినిస్ట్రేటివ్ బాధ్యతలతో పాటు అర్థశాస్త్ర విభాగం హెడ్ గా చైర్మన్ బిఓఎస్ గా అకాడమిక్ పదవులు సమర్థవంతంగా నిర్వహించినారు. ప్రస్తుతం సోషల్ సైన్సెస్ డీన్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తన పై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పజెప్పినందుకు వైస్ ఛాన్సర్ మరియు రిజిస్ట్రార్ గార్ల కు తోటి అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ ఈ బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తానని హామీ ఇచ్చారు.

# ప్రజల సమస్యలు
## పరిష్కరిస్తూ వారికి దగ్గరవడమే పోలీసుల లక్ష్యం

– నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య






**నిజామాబాద్ రూరల్: నవంబర్, 24 (ప్రజా జ్యోతి)** నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో లిపోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 32 మంది ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము తెలియజేశారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేసిన రూరల్ ఎమ్మెల్యే



**ధర్పల్లి: నవంబర్/ 24 ( ప్రజా జ్యోతి)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి లబ్దిదారులకు డ్రా పద్ధతిన 48 ఇండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన రెండు పడకల ఇండ్లను పూర్తి చేసి లబ్దిదారులకి ఇవ్వలేక కాలయాపన చేసి లబ్ధి దారులను నిండా ముంచిందని అన్నారు. ఇపుడు ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసి రెండు పడకల గదుల ఇండ్లను పంపిణీ చేస్తున్నామని అన్నారు ప్రతి మనిషికి ఇలు కట్టుకోవాలని ఎన్నో ఏండ్ల కల కలగానే మిగిలిపోకుండా లబ్ధి దారుల కల నెరవేర్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా కోసం ఎన్నో పథకాలను ప్రారంభిస్తూ ముందుకు వెలుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టిందనీ అందులో భాగంగానే లబ్ధి దారులకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డ్స్ లను పంపిణీ చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు, నిజాంబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, చెలిమెల నరసయ్య, సొసైటీ చైర్మన్ లు చిన్నారెడ్డి, జనార్దన్ రెడ్డి, సుభాష్, సురేందర్ గౌడ్, బొక్కల బాలయ్య, జెసిబి సీను, ఎమ్మార్వో శాంత, ఎంపీడీవో లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



### నర్సాపూర్ గ్రామాలలో
# ఇందిరమ్మ చీరల పంపిణి



**కమ్మర్‌పల్లి నవంబర్ 24,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండలం లోని నర్సాపూర్ గ్రామము లోని గ్రామ సమాఖ్య భవనం లో సోమవారం రోజున ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించరు. ఇంటిఇంటికి తిరుగుతూ మహిళ లకు చీరలు పంపిణి చేసినట్లు సీసీ పిర్యా నాయక్ తెలిపారు.విఓఏ సరిత, సిబ్బంది ఉన్నారు.

### అర్అర్‌నగర్‌లో
# ఇందిరమ్మ చీరల పంపిణి




**కమ్మర్‌పల్లి నవంబర్ 24,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండలం రాజరాజేశ్వర్ నగర్ లో సోమవారం రోజున ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేసినట్టు సీసీ నవీన్ తెలిపారు. మహిళా సంఘాల సభ్యులందరికీ చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ రాఘవేంద్ర,కాంగ్రెస్ పార్టీ నాయకులు తైద సాయన్న. ఉంగురాల సాయన్న. ఐలాపురం నర్సయ్య. గోస్కులా సాయన్న గ్రామ మహిళా అధ్యక్షురాలు లోక హర్షిత ఉపాధ్యక్షురాలు కొత్తపల్లి దీపారాణి. కార్యదర్శి గురిజాల రేఖ. కోశాధికారి తైద సంధ్య. సహకార్యదర్శి వెల్మల లక్ష్మి విఓఏ సత్యగంగు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి
# భూమి పూజ చేసిన జిల్లా కలెక్టర్

– ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 24. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలం బొప్పాస్‌పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారుడు నిర్మించుకుంటున్న ఇంటినిర్మాణానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సోమవారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన గృహలక్ష్మి%–%ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు స్వంత గృహాల కల నెరవేరుతున్నదని తెలిపారు. లబ్ధిదారులందరికీ నాణ్యమైన ఇళ్లు నిర్మించబడేలా అధికారులు పర్యవేక్షణ సాగించాలని ఆదేశించారు. గ్రామంలో సామాజిక వసతుల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లబ్దిదారుడు భూమిపూజ అనంతరం పనులు వేగవంతంగా ప్రారంభించి త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. భూమిపూజ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఎమ్మార్వో సువర్ణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు రాష్ట్ర
## మహిళా విభాగం ఉపాధ్యక్షురాలుగా భాజ లలిత



**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 24. (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహిళా విభాగం ఉపాధ్యక్షురాలుగా కామారెడ్డికి చెందిన భాజలలితను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు నాయకులతో కలిసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని, సంఘాన్ని బలోపేతం చేస్తూ పదవికి న్యాయం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజు, దీనికి జిల్లా గౌరవ అధ్యక్షులు మామిండ్ల అంజయ్య, రాష్ట్ర సెక్రటరీ నీలం నర్సింలు పటేల్, మాజీ సర్పంచ్ ముల్క రాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆకుల సత్యనారాయణ పటేల్, రాష్ట్ర సెక్రటరీగా ఇందూరి తిరుపతి పటేల్, ఎక్స్ మాజీ జెడ్పిటిసి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

### డోంగ్లి గ్రామంలో
# అక్రమ ఇసుకపై చర్యలు 25న వేలం పాట

**జుక్కల్ ఆర్సి నవంబర్ 24 ప్రజా జ్యోతి** సబ్-కలెక్టర్ బాన్సువాడ ఆదేశాల మేరకు డోంగ్లి మండలంలో అక్రమ ఇసుక రవాణాపై అధికారులు చర్యలు చేపట్టారు. డోంగ్లి గ్రామ శివారులో 22.11.2025 తేదీ రాత్రి 12 గంటల సమయంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు టిప్పర్లను గుర్తించిన మద్నూర్ పోలీసులు వెంటాడి డోంగ్లి%–%మొఘ రోడ్ మధ్య అడ్డుకున్నారు. అనంతరం రెండు టిప్పర్లలో ఉన్న ఇసుకను డోంగ్లి మొగ రోడ్ మధ్య శివారులో కాళీ చేసి పారిపోయారు అదే తేదీ ఉదయం 10 గంటలకు డోంగ్లి మండల గిర్దావర్ సాయిబాబా సీజ్ చేశారు. అలాగే డోంగ్లి గ్రామ శివారులో అక్రమంగా నిల్వ చేసిన మరో 20 ట్రాక్టర్ల ఇసుకను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ సీజ్ చేసిన మొత్తం ఇసుకను 25.11.2025 తేదీన డోంగ్లి ఇసుక డంపుల వద్ద వేలం పాట ద్వారా అమ్మకానికి ఉంచనున్నట్లు అధికారులు ప్రకటించారు.ఆసక్తి గల వ్యక్తులు 25.11.2025 ఉదయం 11:30 గంటలకు డోంగ్లి ఇసుక డంపుల వద్ద నిర్వహించే వేలం పాటలో పాల్గొనవచ్చని సూచించారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

– ఆర్థిక ప్రగతిలో మహిళలు కీలకం
– మహిళల ఆర్థిక ఉన్నతితో రాష్ట్ర ప్రగతి సాధ్యం
– రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ






**దోమకొండ నవంబర్ 24 (ప్రజా జ్యోతి)** దోమకొండ మండల కేంద్రంలో "మహిళా ఉన్నతి%ా% తెలంగాణ ప్రగతి" కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ మహిళలకు చీరలు అందజేస్తూ మహిళల ఆర్థిక, సామాజిక ప్రగతి రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది అని తెలిపారు. మహిళ శక్తి తెలంగాణ శక్తి అభివృద్ధి యాత్రలో మహిళలకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి

– మండలంలో మెజార్టీ స్థానాలు బిఆర్ఎస్ కైవసం కావాలి
– బిఆర్ఎస్ ఉమ్మడి మద్నూర్ మండల కార్యకర్త సమావేశంలో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే




**జుక్కల్ ఆర్సి నవంబర్ 24 ప్రజా జ్యోతి** తెలంగాణ స్థానిక ఎన్నికల సందర్భంగా కార్యకర్తల ను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే మాట్లాడుతూ వచ్చే స్థానిక ఎన్నికల్లో ప్రతి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టబడి మనము సర్పంచ్ పదవి ని కైవసం చేసుకోవాలిేత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మాయమాటలు అబద్ద హామీలు చెప్పి ప్రజలను మోసం చేసింది అని అయన అన్నారు. గత ప్రభుత్వం కెసిఆర్ ప్రతి రైతు కు గుర్తించి టైం కు రైతు బంధు వేసి ఆదుకునేవారు. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతులకు ఇప్పుడు రైతు బంధు లేకుండా పోయింది. అని ఆయన అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం %–% తెలంగాణ అభివృద్ధికి బాటలు వేసిన దశాబ్దంతెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటి పదేళ్లలో కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను మాత్రమే కాదు, రాష్ట్ర పునర్నిర్మాణానికి అవసరమైన పునాది పనులను కూడా పెట్టారు. అభివృద్ధిని స్పష్టంగా ప్రజలు చూసేలా చేసిన కొన్ని ముఖ్యమైన అంశాలు ఇవి:1. నీళ్లు %–% పళ్ళెంలో పెట్టిన వరం కాళేశ్వరం వంటి భారీ సాగునీటి ప్రాజెక్టులు రైతుల ఎండిపోయిన పొలాలకు జీవం పోశాయి. అని అలాగే మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగు నీళ్ళు చేరాయి. గ్రామాల నుండి పట్టణాల వరకు నీళ్ళ సమస్య తీవ్రంగా తగ్గింది. అని అన్నారు.రైతు సంక్షేమం %–% దేశానికి ఆదర్శం రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలు రైతు కుటుంబాలకు భరోసా ఇచ్చాయి. పంట కొనుగోలు కేంద్రాలు, పంట సపోర్ట్ ప్రైస్ వంటి చర్యలు రైతుల ఆర్థిక భారాన్ని తగ్గించాయి. అని అన్నారు. 3. విద్య %–% వైద్యం %–% వెలుగు పట్టిన సేవలు ప్రభుత్వ పాఠశాలలు, దవాఖానాలు, బస్తీ దవాఖానాలు ప్రజలకు మరింత చేరువయ్యాయి.కేసీఆర్ కిట్స్, కే.సి.ఆర్ న్యూట్రిషన్ కిట్స్ వంటి కార్యక్రమాలు మహిళలు%–%పిల్లల ఆరోగ్యం కోసం బలమైన పునాదివేసాయి.4. గ్రామాలు %–% పట్టణాలు మారిపోయిన రూపం పంచాయతీ రాజ్ సంస్కరణలు, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి వంటి కార్యక్రమాలు శుభ్రత, పారిశుద్ధ్యం, రోడ్లు, స్ట్రీట్ లైట్స్, పచ్చదనం వంటి మౌలిక వసతులను బలపరిచాయి. తెలంగాణలో గ్రామాలు దేశానికి ఆదర్శంగా నిలిచే స్థాయికి చేరాయి. తన అభిప్రాయం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ %–% హామీలు ఎక్కువ, అమలు తక్కువ తెలంగాణ ప్రజలు మార్పు కోసం ఓటు వేసినా, ఇప్పుడు పెరుగుతున్న అసంతృప్తి కారణాలు ఇవి:

**1.ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు** కాకపోవడం ఎన్నికల సమయంలో చేసిన అనేక హామీలకు అమలు కాలేదు లేదా ఆలస్యం అవుతోంది. రైతులకు, మహిళలకు, విద్యార్థులకు వాగ్దానాలు చేసిన పథకాలు స్పష్టత లేకుండా పోయాయి.

**2. ధరలు – పన్నులు** భారంగా మారిన జీవనం విద్యుత్, పెట్రోల్, గ్యాస్, పన్నులు%ా% ఈరోజు ప్రతి కుటుంబం ఖర్చులు పెరిగిపోయాయని ప్రజలు అనుభవిస్తున్నారు. జీవన వ్యయం పెరిగినా, ఉపశమన చర్యలు కనబడకపోవడంపై అసంతృప్తి ఉంది.

**3. అభివృద్ధి మందగించడం**
గతంలో వేగంగా సాగిన పనులు ఇప్పుడు నెమ్మదించడం ప్రజలు గమనిస్తున్న అంశం. నీటిపారుదల, రోడ్లు, స్మార్ట్ పట్టణ పనులు ఇంకా అనేక రంగాల్లో ఆలస్యాలు ప్రజల్లో సందేహాలు పెంచుతున్నాయి.

**4. పరిపాలనలో గందరగోళం"**
నిర్ణయాలు ఆలస్యమవడం, శాఖలు సక్రమంగా పనిచేయకపోవడం, అనుభవం లేని పాలన వల్ల సమస్యలు ఎక్కువయ్యాయని ప్రజలు భావిస్తున్నారూ.

**ప్రజలు ఏమి కోరుకుంటున్నారు?**
ప్రజలకు రాజకీయాలు కాదు ం స్పష్టమైన అభివృద్ధి, భరోసా ఇచ్చే నాయకత్వం, మాట నిలబెట్టిన పాలన కావాలి. కేసీఆర్ ప్రభుత్వం చేసిన పనులను ప్రజలు నేరుగా అనుభవించినా, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో అభివృద్ధి ఆగిపోయిందనే భావన పెరుగుతోంది.

# రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో కలిగి ఉండాలి



**రాయికోడ్ నవంబర్ 24 (ప్రజా జ్యోతి)** రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో కలిగి ఉండాలని,లేనియెడల చట్టారీత్యా చర్యలు తప్పవని సిఐ జక్కుల హనుమంతు అన్నారు. రాయికోడ్ మండల స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో సోమవారం రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రౌడీ షీటర్లు అల్లర్లు,అలజడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.చెడు నడత కలిగిన రౌడీ షీటర్లపై పోలీసు నిఘా ఉంటుందన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు.రౌడీ షీటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ సంబంధిత స్టేషన్లలో సంతకాలు చేస్తూ ఉండాలన్నారు.బయట ప్రాంతాలకు వెళ్లే సమయంలో స్టేషన్ అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.రౌడీ షీటర్ల కదలికలపై ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేస్తామన్నారు.రౌడీ షీటర్లకు బయట వ్యక్తులు ఎవరైనా సహకరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై చైతన్య కిరణ్, పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం

– నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డి





**పెద్ద శంకరంపేట్ ప్రజాజ్యోతి** భారతీయ జనతా పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యం అవుతుందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డి అన్నారు.. సోమవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విట్టల్. పేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు బిజెపి పార్టీలో చేరారు.. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతుందన్నారు.. ఇటీవల బీహార్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఎన్డీఏ కూటమికి ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించారని పేర్కొన్నారు.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బిజెపి పార్టీ అభ్యర్థులు గెలుపొందేలా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలి అన్నారు.. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విట్టల్.. పేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్.. మండల ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ.. బీజేవైఎం అధ్యక్షుడు బుగుడాల కృష్ణ.. నాయకులు చందుపట్ల అనిల్.. రహీం ధ్రువ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## ఆకోల నాందేడ్ జాతీయ రహదారి
# ఇరుపక్కల ఉన్న గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– ప్రమాదాలకు నిలయంగా మారుతున్న రోడ్లు – సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి



**కల్హేర్. 24.నవంబర్. ప్రజాజ్యోతి.** సంగారెడ్డి జిల్లాలోని అకోలాబి నాందేడ్ జాతీయ రహదారికి 161.ఇరుపక్కల ఉన్న కల్హే ర్. నిజాంపేట్ మండలంలో ఉన్న హైవే పక్కన ఉన్న గ్రామ ప్రజలు హైవే గుండా వెళ్ళినపుడు జాగ్రత్తగా ఉండాలి, పెట్రోల్ అని, దగ్గర ఉంది అని సర్వీస్ రోడ్ వెంబడి గానీ , మెయిన్ రోడ్ మీద గానీ రాంగ్ రూట్ లో వెళ్లకూడదు ఎదురుగా వచ్చేవాటితో ప్రమాదాలు జరుగుతాయి మరియు ఏదైనా జరిగినా రాంగ్ రూట్ పోయే వారిది. తప్పు గా నిరూపణ అవుతుంది .రోడ్ దాటుతున్నపుడు వాహనాలుట స్పీడ్ఊ వేగంగా వస్తాయి జాగ్రత్తగా అటు ఇటు చూసుకుంటూ దాటాలి.. అలాగే ప్రత్యేకంగా జాతీయ రహదారి సారీస్ రోడ్లపై వ్యవసాయదారులు తమ వరి కుప్పలను ఆరబెట్టడం వంటివి చేయకూడదు. గత వారం రోజుల క్రితం నిజాంపేట్. బాచేపల్లి. వారం రోజుల క్రితం అల్లాదుర్గ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన యదార్థ సంఘటన రాత్రి సమయంలో ఆటో డ్రైవర్ ఆరబోసిన వరికుప్పలు కనిపించకపోవడం వలన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం జరిగింది . జరిగిన సంఘటనకు బాధ్యులెవరు బాధితులు ఎవరు అన్ని తెలిసి చేసిన తప్పు ఎవరిది కావున ఎవరి ప్రాణాలకు హాని జరగకుండా ఉండాలంటే వరికుప్పలను తమ పొలాలలోనే ఆరబోసుకొని రైతులు అమ్ముకోవాలని తెలిపారు. వరికుప్పలను జాతియ రహదారులపై ఆరబెట్టకపోవడం మంచికాదని. వరి కుప్పలు ఎండబోసిన వారిపై కూడా చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలుపడం జరిగింది.

## కోనో కార్పస్ మొక్కలు
# తొలగించి, పూల మొక్కలు నాటండి

– మున్సిపల్ కమిషనర్‌కు నగర అభివృద్ధి కమిటీ సభ్యుల వినతి




**అందోలు, నవంబర్24, (ప్రజాజ్యోతి)** జోగిపేట పట్టణ ప్రజల ఆరోగ్యానికి విఘాతం కలిగించేలా రోడ్డు మధ్యలో ఉన్న కోనో కార్పస్ మొక్కలు తొలగించి పూల మొక్కలు పెంచాలని కోరుతూ పట్టణ మున్సిపల్ కమిషనర్ కు నగర అభివృద్ధి కమిటీ సభ్యులు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. జోగిపేట పట్టణంలో రహదారికి మధ్యలో ఏర్పాటు చేసిన రహదారి విభాగిని లో కోనో కార్పస్ మొక్కలు ఉన్నాయని, వాటిని పెరగనియ్యడం ద్వారా ప్రజలకు శ్వాస కోశ వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉందన్నారు. పట్టణ ప్రజలతోపాటు వివిధ పనులు చక్కదిద్దుకునేందుకు పట్టణానికి వచ్చే పరిసర గ్రామాల ప్రజలు ఆరోగ్య పరమైన ఇబ్బందులకు గురి అయ్యే అవకాశం ఉన్నందున ఇదే అంశాన్ని పట్టణ మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. రహదారి మధ్యలో ఉన్న కోనో కార్పస్ మొక్కలను తొలగించి వాటి స్థానంలో పూల మొక్కలు ఏర్పాటు చేసి నగర అందాలను ఇనుమడింప చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అభివృద్ధి సభ్యులు కమిటీ సభ్యులు ఆకుల నరేష్, వీరేశం, పవన్, వెంకటరమణ శివశంకర్, పాపయ్య, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత
# పాఠశాలకు జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి

**రాయపోల్, నవంబర్ 24( ప్రజా జ్యోతి):-** ఈ నెల 19, 20, 21 తేదీల్లో సిద్దిపేట జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్‌లో జిల్లా స్థాయి ఇన్‌స్పైర్, బాల వైజ్ఞానిక ప్రదర్శన ఘనంగా నిర్వహించగా.. అందులో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోల్ (హైస్కూల్) జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకుని రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. ‘వ్యర్థ పదార్థాల నిర్వహణ, ప్లాస్టిక్ ప్రత్యామ్నాయాలు’ అనే అంశంపై బయోసైన్స్ గైడ్ టీచర్స్ కే స్వాతి, వై హరీష్ ఆధ్వర్యంలో తొమ్మిదో తరగతి విద్యార్థులు నిశాంత్ రెడ్డి, చరణ్ ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిట్ అందరి మన్ననలు పొంది.. రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. ఇందులో భాగమైన విద్యార్థులు, ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలుపుతూ రాష్ట్రస్థాయిలో కూడా మంచి ప్రదర్శన ఇవ్వాలని పాఠశాల అధ్యాపకులు పేర్కొన్నారు.




# మహిళల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

– ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు





**కొండాపూర్ ప్రజాజ్యోతి** మహిళల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని సంగారెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు అన్నారు. సోమవారం తాసిల్దార్ అశోక్, ఎంపీడీవో సౌమ్య తో కలిసి కొండాపూర్,అలియాబాద్, హరిదాస్పూర్, గంగారం గ్రామాలలో మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రభు మాట్లాడుతూ ప్రభుత్వం.. మహిళల ఐక్యతకు చిహ్నంగా నాణ్యమైన చీరలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉండాలని ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలందిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామన్నారు. మహిళలు అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, జనరల్ సెక్రెటరీ నర్సింలు, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, సొసైటీ చైర్మన్ మాణిక్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు, మహిళలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# మెరుగైన సేవలకు సమన్వయం అవసరం



**సిద్దిపేట , నవంబర్ 24 , (ప్రజాజ్యోతి) :** జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కె.హైమావతి ఆదేశించారు.సోమవారం ఉదయం ఐడీఓసీ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు జిల్లాలో వచ్చే నాలుగు రోజుల్లో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, రైతులకు ముందస్తు జాగ్రత్తలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా ఉండేందుకు అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయా లేదా వెంటనే పరిశీలించాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా శంకుస్థాపన ,వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు జరిగే అవకాశమున్నందున , ఏర్పాట్లను ముందుగానే పూర్తి స్థాయిలో చేపట్టాలని కలెక్టర్ సూచించారు.ఇప్పటికే కేటాయించిన స్థలాల్లో అంగన్వాడీ ,గ్రామపంచాయితీ భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియను వెంటనే ప్రారంభించి అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు.

# బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటాం

– సిద్ధిపేట జిల్లా కబడ్డీ అధ్యక్షుడు ఎన్ సంతోష్



**గజ్వేల్ నవంబర్ 24 (ప్రజా జ్యోతి):** గజ్వేల్ టౌన్ బిఆర్ఎస్ పార్టీ మహిళా టీం ప్రధా న కార్యదర్శి రజియా బేగం భర్త మొహమ్మద్ ఆజం దురదృష్టవశాత్తు కొన్ని రోజుల క్రితం మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న తాజా మాజీ మునిసిపల్ చైర్మన్ ఎన్ సి. రాజమౌలి రజియా ని పరామర్శించడంతో పాటు ఆర్థిక సహాయం అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆటో నడుపుకునే అన్నలకు రోజువారీ కూలీ కి ఇబ్బందులు ఎదురు కొంటున్నారు.ఆర్థిక ఇబ్బందులు ఉండడంచే రజియా కుమారుడు అయినా కరీం గజ్వేల్ ఆటో యూనియన్ మెంబర్ తో పాటు బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్త అవడంచే కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సి సంతోష్ ఆర్థిక సహాయం అందించి తన తొడ్పాటు ఎప్పటికి ఉంటుందని తెలియజేసారు. ఈ సందర్భంగా కరీం మాట్లాడుతూ కష్టపడే ప్రతి కార్యకర్తను ఎన్ సి కుటుంబం మొదటి నుండి కూడా కంటికి రెప్పలా కాపాడుకుంటారని ఈక్లిష్ట సమయంలో మా కుటుంబానికి అండగా ఉండి రూ.10,000/- వేల రూపాయల ఆర్థిక సహాయం చేసినందుకు ధన్యవాదములు తెలియజేసారు. వారి తో పాటు బిఆర్ఎస్ నాయకులు దుర్గా ప్రసాద్, శివకుమార్ ఎఫ్ ఎఫ్ యూ సభ్యులు అరీఫ్ సంతోష్ తదితరులు ఉన్నారు.

## రామకోటి రామరాజు
# ఆధ్యాత్మిక కళా నైపుణ్యం అమోఘం

– ప్రతి సంవత్సరం సాయిబాబా చిత్రం అందించడం అభినందనీయం
– గజ్వేల్ శ్రీ సత్యసాయి బాబా భక్త బృందం





**రాయపోల్ నవంబర్ 24 ప్రజా జ్యోతి** గత 30 సంవత్సరాలనుండి ఆధ్యాత్మిక రంగంలోనూ, కళా రంగంలోనూ విశేష సేవలు అందిస్తూ తనదైన ముద్ర వేసుకున్న అపర రామదాసుగా కీర్తించబడ్డ సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు. సాయిబాబా వారి 100వ జయంతికి కర్బుజా కాయ మీద అద్భుత సాయిబాబా చిత్రాన్ని రూపొందించి మందిరానికి అందించిన సందర్భంగా సోమవారం నాడు సత్యసాయి మందిరం వాళ్ళు రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం బాబా వారి చిత్రాన్ని వినూతంగా చిత్రించి భక్తితో అందించడం అయన భక్తికి నిదర్శనం అన్నారు. ఎన్నో రకాల సాయిబాబా చిత్రాలను చిత్రించి అందరి అభినందనలు అందుకోవడం రామకోటి రామరాజుకే దక్కిందన్నారు. బియ్యంతోనూ, నానాలతోనూ, అవాలతోను, పప్పులతోనూ, సునేరుతోనూ, చెంమ్కిలతోనూ ఈ సంవత్సరం కార్బుజా కాయ మీద చిత్రించి అందించి నిశ్వార్థ భక్తిని చాటుకున్నారు. ఇంతటి కళాకారుణ్ణి సన్మానించడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు దేశపతి శంకర్ శర్మ, కన్వీనర్ చెలిమేటి వేంకటేశం, కల్లూరి రాములు, జగ్గారి శ్రీహరి, శ్రీనివాస్, నర్సింగరావు, గంగిశెట్టి సుధాకర్, గంగిశెట్టి గిరిధర్, రాయరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ కుస్తీ పోటీలలో
### సత్తా చాటిన నా”ఖేడ్ మైనారిటీ బాలుర గురుకుల విద్యార్థులు




**నారాయణఖేడ్ నవంబర్ 24 ప్రజాజ్యోతి** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణం లోని మైనారిటీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎస్ కుస్తీ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపరిచారు. వీరు గత రెండు రోజులుగా హైదరాబాద్ లోని జి హెచ్ యం సి రెడ్ హిల్స్ మైదానంలో జరిగినటువంటి కుస్తీ పోటీలలో మంచి ప్రతిభ కనపరచి మూడు బహుమతులు కైవసం చేసుకున్నారు. అందులో ఒకరు చాంద్ సబ్ సిల్వర్ మెడల్, ఇర్ఫాన్, రహమాన్ బ్రోన్జ్ మెడల్స్ సాధించడం జరిగింది. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రాములు పాఠశాల కో–ఆర్డినేటర్ జాకీర్, సంజీవ నాయక్ వ్యాయామ ఉపాధ్యాయులు అజీజ్, సంతోష్ మరియు పాఠశాల సిబ్బంది వీరిని శాలువతో సత్కరించి అభినందించారు.

## గౌరవెల్లి సహా తెలంగాణ ప్రాజెక్టులకు
# త్వరగా అనుమతులు ఇవ్వండి

కేంద్ర అటవీ, పర్యావరణ శాఖల కార్యదర్శిని కలిసిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, నవంబర్ 24 (ప్రజాజ్యోతి):** తెలంగాణలో గౌరవెల్లి సహా ఇతర ఇరిగేషన్ ప్రాజెక్టులకు త్వరగా పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర అటవీ, పర్యావరణ శాఖల కార్యదర్శి తన్మయికుమార్‌ను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. సెక్రెటరీ కోఆర్డినేషన్ డా.గౌరవ్ ఉప్పల్‌తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ఢిల్లీలో తన్మయికుమార్‌ను కలిశారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న నీటిపారుదల ప్రాజెక్టులు, వాటికి సంబంధించిన అనుమతులపై చర్చించారు. సుప్రీంకోర్టు ధర్మాసనం మే 2025లో ఇచ్చిన ‘వనశక్తి’ తీర్పును ఇటీవల వెనక్కి తీసుకుందని దీనిపై న్యాయసలహా తీసుకొని అనుమతుల మంజూరు చేస్తామని తన్మయికుమార్ చెప్పినట్టు మంత్రి వివరించారు. ప్రాజెక్టులకు త్వరగా అనుమతులు మంజూరు చేస్తే.. ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందించే అవకాశాలు పెరుగుతాయని కార్యదర్శికి వివరించినట్టు మంత్రి తెలిపారు. కేంద్రమంత్రి భూపేందర్ యాదవ్ విదేశాల్లో ఉన్న కారణంగా తన్మయికుమార్‌ను కలిసి ప్రాజెక్టుల అనుమతుల గురించి చర్చించినట్టు చెప్పారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టిన పోలీసులు

– మూల మలుపుల వద్ద చెట్ల పొదలు తొలగింపు
– హుస్నాబాద్ ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి








**హుస్నాబాద్, నవంబర్ 24 (ప్రజా జ్యోతి):** రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు మీదకి వచ్చిన చెట్లను తొలగింపు చర్యలు చేపడుతున్నట్టు హుస్నాబాద్ ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి తెలిపారు. సోమవారం, మండలంలోని పోతారం(ఎస్) – మీర్జాపూర్ రోడ్డులో రోడ్డు మార్గానికి అడ్డుగా, ప్రమాదకరంగా పెరిగిన చెట్లను ట్రాక్టర్, పోలీస్ సిబ్బంది సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రోడ్డు పక్కన పెరిగిన చెట్లు గుబురుగా తయారై, ఎదురుగా వచ్చే వాహనాలు వాహనదారులకు కనిపించకపోవడం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ ప్రమాదాల తీవ్రత అధికమైతే మృత్యువాత పడుతున్నారు. వాహనం నడిపే సమయంలో మద్యం సేవించకూడదు అన్నారు. ఆటోల్లో ప్రయాణికులను పరిమితికి మించి తరలించకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మొగిలినాయక్, కానిస్టేబులు సంపత్ తోపాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కడ్తాల్ గ్రామంలో దొంగల బీభత్సం



**సోన్, నవంబర్ 24(ప్రజాజ్యోతి) :** సోన్ మండలం కడ్తాల్ గ్రామంలో ముగ్గురు ఇళ్లలోకి దొంగలు చొరబడి నగదు, వస్తువులు, డబ్బులు అపహరించారు. ఎస్సీ కాలనీలోని కార పాకాల మోహన్, గడ్డుంద నర్సవ్వ, పగడపు శ్రీకాంత్ వీరు లేని సమయం చూసి వీరి ఇండ్లకు తాళాలు వేసిన వి టార్గెట్ చేసి ఇళ్ల తాళాలు పగలగొట్టి దొంగలు దోపిడీకి పాల్పడ్డారు. ఆదివారం తెల్లవారుజామున ఈ విషయం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు విచారణ చేపట్టారు. దొంగలు కాలనీలోని మరికొన్ని ఇండ్ల తలుపులకు గడియలు పెట్టి అక్కడి నుండి పారిపోయారు.

## ఆధార్ సేవలు మరింత వేగం!సులభం!



**మంచిర్యాలరూరల్ నవంబర్ 24 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రజలు వారి వ్యక్తిగత ఆధార్ కార్డులోని వివరాల తప్పులను సరిదిద్దుకోవడానికి ముఖ్యంగా కార్పొరేషన్ కార్యాలయంలోని ఆధార్ సేవా కేంద్రం వద్ద గంటల తరబడి క్యూ లైన్ లలో వేచి చూసి వెను తిరుగుతున్న పరిస్థితులు అనేకం. సామాన్య ప్రజలకు ఆధార్ సేవ కేంద్రాలు మరింత అవసరమని భావించిన ప్రభుత్వం మరిన్ని ఆధార్ సేవ కేంద్రాలను మంజూరు చేసింది. ఇందులో భాగంగానే నేడు మంచిర్యాల్ తహసీల్దార్ కార్యాలయంలో ఒక ఆధార్ సేవ కేంద్రాన్ని, జిల్లా పరిషత్ కార్యాలయంలో మరొక ఆధార్ సేవ కేంద్రంని అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా ఆధార్ సేవ కేంద్రం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# కాంగ్రెస్ పేదల ప్రభుత్వం





- పేదల పక్షపాతి పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం
- రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- అతివలకు ఆర్థికంగా ప్రభుత్వం అండ
- యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
- ఇందిరమ్మ ఇండ్లలో అవినీతికి ఆస్కారం లేదు
- సమిష్టి కృషితో సంఘాలు స్వయం సమృద్ధి సాధించుకోవాలి
- ఆడంబరాలు అనవసర ఖర్చులు వద్దు
- కష్టపడే తత్వాన్ని అలవర్చుకోండి
- మంత్రి జూపల్లి కృష్ణారావు

**బోథ్: నవంబర్ 24. (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ అంటేనే పేద ప్రజల పక్షపాతి పేదల ప్రభుత్వమని రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందని రాష్ట్ర అబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం బోథ్ నియోజకవర్గ కేంద్రంలోని పరిచయ గార్డెన్ లో జరిగిన ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, షాది ముబారక్, కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని వాగ్దానాలను అమలు పరుస్తోందనీ అన్నారు. మహిళలను కోటీశ్వరులుగా మార్చాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని ఇందులో భాగంగా మహిళ సంఘాలకు పెట్రోల్ పంపుల ఏర్పాటు, మహిళలకు వడ్డీలేని రుణాల మంజూరు, ఆర్టీసీ బస్సుల కొనుగోలు, సోలార్ ఎనర్జీ ఉత్పత్తి వంటి కార్యక్రమాలను చేపడుతున్నారని అన్నారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు పరుస్తోందనీ ఆయన అన్నారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, 500 వందలకే గ్యాస్ సిలిండర్ అందజేత వంటి కార్యక్రమాలను అమలు పరుస్తోందనీ అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన ప్రతి ఒక్కరూ కట్టుకునేలా చూడాలని ఆర్థికంగా లేని వారికి మహిళ సంఘాలు, బ్యాంకుల ద్వారా రుణాలు అందేలా చూసి ఇంటి నిర్మాణంను పూర్తి అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి లబ్ధిదారులతో వాట్సప్ గ్రూప్ లను ఏర్పాటు చేసి ఆ గ్రూప్ లలో అధికారులు ఉండేలా చూడాలని తెలిపారు.

**బోథ్ రెవెన్యూ డివిజన్ ను ఏర్పాటు చేయండి**
**: ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

బోథ్ ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మంత్రిని కోరారు. బోథ్ లో ఫైర్ స్టేషన్ ను ఏర్పాటు చేయాలని, సీసీ రోడ్లను నిర్మించాలని, నియోజకవర్గ కేంద్రం కు మరిన్ని ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసేలా చూడాలని మంత్రిని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు కష్టమైన సరే ఇంటిని నిర్మించుకోవాలని ఆయన సూచించారు. అభివృద్ధికి మరిన్ని నిధులను మంజూరు చేయాలని ప్రత్యేకంగా విన్నవించారు. కార్యక్రమంలో భాగంగా మహిళలకు చీరలను, మహిళ సంఘాలకు రుణాలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్, కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ నగేష్, డీసీసీబీ చైర్మన్ అడ్డి బోజారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా రెడ్డి, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్, రాజేశ్వర్, ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మాట్, ఆర్డీఓ స్రవంతి, ఆయా మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు ఇతర అధికారులు మహిళలు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 24, (ప్రజా జ్యోతి) :** ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కార్మిక శాఖకు సంబంధించిన, కార్మికుల ప్రమాద బీమా పెంపు సమాచార గోడ ప్రతులను కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పి సీఈవో గోవింద్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ డబల్ బెడ్ రూమ్‌లలో పూర్తిస్థాయిలో విచారణ జరిపి అనరులను తొలగించాలి

ప్రజావాణిలో కలెక్టర్కు ఫిర్యాదు



**ఖానాపూర్ నవంబర్ 24 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలో కొమరం భీమ్ చౌరస్తాలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్‌లలో ప్రభుత్వ నిబం ధనలకు విరుద్ధంగా కేటాయించిన ఇండ్లలో అనరులను తొలగించి, అరు లైన పేదలకు డబల్ బెడ్ రూములు ఇవ్వాలని సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, ఎంసీపీఐ(యు), డబుల్ బెడ్ రూమ్ సాధన కమిటీ ఆధ్వర్యంలో నిర్మల్ కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు చాంబర్లో ఆర్డీవో రత్న కళ్యాణి మదనపు రెవెన్యూ కలెక్టర్ కిషోర్ కుమార్ సంబంధిత అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్, ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి అల్లెపు పీటర్లు మాట్లాడుతూ ఖానాపూర్ డబల్ బెడ్రూములలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇండ్లను కేటాయించారని గత కొన్ని నెలలుగా అధికారుల దృష్టికి రాతపూర్వకంగా ఫిర్యాదు సమర్పించి వ్యక్తిగతంగా కలిసి వివరించినప్పటికీ ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్న చందంగా నామమాత్రంగా సర్వే చేసి కొంత లిస్టు పెట్టి చేతులు దులుపుకున్నారు. తప్ప శాశ్వత పరిష్కారం చూయించలేదని మిగతా వాటిలో విచారణ జరపడంలో జాప్యం జరుగుతుందని, ఎప్పుడు పూర్తిస్థాయిలో విచారణ చేస్తారో ఇంకెంతకాలం గడుపుతారో అర్థం కాని పరిస్థితి నెలకొందని విమర్శించారు అర్హులైన పేదల కోసం కేటాయించిన ఇండ్లను వారికి చెంద కుండా ఇతరులకు అవినీతికి పాల్పడి డబ్బులు తీసుకొని కేటాయించడం ఎంతవరకు సమం జసమని ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు స్పందించి సర్వేల పేరుతో కాలయాపన చేయకుండా తొందరలోనే పరిష్కారం చేసి నిరుపేదలైన అర్హులకుకేటాయిం చాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం లింగన్న, తోటరాద, కమల, గౌస్, షాదుల్లా,తదితరులు పాల్గొన్నారు.

# హట్టహాసంగా ముగిసిన శ్రీశ్రీశ్రీ పంచముఖ హనుమాన్ ప్రాణ ప్రతిష్ట

- హనుమాన్ నామస్మరణతో మారుమోగిన ప్రాంగణం - వేలాదిగా భక్తులు మహా అన్నదానం







**ఖానాపూర్ నవంబర్ 23 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలో ఆదివారం ఉదయం పట్టాహాసంగా శ్రీశ్రీశ్రీ పంచముఖ హనుమాన్ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం వేదమంత్రాలు యగ్నాలు హోమాలతో పాటు మహా అన్నదానం వేలాదిమంది భక్తుల మధ్య ముగిసింది ఈ కార్యక్రమంలో పంచముఖ ఆలయ కమిటీ అధ్యక్షులు అల్లాడి వెంకటేశ్వర్లు హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు మంత్రరాజ్యం సురేష్ డాక్టర్ రామ్ నిమ్మల రమేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు సక్కారం శ్రీనివాస్ కల్వకుంట్ల నారాయణ.మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి శ్రీనివాస్ సింగ్ ప్రవీణ్, జోగురాజెశ్వర్ హనుమాన్ గురుస్వామి పెరుక గంగాధర్ విడిసి అధ్యక్షులు బిసి రాజన్న రాచమల్ల మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ లక్ష్మీనారాయణ భవాని రాజేశ్వర్ కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో సాంప్రదాయ సిద్ధంగా ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు నిమ్మగడ్డ సందీప్ శర్మ బృందంచే శుక్రవారం గావించారు అనంతరం జరిగిన హావన యజ్ఞ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అల్లాడి వెంకటేశ్వర్లు తోట హనుమంతు ఎడ్ల రాజేశ్వర్ తుమ్మనపల్లి లక్ష్మణ్ దంపతులచే యజ్ఞ కార్యక్రమాన్ని వేద పండితులు నిర్వహించారు శని ఆదివారాలపాటు విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆధ్యాత్మిక చింతనతో చౌరస్తాలోని పంచముఖ హనుమాన్ అటవీ ప్రాంతమంతా హనుమాన్ రామనామ స్మరణతో పాటు ప్రత్యేక పూజస్మరణతో మారు మోగింది.

**ఎమ్మెల్యే పలువురు ప్రముఖులకు సన్మానం :** పంచముఖ హనుమాన్ ఆలయ ప్రతిష్ట ప్రాంగణంలో హనుమాన్ను దర్శించుకున్న స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్, బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ ఇన్చార్జి జాన్సన్ నాయక్ మాజీ మార్కెట్ చైర్మన్‌లు సక్కారం శ్రీనివాస్ కల్వకుంట్ల నారాయణతో పాటు పలువురు ప్రముఖులను పట్టు వస్త్రాలతో ఆలయ కమిటీ ఘనంగా సన్మానించారు. సోమవారం నుంచి నిత్య పూజలు యధావిధిగా నిర్వహించాలని వేద పండితులు నిమ్మగడ్డ సందీప్ శర్మ జగ్గయ్య పేట వాస్తవ్యులు యజుర్వేద ప్రవీణ స్మార్త విశిష్ట క్రమాంత స్వాధ్యాయ భాష్యంత విధ్వంసులు జాగర్లపూడి వీరభద్ర శర్మలు తెలిపారు.

## అగ్రవర్ణాలతో దళిత రైతుకు అవస్థలుస్వంత భూమిలోకరెంట్ స్తంబాలు

- వేసుకోకుండా అడ్డగింత
- న్యాయం చేయాలని కోరుతున్న రైతన్న



**సోన్, (ప్రజాజ్యోతి) నవంబర్ 24 :** సోన్ మండలంలోని సిద్దులకుంట గ్రామానికి చెందిన గంగారాం అనే దళిత రైతుకు సర్వే నంబర్లలో 420/102, 420/45/2, 420/92/1 భూమి ఉంది. గత కొన్ని రోజుల దళితుడనైన తనను కొందరు అగ్రవర్ణాల పెద్దమను షులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. రైతు గంగారాం కథనం ప్రకారం.. గంగారాంకు గత ఎస్సారెస్పీ ప్రాజెక్ట్‌లో భూమి కోల్పోయి. నందున దానికి బదులు సిద్ధిలకుంట శివారు లోని భూమిని ప్రభుత్వం కేటాయించింది. భూమి తనది కాదని కొందరు కుట్ర పన్ని అగ్రకులాలకు చెందిన వారు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. స్వంత భూమిలో ఏ పని చేసినా అడ్డుపడుతూ కావాలనే అగ్రకులాల నాయకులు కుట్ర చేస్తున్నారని, దళితుడికి భూమి ఎందుకని, భూమి ఎక్కువ ఉందని, భూమి గ్రామానిదని గ్రామ బహిష్కరణ చేస్తూ నానా ఇబ్బందులు పెడుతున్నారని భాదితుడు వాపోయాడు. న్యాయ స్థానం ఇచ్చిన తీర్పును సైతం లెక్కచేయకుండా కరెంటు స్థంబాలు వేసు కుంటే అడ్డుపడుతుండగా, పోలీసు బందోబస్తు నిర్వహించినప్పటికీ ఫలితం లేకుండా పోయిం దని తెలిపాడు. విద్యుత్ అధికారులు అగ్రకులాల నాయకులకు భయపడి ఎలాంటి చర్యలు తీసు కోవడంలేదని జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని తనకు న్యాయంచేయాలని భాదిత రైతు కోరుతున్నాడు.

## ప్రజావాణి కార్యక్రమానికి మంగళం పాడుతున్న అధికారులు

**మంచిర్యాలరూరల్ నవంబర్ 24(ప్రజాజ్యోతి) :** జిల్లా పరిధిలోని అన్ని మండల కేంద్రాల్లో ప్రతి సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి సమావేశాలు సక్రమంగా జరగాలని జిల్లా కలెక్టర్ ఇటీవల స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా%లల% కొన్ని మండలాల్లో అధికారులు సమావేశాలకు హాజరుకాకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది. ముఖ్యంగా మంచిర్యాల తహసిల్దార్ కార్యాలయంలో నగరపాలక సంస్థ కమిషనర్ తో పాటుగా టౌన్ ఎస్ హెచ్ ఓ ప్రజావాణి కార్యక్రమానికి గైరాజరవుతున్నట్లు సమాచారం. వీరి బాటలోనే నస్పూర్ తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి టౌన్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ తో పాటుగా నగరపాలక సంస్థ కమిషనర్ లేదా ఆయన స్థానంలో డిప్యూటీ కమిషనర్ అయిన హాజరు కావలసి ఉండగా గైరాజరవుతున్నట్లు స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్,టౌన్ పోలీస్ స్టేషన్ ఎసెచ్ఓ తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉంది. ప్రజల నుండి అందే ఫిర్యాదులు, దరఖాస్తులను వెంటనే స్వీకరించి పరిష్కారం చూపేందుకు ఈ వేదికను ప్రభుత్వం ప్రవేశపెట్టింది.అయితే మనుగడలో ఉన్న నిబంధనలు,ఉన్నతాధికారుల ఉత్తర్వులు ఉన్నప్పటికీ.. కొన్ని మండలాల్లో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్,టౌన్ పోలీస్ స్టేషన్ ఎసెచ్ఓ ప్రజావాణి సమావేశాలకు తరచుగా గైరాజరు అవుతున్నట్లు సమాచారం. దీంతో ప్రజలు తమ సమస్యలను సంబంధిత శాఖాధికారులకు నేరుగా వివరించే అవకాశం కోల్పోతున్నారు.ప్రజలకు నేరుగా వినిపించే ఈ ప్రజావాణి మహత్తర కార్యక్రమాన్ని అధికారులు నిర్లక్ష్యం చేయడం ప్రజా వేదిక యొక్క అసలు ఉద్దేశాన్ని దెబ్బతీస్తుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఫిర్యాదులు చెప్పుకోడానికి వచ్చిన ప్రజలు గంటల తరబడి ఎదురు చూసి నిరాశతో వెళ్లిపోతున్న పరిస్థితి నెలకొంది.ప్రభుత్వం ప్రజల సమస్యలను త్వరిత పరిష్కారం చేసే లక్ష్యంతో తీసుకొచ్చిన ఈ వేదిక పట్ల అధికారులు నిరాసక్తత చూపడం విచారకరం. ప్రజలు%--%పాలన మధ్య వారధిగా ఉండాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు ఇలా నిర్లక్ష్యం చేయడం బాధాకరం.అధికారుల గైరాజరుపై ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తుండగా, ప్రజావాణి సమావేశాలు సక్రమంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ మరింత కఠిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

# బీసీలను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వం



**జన్నారం, నవంబర్ 24 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రభుత్వం బీసీలకు హామీ ఇచ్చిన 42% రిజర్వేషన్ అమలు చేయ కుండానే ఎన్నికలకు వెళ్లడం ఎంతవరకు సమంజసమని, ఎన్నికలకు వెళ్లడం బీసీ లను మోసం చేసినట్లేనని సోమవారం రోజున మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను కేవలం ఓటు బ్యాంకులుగా మాత్రమే చూస్తున్నాయని విమర్శించారు. జన్నారం మండలంలో 29 గ్రామపంచాయతీలు ఉన్నాయని, అందులో కేవలం రెండు మాత్రమే చిన్న గ్రామపంచాయతీలైన చింతలపల్లి, బాదంపెల్లి గ్రామాలను బీసీలకు కేటాయించడం సమంజసం కాదని ఆవేదన వ్యక్తంచేశారు. మండలంలో బీసీలకు 7 సర్పంచ్ స్థానాలను కేటాయించాలని ఈ రోజు ఎంపీడీవో ఉమర్ షరీఫ్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, అది మా పరిధిలో లేదని చెప్పడంతో ప్రధాన రహదారిపై రాస్తారోకోకు చేపట్టామని తెలిపారు. రాస్తారోకో చేపట్టడంతో రహదారికి ఇరు వైపులా వాహన రాకపోకలు నిలిచిపో యాయి స్థానిక పోలీసులు అక్కడికి వచ్చి వారిని సముదాయించి రాస్తా రోకో విరమింప చేశారు. ఈ కార్య క్రమంలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు కాసెట్టి లక్ష్మణ్, బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య, కో కన్వీనర్ కడార్ల నర్సయ్య, మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ, మాజీ ఎంపిటిసి కొంతం శంకరయ్య, పొనకల్ మాజీ ఉపసర్పంచ్ బిసి మంచిర్యాల జిల్లా కో-కన్వీనర్ బాల సాని శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిటిసి రాగుల శంకర్, మోకు దెబ్బ మంచిర్యాల డివిజన్ అధ్యక్షుడు ఒల్లాల నర్సా గౌడ్, ఖానాపూర్ నియో జకవర్గ కో కన్వీనర్ ఆంధ్ర పురుషోత్తం, మండల బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి సంద గోపాల్, మాజీ వైస్ ఎంపీపీ సుతారి వినయ్, పూసల సంఘం మాజీ అధ్యక్షుడు గుడ్ల రాజన్న, విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు లెక్కల మల్లయ్య, ఆర్టిసి ఎంప్లాయిస్ యూని యన్ నాయకులు గోపి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల వేతన సమస్యలపై కలెక్టర్‌కు వినతి



**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 24 ప్రజా జ్యోతి :** కొమురం భీంఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం మున్సిపల్ కార్మికులు తమ పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. గత నాలుగు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉండటంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ పేర్కొన్నారు. కాగజ్‌నగర్ మున్సిపల్‌లో పనిచేస్తున్న కార్మికులకు సుమారు నాలుగు నెలలుగా వేతనాలు అందకపోవడంతో కుటుంబాలు సంక్షోభంలోకి వెళ్లాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న కోటిన్నర రూపాయల పీఎఫ్, ఈఎస్ఐ నిధులు కూడా ఇప్పటివరకు చెల్లించకపోవడంతో కార్మికులు ఆసుపత్రులకు వెళ్లినా వైద్యసేవలు నిరాకరించబడుతున్నాయని తెలిపారు. అదేవిధంగా ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఏర్పడి 20 నెలలు గడిచినా, కార్మికులకు ఇంకా పాత గ్రామపంచాయతీ వేతనాలు మాత్రమే చెల్లిస్తున్నారని ఆయన మండిపడ్డారు. జీవో నెం.60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని పలుమార్లు కమిషనర్, జిల్లా కలెక్టర్‌ను కోరినా స్పందన లేకపోవడం విచారకరమన్నారు. ఐదు-ఆరు నెలల వేతనాలు ఒకేసారి పెండింగ్‌లో ఉండటంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కావున ఆసిఫాబాద్ మున్సిపల్ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించడంతో పాటు, కాగజ్‌నగర్ మున్సిపల్ కార్మికులకు పెండింగ్ వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. సమస్యలు తక్షణమే పరిష్కరించకపోతే సమ్మె దిశగా పోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వెలిశాల కృష్ణమాచారి, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్ల రాజయ్య, శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంజీవ్, జిల్లా నాయకులు మల్లేశ్, వినోద్, ప్రభాకర్, బాలేష్, అశోక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో సన్మానం

**జన్నారం, నవంబర్ 24 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని పొనకల్ గ్రామానికి చెందిన ఈర్నాల భాగ్యలక్ష్మి గంగన్న దంపతుల కుమారుడు ఈర్నాల రాజేష్ ఆదిలాబాద్ రిమ్స్ లో ఎంబిబిఎస్ పూర్తి చేసుకోబోతున్న సందర్భంగా సోమవారం రోజున కాంగ్రెస్ నాయకులు పలువురు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి ఎంబిబిఎస్ సీట్ సాధించే నాలుగో సంవత్సరం పూర్తి చేసుకోబోతున్న రాజేష్ చదువు పేదరికం అడ్డు కాదని నిరూపించాడు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించి నిరుపేదలకు ఉచితంగా సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాజుల సుగుణ సత్తన్న, దుర్గం అమృతరావ్, గట్టయ్య, రాజారెడ్డి,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- **ప్రజావాణిలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
- **143 దరఖాస్తుల రాక**
- **కార్మిక శాఖ పోస్టర్ ఆవిష్కరణ**

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధినవంబర్ - 24 (ప్రజా జ్యోతి ) ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ శాఖకు 42, హౌసింగ్ 22, సీపీఓ, ఉపాధి కల్పన శాఖ అధికారికి 8 చొప్పున, డీఆర్డీఓ, ఎస్డీసీకి 7 చొప్పున, ఆర్డీఓ వేములవాడ, డీపీఓ, డీఈఓకు ఐదు చొప్పున, డీఏఓకు నాలుగు, నీటి పారుదల శాఖ, ఎక్సైజ్ శాఖ, సెస్ కు



మూడు చొప్పున, ఏవో కలెక్టరేట్, బీసీ సంక్షేమ అధికారి, ఈఈ పీఆర్, జిల్లా సంక్షేమ అధికారి, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల కు రెండు చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, మత్స్య శాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ, డీపీఆర్ఓ, ఈడీఎం, ఈఈ ఆర్ అండ్ బీ, ఎంపీడీఓ వేములవాడ, ఎల్లారెడ్డిపేట, మున్సిపల్ కమిషనర్ వేములవాడ కు ఒకటి చొప్పున వచ్చాయి. భవన, ఇతర నిర్మాణ రంగ

కార్మికులకు భీమా పెంపు పోస్టర్ ఆవిష్కరణ

భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికులకు ప్రభుత్వం ప్రమాద, సహజ బీమాను పెంచగా, దానికి సంబంధించిన పోస్టర్లను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్ తో కలిసి ఆవిష్కరించారు.

కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం



చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ పిలుపు ఇచ్చారు. కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు పారమిత విద్యార్థి ఎంపిక

కరీంనగర్ టౌన్, నవంబర్ 24 (ప్రజాజ్యోతి) ఈ నెల 25 నుండి 27 వ తేదీ వరకు తెలంగాణ పాఠశాల క్రీడా సమాఖ్య ఆద్వర్యంలో కరీంనగర్ జిల్లా లో జరగనున్న 69 వ తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్-17(బాల బాలికల) బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 10 వ తరగతి విద్యార్థి సి.హెచ్.హేమంత్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. అదేవిధంగా ఇటీవల స్థానిక అంబేద్కర్ స్టేడియంలో జరిగిన అండర్-17(బాల బాలికల) ఉమ్మడి జిల్లాస్థాయి ఎంపిక



పోటీలలో హేమంత్ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థి ని పాఠశాల చైర్మన్ డాఎం ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం.ప్రసాద్, కె.హన్మంతరావు, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాము, వ్యాయామ ఉపాధ్యాయుడు సాజన్, రాజు లు పాల్గొన్నారు.

## ప్రజావాణి' దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 24( ప్రజాజ్యోతి) ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీలు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్ .. అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ నగరపాలక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, ఇతర



ఉన్నతాధికారులతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 352 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా కరీంనగర్ నగరపాలికకు 67, హౌసింగ్ శాఖకు సంబంధించి 74 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లన్నపేట మల్లన్న జాతరకి వచ్చే భక్తులకు ఎలాంటి భద్రతాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేయాలి.

జగిత్యాల రూరల్ ,నవంబర్24, ప్రజాజ్యోతి జగిత్యాల జిల్లా గొల్లపల్లి మం. మల్లనపేటలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మల్లికార్జున స్వామి (మల్లన్న పేట జాతర) సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ అధికారులకు సూచించారు 2025 నవంబర్ 26 తేదీ నుండి 2025 డిసెంబర్ 17 వ తేదీ వరకు జరుగు మల్లన్న జాతర సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఆలయ పరిసరాల్లో, క్యూలైన్లలో, వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాట్లను పరిశీలించి



అధికారులకు పలు సూచనలు చేశారు. అత్యవసర పరిస్థితులకు స్పందించేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అదేవిధంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు.,ఆయన వెంట డిఎస్పి రఘు చందర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్,సి.ఐ రవి, ఎస్.ఐ క్రిషన్ సాగర్ రెడ్డి ఉన్నారు.

## ప్రత్యేక ఎంపీటీసీ ఏర్పాటు చేయాలంటూ ప్రజావాణిలో వినతి

**- అభివృద్ధి నోచుకోని ఓబులాపూర్ గ్రామం**

మల్లాపూర్ నవంబర్ 24,ప్రజాజ్యోతి: మండలంలోని ధామ్ రాజ్ పల్లి ఎంపీటీసీ పరిధిలో ఉన్న ఓబులాపూర్, ఓబులాపూర్ తాండ పంచాయతీలకు ప్రత్యేక ఎంపీటీసీ ఏర్పాటు చేయాలని న్యాయవాది ఎర్ర రమేష్,గ్రామ నాయకుడు ఈరాదు మహేష్ ఆధ్వర్యంలో ప్రజల సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్‌కు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ధామ్ రాజ్ పల్లి,సంగెం శ్రీరాంపూర్,ఓబులాపూర్, ఓబులాపూర్ తాండ నాలుగు పంచాయతీలు ఒకే ఎంపీటీసీ కింద ఉండటం వల్ల ప్రజల సమస్యలు పరిష్కారానికి ఆలస్యం అవుతోందని వారు తెలిపారు.ఎన్నికల సమయంలో తప్ప ప్రజాప్రతినిధులు గ్రామాల్లోకి రాకపోవడంతో అభివృద్ధి పనులు మందగమనం చెందుతున్నాయని గ్రామ పెద్దలు ఆవేదన వ్యక్తం చేశారు.మా రెండు గ్రామాలకూ స్వతంత్ర ఎంపీటీసీ ఇస్తేనే అధికారులు తరచుగా వస్తారని, సమస్యలు పరిష్కారం అవుతాయని అభివృద్ధి కనిపిస్తుంది అని వారు వినతిలో పేర్కొన్నారు.ఎన్నికల నియమావళి ప్రకారంగా ఓటర్ జాబితాను పరిగణలోకి తీసుకొని ఓబులాపూర్-ఓబులాపూర్ తండాకి ప్రత్యేక ఎంపీటీసీ ఏర్పాటు చేస్తే అభివృద్ధి బాటలో గ్రామం ముందడుగు వేస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని శ్రద్ధగా విన్న కలెక్టర్ సమస్యను ప్రభుత్వ స్థాయిలో పరిశీలించేందుకు నివేదిక పంపిస్తామని హామీ ఇచ్చారు.గ్రామ అభివృద్ధి కోసం ఈ నిర్ణయం అత్యవసరమని ప్రజలు భావిస్తున్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 32 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**

రాజుల సుశీల ప్రతినిధి నవంబర్ 24 (ప్రజా జ్యోతి ) ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 32 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే



విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## రాకెట్‌బాల్‌లో సత్తా చాటిన కోర జాన్సన్ విద్యార్థులు

కరీంనగర్ టౌన్, నవంబర్ 24 (ప్రజాజ్యోతి) ఈ నెల 22 వ తేధిన ఎస్ వి జె సి డిఫెన్స్ అకాడమీ నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి రాకెట్‌బాల్ పోటీల్లో



నగరంలోని కోరా జాన్సన్ విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి రాకెట్‌బాల్ పోటీలకు ఎంపీకయ్యారు.పాఠశాల కరస్పాండెంట్ మహిపాల్‌రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోషరెడ్డి లు పోటీల్లో పాల్గొన్న విద్యార్థులని పుష్ప గుచ్ఛాం, మెమెంటోలతో సత్కరించారు. పోటీలకు ప్రోత్సాహం అందించిన తల్లితండ్రులకి అభినందనలు తెలిపారు.

## నేడు వడ్డీ లేని రుణాల పంపిణీ

**3.50 లక్షల SHG లకు రూ. 304 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు**

**రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**

**అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

**హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ - 24 (ప్రజా జ్యోతి ) రాష్ట్రంలోని 3 లక్షల 50 మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ. 300.40 కోట్ల వడ్డీలేని రుణాలను



మంగళవారం పంపిణీ చేయనున్నట్టు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మహిళా ఉన్నతి- తెలంగాణ ప్రగతి కింద ఇందిరమ్మ చీరల పంపిణీ పురోగతి, రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో వడ్డీలేని రుణాల పంపిణీ అంశంపై ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, సి.ఎస్ రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ములుగు జిల్లా నుంచి, జిల్లా నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో మూడవ విడత వడ్డీ లేని రుణాలను 25 వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసే



కార్యక్రమంలో పంపిణీ చేయనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమానికి సంబంధిత శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులు తప్పక హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేస్తున్న ఈ వడ్డీ లేని రుణాలతో మహిళల్లో ఒక ధైర్యం, నమ్మకం, ఆత్మ విశ్వాసం ఏర్పడిందని అన్నారు. ఈ వడ్డీ లేని రుణాల మొత్తం నేరుగా మహిళల బ్యాంకు ఖాతాలో జమ అవుతున్నందున ఎవరెవరికి ఎంత మొత్తం అందిందో సభ్యులకు స్పష్టంగా తెలియ చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమ అద్భుతంగా సాగుతోందని, ఈ చీరల నాణ్యత, డిజైన్ల పట్ల మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, తమకి నాణ్యమైన ఇందిరమ్మ చీరలను అందించడం పట్ల రాష్ట్రం లోని మహిళలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నాణ్యమైన చీరలను అందించడంతో పాటు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలను కూడా అందించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, జిల్లాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీని వేగవంతంగా పంపిణీ చేయడంపట్ల జిల్లా కలెక్టర్లను అభినందించారు. త్వరిత గతిన ఈ చీరలను పూర్తిగా పంపిణీ చేయాలనీ ఆదేశించారు. రేపు మంగళవారం అన్ని నియోజక వర్గాల్లో నిర్వహించే వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి సంబంధిత జిల్లాల ఇంచార్జి మంత్రులు, జిల్లా నుండి ప్రాతినిధ్య వహించే మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులందరినీ ఆహ్వానించాలని స్పష్టంచేశారు. రాష్ట్రంలో లక్ష మంది విద్యార్థులకు ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్స్ నిధులు విడుదల చేయడం జరిగిందని, ఈ స్కాలర్షిప్స్ లను సమర్థవంతంగా పంపిణీ చేయడాని మీ జిల్లాల్లో వెల్ఫేర్ విభాగాల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్డీఓ శేషాద్రి, అడిషనల్ డీఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## నిపుణుల బృందం తో ధ్వంసమైన మానేరు డ్యాం పరిశీలించిన జిల్లా కలెక్టర్, సిపి

**భాద్యుల పై చట్టపరమైన చర్యలు తప్పవు**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

జమ్మికుంట, నవంబర్24 ( ప్రజాజ్యోతి ): జమ్మికుంట మండలం తనుగుల మానేరు పై చెక్ డ్యాం కూల్చి వేసిన తీరుపై సోమవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పరిశీలించారు. నిపుణుల



బృందం తో పరిశీలించి చెక్ డ్యాం బాంబులతో పేల్చివేసినట్లు అనుమానాలు ఉన్నట్లు వెల్లడించారు. ఇసుక అక్రమ రవాణా కోసమే డ్యాం కూల్చి వేశారనీ గ్రామస్థులు ఆరోపించారు. సంఘటన స్థలానికి బైకుపై వెళ్లికొంత దూరం కాలినడకన సంఘటన స్థలానికి కలెక్టర్, సీపీ చేరుకున్నారు. మానేరు పై చెక్ డ్యాం కూల్చి వేసిన వారు ఎంతటి వారైనా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## పాఠశాలలో మినరల్ వాటర్ మిషన్ ఏర్పాటు

**- ఉప్పు నీటి కలవరానికి చెక్**

**- సేవా దృక్పథంతో ముందుకు వచ్చిన బీజేవైఎం మండలధ్యక్షుడు పందిరి నాగరాజు**

మల్లాపూర్ నవంబర్ 24,ప్రజాజ్యోతి: మల్లాపూర్ మండలంలోని వాల్గొండ గ్రామ ప్రాథమిక పాఠశాలలో నెలలుగా తాగునీటి సమస్య చిన్నారులు అనారోగ్య పాలవుతున్నారు.పాఠశాలలో బోరు నీరు ఉప్పుతనం ఎక్కువగా ఉండటంతో విద్యార్థుల్లో తరచుగా జలుగు, దగ్గు,అస్వస్థత వంటి సమస్యలు పెరగడంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆందోళన చెందారు.ఈ విషయం తెలుసుకున్న బీజేవైఎం



మల్లాపూర్ మండల అధ్యక్షుడు పందిరి నాగరాజు సోమవారం పాఠశాలను సందర్శించి విద్యార్థుల పరిస్థితిని తెలుసుకున్నారు. చిన్నారులు ఎన్నో రోజులు శుభ్రమైన నీటికి దూరమై ఉన్నారని గుర్తించిన ఆయన తక్షణమే సొంత ఖర్చులతో మినరల్ వాటర్ మిషన్‌ను ఏర్పాటు చేసి పాఠశాలకు అందజేశారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ%ొ%విద్యార్థుల ఆరోగ్యం మా మొదటి ప్రాధాన్యత, నేటి చిన్నారులే రేపటి భవిష్యత్ పౌరులు అని అన్నారు. గ్రామ అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమం కోసం ఎప్పుడూ ముందుంటాను అని తెలిపారు.గ్రామస్థులు ఈ సందర్భంగా చిన్నారుల ఆరోగ్యంపై చూపిన శ్రద్ధకు నాగరాజును అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజు,ఉపాధ్యాయురాలు పూజిత,బీజేపీ గ్రామ అధ్యక్షులు క్యాతం రాజేందర్ రెడ్డి,గ్రామ పెద్దలు గంగాధర ప్రభాకర్,కొండ నర్సయ్య,లంబాడిపెల్లి రాజేందర్, పాట్కూరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## టెట్ పరీక్షల మినహాయింపులో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి

చొప్పదండి, నవంబర్ 24(ప్రజా జ్యోతి): టీచర్లకు టెట్ పరీక్షల నిర్వహణపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని విద్యా హక్కు చట్టంపై సవరణ చేయాలని ఆల్ ఇండియా ప్రైమరీ టీచర్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు వై.యస్. శర్మ సోమవారం న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగిన మహాధర్నా లో డిమాండ్ చేశారు. అఖిల భారత ప్రాథమిక ఉపాధ్యాయ సమాఖ్య జాతీయ అధ్యక్షులు బసవరాజు గురికర్ అధ్యక్షతననిర్వహిం చిన ఉపాధ్యాయుల మహాధర్నాకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల ఉపాధ్యాయులు సుమారు 50 వేల వరకు హాజరయ్యారు. టెట్ పరీక్షల నిర్ణయం గురించి మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఉద్యోగాలను కాపాడాలని, లేనిపక్షంలో ఫిబ్రవరిలో చలో పార్లమెంటు ఆందోళన లక్షల మంది ఉపాధ్యాయులతో నిర్వహిస్తామని అన్నారు. ఓల్డ్ పెన్షన్ పథకం అన్ని రాష్ట్రాల టీచర్లకు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రభుత్వానికి నిరసనగా మహా ప్రదర్శన నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర నాయకులు పి విక్రమ్ బాబు, మహిపాల్ రెడ్డి, రాఘవేందర్, వివిధ




ఈ మహా ధర్నా కార్యక్రమంలో ఏ ఐ పి టి ఎఫ్ సెక్రటరీ జనరల్ కమల కాంత్ త్రిపాటి, కోశాధికారి ఉమాశంకర్, రాష్ట్రాల ఎమ్మెల్సీలు, ప్రాథమిక ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష ,కార్యదర్శులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పోలీస్ అమర వీరుల త్యాగాలు వృధా కావు

– మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



**మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 24 :** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ అమర వీరుల త్యాగాలు ఎప్పటికీ వృధా కావు. పోలీసులు కేవలం శాంతి భద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా, సేవా కార్యక్రమాల్లో కూడా ఎల్లప్పుడూ ముందుంటారని అన్నారు. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో, ఆర్మ్డ్ రిజర్వ్ మరియు స్థానిక పోలీస్ స్టేషన్ల ఆధ్వర్యంలో, రెడ్ క్రాస్ రక్తనిధి సహకారంతో, జిల్లా పోలీస్ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్‌లో ఈ రక్తదాన శిబిరం నిర్వహించబడింది. పోలీస్ అధికారులు, సిబ్బంది, మరియు యువత స్ఫూర్తిదాయకంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ మరియు అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ , రక్తదానం చేసిన సిబ్బందిని వ్యక్తిగతంగా కలుసుకుని అభినందించారు. అలాగే వారికి పండ్లు మరియు సర్టిఫికేట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రక్తదానం ద్వారా మనం ప్రాణాలను కాపాడగలం. రక్తదానంపై ఉన్న అపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరు ముందుకు రావాలి. పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ , మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ , ఏఆర్ డీఎస్పీ రంగ నాయక్ , సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి , ఎస్బీ ఇన్‌స్పెక్టర్ సందీప్ రెడ్డి , మెదక్ టౌన్ ఇన్‌స్పెక్టర్ మహేష్ , ఆర్ఐలు శైలేందర్ , రామకృష్ణ , ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, నిమ్స్ హాస్పిటల్ సిబ్బంది, రెడ్ క్రాస్ సభ్యులు మరియు స్థానిక యువత పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్
# కల్పించిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలి

– జీవో నెంబర్ 46 ను ఉపసంహరించుకోవాలి – పిండిప్రోలు రామమూర్తి బీసీ జేఏసీ కన్వీనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను నమ్మించి మోసం చేసిందని జీవో నెంబర్ 46 వెంటనే ఉపసంహరించుకోవాలి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి స్థానిక సంస్థలు నిర్వహిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ రెండు కూడా బీసీలను మోసం చేస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకువెళ్లాలి ఇండియా కూటమి ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ని మల్లికార్జున కార్గే ని పార్లమెంటులో బిజెపి ప్రభుత్వాన్ని నిలదీయాలి నైన్త్ షెడ్యూల్ చేర్చే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి కోర్టులో కూడా ప్రభుత్వ వాదనలు గట్టిగా వినిపించి రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ వచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని లేకపోతే గత ప్రభుత్వాలకు పట్టిన గత ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు ఖమ్మం జిల్లాలో అన్ని కుల సంఘాలు బీసీ సంఘాలతో చర్చించిన అనంతరం ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నిరసనలు తెలుపుతామని వెంటనే జీవో నెంబర్ 46 రద్దు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బత్తిని మధు గౌడ్ జిల్లా కార్యదర్శి మొరం పాపారావు పోతగాని రమణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమం కోసమే
# ప్రజాపాలన ప్రభుత్వం పని చేస్తుంది

– గ్రామ శాఖ అధ్యక్షుడు తుమ్మలపల్లి సురేష్, జిల్లా నాయకుడు అంకిరెడ్డి కృష్ణారెడ్డి



**చంద్రుగొండ నవంబర్ 24 ప్రజా జ్యోతి** అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రజాపాలన ప్రధాన లక్ష్యమని చంద్రుగొండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తుమ్మలపల్లి సురేష్, జిల్లా నాయకుడు అంకిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం చంద్రుగొండ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన ఇందిరమ్మ చీరలను వారి ఇరువురు కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ... అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల్లోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం, ఉచిత విద్యుత్, రూ 500 కే గ్యాస్ సిలిండర్, మహిళలకు చీరలు, పంపిణీ చేస్తూ అందరి మన్ననలను అందుకుంటుందన్నారు. ప్రజా సంక్షేమాన్ని కోరుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు రాబోయే స్థానిక సంస్థల్లో ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు కేశబోయిన నరసింహారావు, చాపలమడుగు లక్ష్మణ్, బుంగ శ్రీను, బడుగు శంకర్, మాజీ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, చాపలమడుగు రాములు, మనోహర్, అన్వర్, శెట్టిపల్లి కృష్ణయ్య, పుల్లయ్య, బడుగు కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## దళారీల బారిన పడకుండా ధాన్యం
## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి: కొత్వాల



**పాల్వంచ(టౌన్),నవంబర్ 24(ప్రజా జ్యోతి):** రైతులు దళారీలకు గురి కాకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే తమ ఉత్పత్తిని విక్రయించి మద్దతు ధరను అందుకోవాలని పాల్వంచ సొసైటీ చైర్మన్,రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సూచించారు.సోమవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధి శివారు గ్రామమైన పేటచెరువులో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొత్వాల ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన తెలిపారు:ఏ గ్రేడు ధాన్యానికి క్వింటాకు 2,389 సాధారణ ధాన్యానికి క్వింటాకు 2,369 మద్దతు ధరగా ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. అంతేకాక తెలంగాణ ప్రభుత్వం సన్న ధాన్యానికి క్వింటాకు 500 బోనస్ ప్రకటించిన విషయాన్ని గుర్తుచేస్తూ, రైతులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్,డైరెక్టర్లు కనగాల నారాయణరావు,జరబన సీతారాం బాబు,సీఈఓ ప్రసాద్,రైతులు కొండం వెంకన్న,లోగాని రామారావు,వజీర్, వాడే రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్

**ఇల్లందు, నవంబర్ 24, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జియం వి కృష్ణయ్య ఆదేశాల మేరకు సోమవారం యస్ఓటూ జియం కార్యాలయంలో ఏరియా సింగరేణి ఉద్యోగులకు ఎస్టిక్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ లో ఫ్రెష్ ఎలాట్ మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ కొరకు ధరఖాస్తు చేసుకున్న అర్హులైన ఉద్యోగులకు క్వార్టర్లు కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఓటూ జియం రామస్వామి మాట్లాడుతూ హాజరై అర్హత కలిగిన వారికి క్వార్టర్ అలాట్మెంట్ ఉత్తర్వులు జారీ చేయ బడతాయని, క్వార్టర్ ఎలాట్ మెంట్ కమిటి వారు పూర్తి పారదర్శకంగా, ఎలాంటి సిఫార్సులకు తావు లేకుండా నిబంధనలకు అనుగుణంగా క్వార్టర్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీరు ఆర్వీ నరసింహరాజు, డిజియం (పర్సనల్) అజ్మీర తుకారాం, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి. సుధాకర్, క్లర్క్ జి. వీరన్న, ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఆడపడుచుల నోములో
# చిరునవ్వు చూసింది కాంగ్రెస్ ప్రభుత్వంతోనే చిట్టినాయన

– 1000మందికి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన దాసరి





**సత్తుపల్లి నవంబర్24(ప్రజా జ్యోతి)** నిరుపేదలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రత్యక్షంగా, ప్రతిష్టాత్మకంగా సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందని మాజీ వైస్ ఎంపీపీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గంగారం గ్రామ అభివృద్ధి ప్రదాత దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) అన్నారు. మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం గంగారంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయనను ఆహ్వానించారు. వెయ్యి మంది మహిళ స్వయం సంఘాల సభ్యురాళ్లకు ఆయన చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు ఎన్నుకున్న పార్టీ ఏర్పడిన గత కొద్ది కాలం అయినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఎంతగానో అభివృద్ధిలో ముందు ఉంటున్నారని, ఉచిత బస్ ప్రయాణం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ చీరలు పంపిణీ వంటి బృహత్తర కార్యక్రమాలకు మహిళల నోములో చిరునవ్వు చూస్తున్నామని అన్నారు. ఆడబిడ్డ ఆనందంగా ఉంటేనే రాష్ట్ర సుభిక్షంగా ఉంటుందని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కు రాష్ట్రాన్ని ప్రజాపాలనలో నడిపిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోకోలగట్ల చెన్నకేశవరావు,యామాల ముత్యాలరావు, కావేటి అప్పారావు,బండారు మారేశ్వరరావు, బత్తుల నారాయణ,చెమట వెంకటేశ్వరరావు,ఎస్ కే సుభాని,కోటమర్తి జవహర్లాల్, కోటమర్తి రమేష్,జల్లిపల్లి వాసుదేవరావు,కాలసాని, బెజవాడ మనోజ్, నాగేశ్వరరావు,చిన్ని వెంకటేశ్వరరావు,ఊకే చలమారావు,కోటా శీను, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## కలిసికట్టుగా పనిచేయండి
## స్థానిక సంస్థలు మనకే సొంతం కావాలి మంత్రి తుమ్మల



**సత్తుపల్లి నవంబర్24(ప్రజా జ్యోతి)** అందరూ కలిసికట్టుగా పనిచేసి,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా పనిచేయాలని తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని పలువురు సీనియర్ నాయకులు దమ్మపేట మండలం,గడుగులపల్లి గ్రామంలో ఆయన నివాసం ఆయనను కలిశారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ సత్తుపల్లి అభివృద్ధిలో ఎప్పుడూ నెంబర్ వన్ గా ఉండాలి, నాకు రాజకీయ జన్మనిచ్చిన సత్తుపల్లి అభివృద్ధి పదంలో ముందుండాలని, రాబోయే ఎన్నికలకు అందరూ కలిసి ఉండి, అత్యధిక మెజారిటీ స్థానాలను కాంగ్రెస్ కే కైవసం కావాలని తెలియజేశారు. తనకు రాజకీయ జన్మనిచ్చిన సత్తుపల్లి అని ఎప్పటికీ మరువనని, అభివృద్ధి విషయంలో పూర్తి సహాయ,సహకారాలు అందిస్తానని వారికి హామీ ఇచ్చారు. అభివృద్ధి అనేది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుంది,కాబట్టి ఎన్నికలు కచ్చితంగా మనమే గెలిచి తీరాలని అన్నారు.ఆయనను కలిసిన వారిలో రావి నాగేశ్వరావు,కొలపనేని ధనుంజయ, పానేం ఈశ్వర్, తదితరులు ఉన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన
## సబ్ కలెక్టర్, ఏసిపి వసుంధర యాదవ్



**సత్తుపల్లి నవంబర్24(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఇటీవల నూతనంగా బాధ్యతలు తీసుకున్న కల్లూరు ఏసిపి వసుంధర ఐపీఎస్ సోమవారం వారి స్వగృహమైన గండుగులపల్లిలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించి, మంచి పేరు తెచ్చుకోవాలని తెలియజేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి – ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** స్థానిక ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. రఘునాథపాలెం మండలానికి చెందిన వెంకటేశ్వర్లు తమకు 2009 లో సర్వే నెంబర్ 218 లో 75 చదరపు గజాల ప్లాట్ కేటాయించడం జరిగిందని,క్షేత్రస్థాయిలో తనకు కేటాయించిన జాగాను చూపించడం లేదని, తనకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి, గుదిమల్ల గ్రామ ప్రజలు ఇటీవల ఏదులాపురం మున్సిపాలిటీలో తమ గ్రామాలను విలీనం చేశారని, తమ గ్రామాలలో అత్యధికంగా ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉంటారని, ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయడం వల్ల స్థానిక ప్రజలపై దుష్పరిణామాలు ఎదురవుతున్నాయని, దానిని రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎర్రుపాలెం మండలం ఎర్రుపాలెం రెవెన్యూ గ్రామానికి చెందిన బాలయ్య గ్రామంలో కేజీబీవీ ఎదురుగా గ్రామకంఠ భూమి అన్యాక్రాంతమవుతుందని దానిని కాపాడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ ఎర్రుపాలెంకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు.తల్లాడ మండలం తెలగవరం గ్రామానికి చెందిన బోక్యా తులిచ్చ తనకు గ్రామంలో ఉన్న 23 గుంటల భూమి డంపింగ్ యార్డ్ క్రింద పోయిన దానికి నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కల్లూరు సబ్ డివిజన్ కలెక్టర్ కు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య,శిక్షణ డిప్యూటీ కలెక్టర్ యం.అపూర్వ, జిల్లా అధికారులు,కలెక్టరేట్ ఏఓ కె.శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

# చేనేత వస్త్రాలకు ఆదరణ కల్పించాలి

– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి – చేనేత లక్ష్మీ పొదుపు స్కీంను అందరూ వినియోగించుకోవాలి
– చేనేత లక్ష్మీ పథకంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** స్థానిక చేనేత వస్త్రాలకు ఆదరణ కల్పించేందుకు రూపొందించిన చేనేత లక్ష్మి పొదుపు స్కీంను ప్రజలందరూ వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో చేనేత లక్ష్మీ పథకంపై జిల్లా అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర చేనేత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం చేనేత లక్ష్మీ పథకాన్ని అమలు చేస్తూ బట్టల కొనుగోలుకు నెలకు కొంత డబ్బు పొదుపు చేసుకునే అవకాశం కల్పించిందని తెలిపారు.చేనేత లక్ష్మీ పథకం క్రింద నెలకు 500 రూపాయల చొప్పున 9 నెలల పాటు పొదుపు చేస్తే, ప్రభుత్వం 10వ నెల ముగిసిన తర్వాత 60 శాతం కలిపి టెస్కో షోరూమ్ నుంచి బట్టలు కొనుగోలు చేసే అవకాశం కలుగుతుందని అన్నారు.టెస్కో షో రూమ్ ద్వారా బట్టలు కొనుగోలు చేయడం వల్ల చేనేత కార్మికులకు ఎంతో మేలు చేయగలుగుతామని అన్నారు.ఆసక్తి గల జిల్లా అధికారులు,సిబ్బంది టెస్కో అందించే చేనేత లక్ష్మీ పథకాన్ని వినియోగించుకొని నాణ్యమైన బట్టలను కొనుగోలు చేయాలని అన్నారు. టెస్కో షో రూమ్ ఖమ్మం నగరం కస్బా బజార్ జివి మాల్ వెనక ఉందని,ఉద్యోగులు, ప్రజలు సందర్శించి చేనేత లక్ష్మీ స్కీంలో చేరేందుకు ఆసక్తి చూపాలని కలెక్టర్ కోరారు.ఈ సందర్భంగా హ్యాండ్లూమ్స్ ఏడి, టెస్కో డివిజనల్ మార్కెటింగ్ అధికారి వెంకటేశ్వర్లు చేనేత లక్ష్మీ పథకంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా,డీఆర్డిఓ సన్యాసయ్య, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ యం.అపూర్వ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె.శ్రీనివాసరావు,మేనేజర్ సంతోష్ కుమార్,అసిస్టెంట్ మేనేజర్ జరీన,ప్రతినిధులు ఎల్లా స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా దేవి ప్రసన్న
## శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ వినోద్



**భద్రాచలం , నవంబర్ 24,ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన తోట దేవి ప్రసన్నకు భద్రాచలం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు మార్కెట్ వినోద్ శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగూడెంలో సోమవారం ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ అభివృద్ధికి నిరంతరం కష్టపడిన నాయకులను గుర్తించి, కీలక స్థానాన్ని ఇవ్వడం పార్టీ ఎదుగుదలకు సూచిక అని అభిప్రాయపడ్డారు. జిల్లాలో మహిళా నాయకత్వానికి ఇది ప్రోత్సాహకర పరిణామమని, గ్రామీణ స్థాయి వరకు పార్టీ బలోపేతానికి దేవి ప్రసన్న నాయకత్వం తోడ్పడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలంలోని యువకులు, స్థానిక కాంగ్రెస్ నేతలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షురాలిని కలిసిన ఇబ్రహీమ్

**ఇల్లందు, నవంబర్ 24, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షురాలిగా నియమితులైన తోట దేవి ప్రసన్నను సోమవారం జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి మహమ్మద్ ఇబ్రహీమ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని డిసిసి అధ్యక్షురాలు సూచించినట్లు ఇబ్రహీమ్ తెలిపారు.



### ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్

# ప్రమాణం

మొదటిపేజీ తరువాయి..

సూర్యకాంత్ రికార్డు సృష్టించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తొలిసారిగా భూటాన్, కెన్యా, మలేసియా, మారిషస్, నేపాల్, శ్రీలంక దేశాల చీఫ్ జస్టిస్‌లు వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరుకావడం విశేషం. జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హరియాణాలోని హిసార్‌లో ఓ



మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్శిటీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. 2004 జనవరి 9న పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2018లో హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా నియమితులయ్యారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. వివిధ ధర్మాసనాల్లో పలు కీలక తీర్పుల్లో ఆయన భాగమయ్యారు. 370వ అధికరణను రద్దు చేస్తూ చారిత్రక తీర్పు ఇచ్చిన ధర్మసనంలో ఉన్నారు. బిహార్ ఎన్నికల జాబితా రివిజన్, పెగాసస్ స్పైవేర్ తీర్పులు కూడా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, మాజీ సీజేఐ జస్టిస్ గవాయ్, కేంద్రమంత్రులు, ఇతరులు పాల్గొన్నారు.

## బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర మృతి

మొదటిపేజీ తరువాయి..

గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. పది రోజుల క్రితం ముంబై లోని క్యాండి ఆస్పత్రిలో చేరి చికిత్స పొందారు. అప్పటినుంచి ఆయన ఆరోగ్యంపై రకరకాలుగా వార్తలు వచ్చాయి. ఇప్పటి వరకూ ధర్మేంద్ర వెంటిలేటర్‌పై ఉన్నారంటూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వచ్చాయి. ఆరోగ్యం క్షీణించడంతో తుదిశ్వాస విడిచినట్లు తెలుస్తోంది. 1958లో దిల్ బీ తేరా హమ్ బీ తేరే చిత్రంతో తెరంగేట్రం చేసిన ధర్మేంద్ర, తన కెరీర్‌లో 'షోలే', 'చుప్కే చుప్కే', 'ధర్మ్ వీర్', 'సీతా ఔర్ గీత', 'యాదోం కి బారాత్' వంటి ఎన్నో క్లాసిక్ సినిమాలతో అభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. స్క్రీన్‌పై తన పవర్‌ఫుల్ డైలాగ్ డెలివరీ, మాస్ అప్పీల్, అద్భుతమైన స్టైల్‌తో ఆయనకు అభిమానులు 'హీ-మ్యాన్ ఆఫ్ బాలీవుడ్' అనే బిరుదు ఇచ్చారు. ధర్మేంద్ర నటించిన తాజా చిత్రం 'ఇక్కీస్ విడుదలకు సిద్ధమవుతోంది. ఇది పరమవీర చక్ర గ్రహీత లెఫ్టినెంట్ అరుణ్ ఖేతర్‌పాల్ జీవితకథ ఆధారంగా రూపొందిన చిత్రం. ఇందులో ఆయన హీరో తండ్రి పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 25న విడుదల కానుంది. ఇదిలావుంటే బాలీవుడ్ స్టార్ ధర్మేంద్ర అంత్యక్రియలను అత్యంత గోప్యంగా నిర్వహించారు. ముంబైలోని పవన్ హన్స్ శ్మశానవాటికలో ఆయన అంత్యక్రియలు చేపట్టారు. వార్త తెలిసన వెంటనే ధర్మేంద్ర భార్య , ప్రఖ్యాత నటి హేమామాలిని, ధర్మేంద్ర కుమార్తె ఈషా డియోల్.. శ్మశానవాటికకు చేరుకున్నారు. సోమవారం ధర్మేంద్ర ఆరోగ్యం విషమించడంతో ఆయన కన్నుమూశారు.. సినీ ప్రముఖులు ఆయనకు నివాళులర్పించారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని సోషల్ మీడియా వేదికగా గుర్తుచేసుకున్నారు. ధర్మేంద్ర పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యులు అంబులెన్స్‌లో స్థానిక విల్లే పార్లే శ్మశాన వాటికకు తరలించారు. ధర్మేంద్ర కన్నుమూశారన్న సమాచారం తెలుసుకున్న సినీ, రాజకీయ ప్రముఖులు ఆయన భౌతిక కాయాన్ని కడసారి చూసేందుకు శ్మశాన వాటికకే తరలివచ్చి, నివాళులర్పించారు. ధర్మేంద్ర మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ సంతాపం వ్యక్తం చేశారు. 'భారతీయ సినిమాలో ఒక శకం ముగిసింది. తన నటనతో అనేక పాత్రలకు వన్నె తెచ్చారు. ఇది ఎంతో విచారకరమైన సమయం. ధర్మేంద్ర కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. చిత్ర పరిశ్రమకు తీరని లోటు ' అని రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ధర్మేంద్ర మృతిపట్ల దర్శక, నిర్మాత కరణ్‌జోహార్ కూడా విచారం వ్యక్తం చేశారు. ఒక శకం ముగిసిందన్నారు. 'మెగాస్టార్, గొప్ప అందగాడు, ఇండియన్ సినిమా లెజెండ్ వన్ అండ్ ఓన్లీ ధర్మేంద్రజీ మిమ్మల్ని ఎంతో మిస్ అవుతున్నాం' అని పేర్కొన్నారు. ధర్మేంద్ర 1935 డిసెంబరు 8న జన్మించారు. ఆయన పూర్తి పేరు ధర్మేంద్ర కెవల్ క్రిషన్ దేవోల్. 1954లో ప్రకాశ్‌కౌర్‌ను వివాహం చేసుకున్నారు. 1980లో బాలీవుడ్ సీనియర్ నటి హేమమాలినిని రెండో వివాహం చేసుకున్నారు. ధర్మేంద్రకు సన్నీ, బాబీ, ఈషా సహా ఆరుగురు సంతానం. బాలీవుడ్ హీ-మ్యాన్‌గా పేరుతెచ్చుకున్న ఆయన నటనకు అనేక అవార్డులు వచ్చాయి. చిత్ర పరిశ్రమకు ఆయన చేసిన సేవలకు గానూ కేంద్ర ప్రభుత్వం 2012లో పద్మభూషణ్‌తో సత్కరించింది. ధర్మేంద్ర రాజకీయాల్లోనూ రాణించారు. 2004లో బికనీర్ నుంచి భాజపా ఎంపీగా గెలుపొందారు. 1960లో 'దిల్ బీ తేరా హమ్ బీ తేరే'తో నటుడిగా కెరీర్‌ను ఆరంభించిన ఆయన 'అన్‌పఢ్ ', 'బందినీ', 'అనుపమ', 'ఆయా సావన్ జూమ్ కే' తదితర చిత్రాలతో నటుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఆ తర్వాత 'షోలే', 'ధర్మవీర్', 'చుప్కే చుప్కే', 'మేరా గావ్ మేరా దేశ్', 'డ్రీమ్ గర్ల్' వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని నమోదు చేశాయి. ధర్మేంద్ర కెరీర్‌లో దాదాపు 300లకు పైగా చిత్రాల్లో నటించారు. చివరిగా షాహిద్ కపూర్, కృతి సనన్‌ల 'తేరీ బాతోమే ఐసా ఉల్జా జియా' చిత్రంలో వెండితెరపై కనిపించారు.

# బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ద్రోహం

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణలో ఎలాంటి రిజర్వేషన్ల పెంపు జరగకముందే 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు తెలంగాణలో ఇచ్చినట్లు దేశవ్యాప్తంగా చెప్పుకుంటూ తిరుగుతున్న రాహుల్ గాంధీ చేస్తున్న మోసాన్ని దేశ ప్రజల ముందు ఉంచుతామన్నారు. రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే లోక్‌సభలో అపోజిషన్ లీడర్‌గా ఉన్న ఆయన వెంటనే ఈ అంశం పైన పార్లమెంటులో చర్చకు వచ్చేలా చూడాలన్నారు. ఒకవేళ కేంద్రంలోని బీజేపీ సహకరించకుంటే రాహుల్ గాంధీ ఎందుకు ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తరని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి నిజంగానే బీసీలపై, 42 శాతం రిజర్వేషన్ల అంశం పైన చిత్తశుద్ధి ఉంటే ప్రైవేట్ మెంబర్ బిల్లు సైతం ప్రవేశపెట్టవచ్చు కదా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ అంశంపై రానున్న పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ నుంచి ఎన్నికై ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు లోక్‌సభలో గళం లేవనెత్తాలన్నారు. బీజేపీ పదేపదే బీసీల మాట చెబుతుంది కానీ వారికి రిజర్వేషన్ల నుంచి మొదలుకొని నిధుల అమలు దాకా, ఓబీసీ సంక్షేమ శాఖ వరకు అన్ని అంశాల్లో ద్రోహం చేస్తున్నదని, బీజేపీ చేస్తున్న మోసాన్ని సైతం ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల చుట్టే మొత్తం అంశాన్ని తిప్పుతూ, కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఎంతగానో ప్రయోజనం చేకూర్చే విద్య, ఉపాధి, ప్రభుత్వ కాంట్రాక్టులలో 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే అంశాన్ని పక్కన పెట్టిందని కేటీఆర్ అన్నారు. దీంతోపాటు బీసీలకు బ్జడెట్‌లో సంవత్సరానికి ?20,000 కోట్ల రూపాయలు కేటాయిస్తామని చెప్పి దాని ఊసే ఎత్తడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. వచ్చే బ్జడెట్‌లో 20వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించేలా కాంగ్రెస్ పార్టీపై ఒత్తిడి తీసుకువస్తామని కేటీఆర్ తెలిపారు. బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్లతో పాటు బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చేస్తున్న మోసాన్ని గ్రామ స్థాయి వరకు వివిధ రూపాల్లో తీసుకువెళ్లాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు చేపట్టవలసిన కార్యాచరణ పైన కేటీఆర్ పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీసీ వర్గాలకు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలోని ఏ ఇతర ప్రభుత్వ చరిత్రలో ఎప్పుడూ చేసిన దాఖలాలు లేవని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ముఖ్యంగా కుల వృత్తులకు సహకారం అందించడం నుంచి మొదలుకొని విద్యారంగంలో ఏర్పాటుచేసిన విద్యా సంస్థల వరకు బీసీ వర్గాలకు కేసీఆర్ చేసిన మేలును తెలంగాణలోని బీసీలు గుర్తుంచుకున్నారని, వారంతా కేసీఆర్ వెంటే ఉన్నారని తెలిపారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్.. కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్ల పేరుతో చేస్తున్న మోసంపై ఒక పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బీసీలకు చేస్తున్న



మోసాన్ని పార్టీ నేతలంతా ప్రజల్లోకి తీసుకువెళ్తారని తెలియజేశారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణను త్వరలోనే పార్టీకి అందజేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి, మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్, జోగు రామన్న, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికలు ఎప్పుడు పెట్టినా సిద్ధంగా ఉండాలనిబీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. అలాగే మంగళవారం జరిగే కౌన్సిల్ సమావేశంలో బల్దియాలోని సమస్యలు ప్రస్తావించాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పారిశ్రామిక భూముల అమ్మకంపై నిలదీయాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ నేతలతో కేటీఆర్ సమావేశమయ్యారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులతో తెలంగాణ భవన్‌లో భేటీ అయ్యారు. మంగళవారం జరుగనున్న గ్రేటర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహం, జీహెచ్‌ఎంసీ ఎన్నికలకు సన్నద్ధతపై చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లకు వివిధ అంశాలపై కేటీఆర్ మార్గదర్శనం చేశారు. పది సంవత్సరాల పాటు అధికారంలో ఉండి ఎలాంటి అవినీతికి తావు లేకుండా అద్భుతంగా పదవీకాలం పూర్తి చేసుకోబోతున్నారని పార్టీ తరపున వారికి అభినందనలు తెలిపారు. ముఖ్యంగా రెండోసారి జీహెచ్‌ఎంసీలో గెలిచిన తర్వాత కరోనా వంటి తీవ్ర సంక్షోభంలోనూ అద్భుతమైన సేవలను అందించిన విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో ప్రజలు పార్టీకి ప్రతిపక్షంగా బాధ్యత ఇచ్చిన తర్వాత హైదరాబాద్ నగరంలో ఉన్న కార్పొరేటర్లు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై పోరాటం చేసిన తీరును అభినందించారు. మొన్నటికి మొన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కార్పొరేటర్లు బాధ్యతాయుతంగా ఎన్నికలను పోరాడిన విధానంపై అభినందనలు తెలిపారు. పార్టీ వెంటే నిలబడిన ప్రతి ఒక్క కార్పొరేటర్‌కి భవిష్యత్తులో మరిన్ని పదవులు వస్తాయని హామీ ఇచ్చారు. కార్పొరేటర్లు భవిష్యత్తులో జరిగే ఎన్నికను తమ ఎన్నికగా తీసుకొని పార్టీ అందరినీ తిరిగి గెలిపించుకుంటుందని భరోసా ఇచ్చారు. కార్పొరేటర్లకి రానున్న కాలంలో మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాల నేపథ్యంలో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.

## సనత్‌నగర్ ఈఎస్‌ఐ ఆస్పత్రిలో ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

మరణించారు. ఈఎస్‌ఐలోని అత్యవసర విభాగంలో ఆధునీకరణ పనులు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే ఆసుపత్రిలోని ఉన్నతాధికారులు ఘటన స్థలానికి చేరుకున్నారు.



సిబ్బందితో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. శ్లాబ్ పెచ్చులు మీద పడడంతో.. వాటిని తొలగించి కార్మికుల మృతదేహాలను బయటకు తీశారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని.. వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులు ఈఎస్ఐ ఆసుపత్రికి చేరుకున్నారు. మృతదేహాలను చూసి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు అవుతున్నారు.

# నేడు రూ. 300.40కోట్ల వడ్డీలేని రుణాల పంపిణీ

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రంలో మూడవ విడత వడ్డీ లేని రుణాలను 25 వ తేదీ మంగళవారం నాడు ఉదయం 11 గంటలకు రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు



చేసే కార్యక్రమంలో పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధిత శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులు తప్పక హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేస్తున్న ఈ వడ్డీ లేని రుణాలతో మహిళల్లో ఒక ధైర్యం, నమ్మకం, ఆత్మ విశ్వాసం ఏర్పడిందని అన్నారు. ఈ వడ్డీ లేని రుణాల మొత్తం నేరుగా మహిళల బ్యాంకు ఖాతాలో జమ అవుతున్నందున ఎవరెవరికి ఎంత మొత్తం అందిందో సభ్యులకు స్పష్టంగా తెలియ చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ చీరాల పంపిణీ కార్యక్రమ అద్భుతంగా సాగుతోందని, ఈ చీరాల నాణ్యత, డిజైన్ల పట్ల మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, తమకి నాణ్యమైన ఇందిరమ్మ చీరలను అందించడం పట్ల రాష్ట్రం లోని మహిళలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నాణ్యమైన చీరాలను అందచేయడంతో పాటు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలను కూడా అందించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, జిల్లాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీని వేగవంతంగా పంపిణీ చేయడంపట్ల జిల్లా కలెక్టర్లను అభినందించారు. త్వరితగతిన ఈ చీరలను పూర్తిగా పంపిణీ చేయాలనీ ఆదేశించారు. రేపు, మంగళవారం అన్ని నియోజక వర్గాల్లో నిర్వహించే వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి సంబంధిత జిల్లాల ఇంచార్జి మంత్రులు, జిల్లా నుండి ప్రాతినిధ్య వహించే మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులందరినీ ఆహ్వానించాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో లక్ష మంది విద్యార్థులకు ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్స్ నిధులు విడుదల చేయడం జరిగిందని, ఈ స్కాలర్షిప్స్ లను సమర్థవంతంగా పంపిణీ చేయడాని మీ జిల్లాల్లో వెల్ఫేర్ విభాగాల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, జ్యోతి బుద్ధా ప్రకాష్, హౌసింగ్ ఎం.డి గౌతమ్, సెర్ప్ సి.ఈ.ఓ దివ్య, పంచాయితీ రాజ్ కమిషనర్ సృజన లు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల్లో లబ్ధి కోసమే ఇందిరమ్మ చీరలు

నారాయణపేట,నవంబర్24(ప్రజాజ్యోతి): పార్టీ గుర్తులపై సర్పంచులు గెలవరు. అలాంటప్పుడు పార్టీ పరంగా రిజర్వేషన్స్ ఎలా ఇస్తారని ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. ఏ రకంగానైనా సర్పంచ్ ఎన్నికల్లో లబ్ధి పొందాలని ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ చీరలంటూ తాయిలాలు ప్రకటిస్తుందని విరుచుకు పడ్డారు. దసరాకు ఇవ్వాల్సిన చీరలు ఇప్పుడెందుకు ఇస్తున్నన్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఎంపీ డీకే అరుణ మండిపడ్డారు. దమ్ముంటే పాలమూరు జిల్లాలో రోడ్లు బాగు చేయాలని సవాల్ విసిరారు. నారాయణపేటలో సోమవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలకు దిక్కులేక కేంద్రం నిధుల కోసం కక్కుర్తి పడుతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ నిధుల కోసమే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తోందని ఆరోపించారు. చిత్తశుద్ధి ఉంటే సర్పంచుల పదవీకాలం పూర్తికాగానే ఎన్నికలు ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం దివాలా తీసిందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేతకానితనం వల్ల కేంద్రం నుంచి రావాల్సిన రూ. 3 వేల కోట్లు పంచాయతీల నిధులు ఆగిపోయాయని వెల్లడించారు. ఆ నిధుల కోసమే కాంగ్రెస్ సర్పంచ్ ఎన్నికలు నిర్వహించే ఆలోచన చేస్తోందిని అన్నారు. ఎన్నికల కోసం కాంగ్రెస్ తీరు చూస్తే నవ్వొస్తుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీ సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లు, 2024 సర్వే ప్రకారం వార్డ్ మెంబెర్స్ రిజర్వేషన్లు నిర్వహించడం విచారకరమని పేర్కొన్నారు. పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలా ఇస్తారని అన్నారు . పిల్లలకు ఫీజు రియింబర్స్‌మెంట్ కావాలా..? కాంగ్రెసోళ్ళు ఇచ్చే ముతక చీరలు కావాలో ఆలోచించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కేంద్రం దెబ్బతో దిగివచ్చిన మావోలు

మొదటిపేజీ తరువాయి..

ఆయుధాలు త్యజించడం ద్వారా సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని మా పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ సోను దాదా ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని మేం సమర్థిస్తున్నాం. కేంద్ర కమిటీ సభ్యులు సతీశ్ దాదా, చంద్రన్న ఇటీవల ఈ నిర్ణయాన్ని సమర్థించారు. ఎంఎంసీ స్పెషల్ జోనల్ కమిటీ సైతం తుపాకులను వదిలేయాలని భావిస్తోంది. అయితే మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు మాకు ఫిబ్రవరి 15 వరకు సమయం ఇవ్వాలని అభ్యర్థిస్తున్నాం. ప్రజాస్వామ్య కేంద్రీకరణ సూత్రాలకు మా పార్టీ కట్టుబడి ఉన్నందున ఈ నిర్ణయాన్ని సమష్టిగా చేరుకునేందుకు మాకు కొంత సమయం పడుతుంది. మా సహచరులను సంప్రదించి పద్ధతి ప్రకారం వారికి ఈ సందేశాలు తెలియజేసేందుకు సమయం కావాలి. ఇంత సమయం అడిగేందుకు ఇతర ఉద్దేశాలేమీ లేవు. త్వరగా కమ్యూనికేట్ చేసేందుకు మాకు వేరే సులభ మార్గాలు లేనందున ఈ వ్యవధిని కోరుతున్నాం. భద్రతా బలగాలు తమ కార్యకలాపాలు నిలిపివేయాలి. పీఎల్‌జీఏ వారోత్సవాన్ని నిర్వహించబోం. మా అన్ని కార్యకలాపాలను నిలిపివేస్తామని హామీ ఇస్తున్నాంఅని లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు ఆయుధ విరమణపై మావోయిస్టు పార్టీ కీలక ప్రకటన చేసింది. ఆయుధాలు వీడేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేసింది. కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే అప్పటి నుంచి ఆయుధాలను వదిలేస్తామని ప్రకటించింది. ఇప్పటికే బస్వరాజు ఎన్‌కౌంటర్ తర్వాత పార్టీ పునర్‌నిర్మాణం, వ్యూహాత్మక మార్పులు అవసరమని గుర్తించి ఆయుధ విరమణపై ప్రకటన చేస్తామని లేఖలో పేర్కొంది. సీసీఎంలో తీసుకున్న నిర్ణయం మేరకు జోనల్ కమిటీలకు సమాచారం ఇచ్చినట్టు మావోయిస్టు పార్టీ లేఖలో వెల్లడించింది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రల్లో ఇంకా కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఆపరేషన్ కగార్‌లో భాగంగా భద్రతాదళాలు అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్‌ను నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలోనే మావోయిస్టు పార్టీ ఈ మేరకు లేఖను విడుదల చేసింది. మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు, డీజీపీలు దీనిపై కీలక నిర్ణయం తీసుకుంటే కచ్చితంగా ఆయుధాలు వదిలేస్తామని మావోయిస్టు పార్టీ చెప్పింది. దీంతో ఈ లేఖపై మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నాయో చూడాల్సి ఉంది. మావోయిస్ట్ ల లొంగుబాటు కొనసాగుతోంది తాజాగా ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 15 మంది కీలక మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో ఐదుగురు మహిళలు, 10 మంది పురుషులు ఉన్నారు. లొంగిపోయిన వారిలో పీఎల్‌జీఏ (పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ) నంబర్ వన్ బెటాలియన్‌లో చురుగ్గా పని చేస్తున్న నలుగురు ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు.

## ముగిసిన ఐ బొమ్మ రవి కస్టడీ

మొదటిపేజీ తరువాయి..

పోలీసులు ఆరా తీశారు. 20 కోట్ల రూపాయల లావాదేవీలపై బ్యాంకు అధికారుల సహకారంతో బదిలీ వివరాలు తెప్పించుకుని మరీ పోలీసులు రవిని ప్రశ్నించారు. రవి స్నేహితులు, చె÷లెలెలు చంద్రిక వ్యవహారంపై వివరాలు సేకరించారు. రవి, అతడి స్నేహితుడు కలిసి టెక్నికల్ ఆపరేషన్స్, డేటా హైడింగ్, సర్వర్ యాక్సెస్, వీపీఎన్, ఐపీ



మాస్కింగ్ వంటి అంశాల్లో పాల్గొన్నట్లు గుర్తించారు. రవికి, రవి స్నేహితుడు నిఖిల్‌కి మధ్య భారీగా డబ్బుల బదిలీలు జరిగినట్లు తేలింది. క్రిప÷-టో ద్వారా అమౌంట్ బదిలీ చేసుకున్నట్లు అధికారులు గుర్తించారు. 1లీశిబి యాప్ మాత్రమే కాకుండా ఇతర యాప్‌ల ద్వారా కూడా డబ్బులు సంపాదించినట్లు తేలింది. పోలీసుల ప్రశ్నలకు 'నేను ఒక్కడినే అన్ని చేశాను. నా వెనుక ఎవరూ లేరు'అని రవి చెప్పినట్లు సమాచారం. రవి కస్టడీకి సంబంధించి మంగళవారం హైదరాబాద్ సీపీ సజ్జనార్ సమావేశం నిర్వహించనున్నారు. ఐబొమ్మ రవిపై సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో 5 కేసులు నమోదు అయ్యాయి. మిగతా కేసుల్లో సైబర్ క్రైమ్ పోలీసులు పిట్ వారెంట్ దాఖలు చేశారు. పలువురు నిర్మాతలు ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరపనున్నారు. పిట్ వారెంట్ ద్వారా మరోసారి విచారణకు సిద్ధమవుతున్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967